ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 190 పేజీలు: 10+4 వెల: 6.50

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ 5లో

అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ చీఫ్‌గా యూనస్



### 15 మంది సభ్యులతో సలహా మండలి


### నేడు ఉదయం 8 గంటలకు ప్రమాణస్వీకారం

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని తెరదించేందుకుగాను ఆర్మీ పగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. నోబెల్ పురస్కార గ్రహీత ముహ్మద్ యూనస్ మిలిటరీ మద్దతున్న తాత్కాలికప్రభుత్వ పగ్గాలు చేపట్టనున్నట్లు చెపుతున్నారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థి నాయకులుందరూ కూడా హసీనా వైదొలిగిన తర్వాత ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్‌ఉజ్ జమాన్, అధ్యక్షుడు షహబుద్దీన్‌ను కలిసి చర్చలుజరిపారు. అంతేకాకుండా తాత్కాలిక ప్రభుత్వాన్ని ముహ్మద్ యూనస్ ఆధ్వర్యంలోనే ఏర్పాటుజరగాలని స్పష్టంచేసారు. దీనితో 15 మంది సభ్యులతో కూడిన సలహాదారుల కూటమి తాత్కాలిక ప్రభుత్వం నడుస్తుంది. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు వీరంతా ప్రమాణ స్వీకారంచేస్తారని ఆర్మీ జనరల్ కార్యాలయం ప్రకటించింది.

తాత్కాలిక ప్రభుత్వం నడిపే కూటమిని సలహాదారుల మండలిగా పిలుస్తారు. సూక్ష్మరుణాల వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఖాన్ యూనస్‌కు పేరు ఉంది. 2012 నుంచి 2018వరకూ స్కాట్లాండ్‌లోని గ్లాస్కో కాలెడోనియన్ వర్సిటీకి కులపతిగా ఉన్నారు. చిట్టగాంగ్ వర్సిటీలో ఆర్థికశాస్త్ర ఆచార్యునిగా సేవలందించి బంగ్లాదేశ్‌లోని పేదల అభ్యున్నతికోసం కృషిచేసారు. చిట్టగాంగ్‌లో 1940లో జన్మించిన ఆయన ఓ సామాజిక కార్యకర్త, బ్యాంకర్, ఆర్థికవేత్త, మైక్రోఫైనాన్స్ >>2

# మూడు నెలలు రిజిస్ట్రేషన్లు నిలిపివేత

- అక్టోబర్ 1నుంచి కొత్త మద్యం పాలసీ
- మావోయిస్టులపై నిషేధం పొడిగింపు
- ఇద్దరికి మించిన సంతానం ఉన్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి ఛాన్స్
- రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కొత్త పాస్‌పుస్తకాలు
- వైద్య కళాశాలల్లో 380 పోస్టులు పెంపునకు ఓకే
- కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,ఆగస్టు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూశాఖలో మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వంలో ఆయన బొమ్మలతో ముద్రించి ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను వెనక్కు తీసుకుంటామన్నారు. వాటి స్థానే రాజముద్రతోను, క్యూఆర్‌కోడ్‌తో కూడిన పాస్ పుస్తకాలను అందిస్తామన్నారు. మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలో ఉన్న మద్యం విధానం రద్దు చేసి అక్టోబరు1 నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ అమలు తెస్తామన్నారు. ఈ దిశలో మంత్రి మండలిలో చర్చించినట్లు తెలిపారు. ఏపీలో మావోయిస్టులపై నిషేదం మరో ఏడాది పాటు కొనసాగించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

రాష్ట్ర సచివాలయంలోని నాలుగవ భవనంలోని సమావేశ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశం పలు అంశాలపై నిశితంగా చర్చించి ఆమోదించింది. సాధారణ పరిపాలనఅంశాలపైచర్చిస్తూ ఆంధ్రప్రదేశ్ సెక్యూరిటీ యాక్ట్-1992 సెక్షన్3 ప్రకారం(ఎ) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు), రివల్యూషనరీ ఫ్రంట్(ఆర్‌డిఎస్) సంస్థలపై ప్రస్తుతం ప్రభుత్వ నిషేధం ఉంది. మరో ఏడాది పాటు నిషేధాన్ని కొనసాగించాలని మంత్రి మండలి నిర్ణయించింది. వామపక్ష బావజాలం ప్రచారం చేస్తూ ,ఘర్షణ వాతావరణానికి తెరతీయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకి వ్యతిరేకంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భంగం కలిగించడం, శాంతియుత వాతావరణంకు విఘాతం కల్పించడం, వ్యక్తులు, పోలీసులు హత్యలకు కారణమవుతున్న నేపథ్యంలో ఏ కేటగిరిలోని సంస్థలపై 2005 ఆగస్టు17 నుంచి నిషేదం కొనసాగుతుంది. బి కేటగిరిలోని సంస్థలకు చట్ట వ్యతిరేక సంఘాలుగా గుర్తిస్తూ 2012 ఆగస్టు9 నుంచి నిషేదం కొనసాగుతుంది.

గత మూడు దశాబ్దాలుగా మత్స్యకార సంపద, సంక్షేమం కోసం నామ మాత్రపు లీజులతో ప్రభుత్వ చెరువులను మత్స్యకార సహకార సంఘాలకు ఇచ్చారు. మత్స్యకారుల హక్కులకు భంగం కలిగించే విధంగా జీవో నెంబరులు 144,217లను గత ప్రభుత్వ జారీ చేసింది. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద ఎస్పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలో 25,380 హెక్టార్ల నీటి విస్తీర్ణంతో ఎంపిక చేసిన 27 ప్రభుత్వ చెరువులను 6592 మత్స్యకార కుటుంబాలకు చెందిన 27 మత్స్యకార సహకార సంఘాలకు కేటాయించకుండా పబ్లిక్ ఆక్షన్‌ను వేసారు. ఈ అంశంపై పలు మత్స్యకార సంఘాలు న్యాయస్థానాలను ఆశ్రయించాయి. మత్స్యకారులకు ఇబ్బందిని కలి >>2



## అన్న క్యాంటీన్లపై ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** అన్న క్యాంటీన్ల ప్రారంభంపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆగస్టు15 నుంచి ఈ క్యాంటీన్ల ప్రారంభించనున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నెల 15 నుంచి తొలివిడతలో 100 చోట్ల అన్నక్యాంటీన్లు పెట్టనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. రెండో విడతలో 83, మూడో విడతలో 20 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. మొత్తం 203 క్యాంటీన్లకు హరేకృష్ణ ఫౌండేషన్ ఆహారం సరఫరా చేస్తుంది. ఈ క్యాంటీనుల్లో టిఫిన్, మిల్స్‌లను అందిస్తారు. టిడిపి 2014-2019 మధ్య అధికారంలో ఉన్న సమయంలో అన్నా క్యాంటీన్ల ప్రతిపాదన చేసి అమలులోకి తీసుకుని వచ్చింది. ఇక్కడ రూ. అయిదుకే ఆహారం లభించడంతో వీటిపై పలువురు పేద ప్రజలు ఆధారపడుతూ వచ్చారు. 2019 తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల నిర్వాహణను నిలిపివేసింది. అధికారంలోకి వస్తే ఈ క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామని టిడిపి ప్రజలకు వాగ్దానం చేసింది. అంతే కాకుండా పలు చోట్ల అన్నా క్యాంటీన్లను టిడిపి నేతలు, కార్యకర్తలు స్వయంగా నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో టిడిపి, జనసేన, బీజెపి నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. క్యాంటీన్లు పునరుద్ధరిస్తామని అధికారం చేపట్టినవెంటనే సిఎం చంద్రబాబు ప్రకటించి. సదన దస్త్రాలపై సంతకాలు చేసారు.



ప్రజలనుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఫోకస్

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. ఎటువంటి సమస్యనైనా నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చే అవకాశం కల్పించామన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువస్తున్నారు. ఆయన ప్రభుత్వ కార్యక్రమాలో బిజీబిజీగా ఉన్నా ప్రజల అర్జీలను దాదాపు నేరుగా స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో , జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి నిత్యం అర్జీలతో రాష్ట్రం నలుమూలల నుంచీ ప్రజలు వస్తున్నారు. పవన్ కళ్యాణ్ కార్యాలయం వద్ద ఉన్న అర్జీదారుల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. వారు తెలిపిన సమస్యలు సాంతం విన్నారు. మదనపల్లెకు చెందిన ఎం.ఆర్.లహరి అనే విద్యార్థిని ఉన్నత విద్యకు అమెరికా వెళ్లేందుకు కన్సల్టెన్సీని సంప్రదించింది. కొలంబస్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తామని చెప్పి తమ నుంచి రూ.30 లక్షలు కన్సల్టెన్సీ నిర్వాహకుడు వెంకట రెడ్డి వసూలు చేశారనీ తీరా చూస్తే ఆ పేరుతో యూనివర్సిటీ లేదని, మోసపోయామని, లహరి, ఆమె తల్లి లక్ష్మి వాపోయారు. ఇందుకు సంబంధించి వివరాలు నమోదు చేసుకొని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాలని తన కార్యాలయ అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అమెరికాలో ఉన్న విశ్వ విద్యాలయాలు, కాలేజీలకు సంబంధించిన సమాచారం, ఉన్నత విద్యకు వెళ్లేందుకు అవసరమైన గైడెన్స్ రాష్ట్ర విద్యార్థులకు అందించేలా చూడాలని విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖ రాయాలని నిర్ణయించారు. చిత్తూరు జిల్లాకు చెందిన రిషిత అనే బాలిక నరాల బలహీనతతో బాధపడుతోంది. తమ బిడ్డకు వైద్యం అందించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తల్లి దండ్రులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వివరాలు తీసుకొని మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య నిపుణులతో సంబంధిత శాఖతో మాట్లాడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ తమ సమస్యలు వివరిస్తూ వినతి పత్రం అందించారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజల మధ్యక సఖ్యతే ప్రగతికి మార్గం ఆల్ ఇండియా పర్మిట్ తోను, తెలంగాణ టెంపరరీ పర్మిట్ కట్టుకొని క్యాబ్స్ నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ డ్రైవర్లను హైదరాబాద్‌లో అక్కడి డ్రైవర్లు అడ్డుకొంటున్నారని, ఫలితంగా 2 వేల కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని ఏపీకి చెందిన క్యాబ్ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2 వ తేదీ నుంచి ఉమ్మడి రాష్ట్ర పరిధి అయిపోయిందని చెబుతూ ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఉమ్మడి రాజధాని గడువు కాలం అయిపోగానే ఆంధ్రప్రదేశ్ క్యాబ్‌లు హైదరాబాద్‌లో ఉండకూడదని అడ్డుకోవడం సబబు కాదు. 2 వేల కుటుంబాల వేదన దీనిలో దాగుంది. కార్మికులు కలసికట్టుగా ఉండాలి. ఇక్కడ రాజధాని పనులు మొదలైతే ఎపి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుంది. అప్పటి వరకూ సాటి డ్రైవర్లపై మానవత దృక్పథంతో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించేలా చొరవ తీసుకుంటాం. రెండు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల సఖ్యతే మనల్ని ప్రగతిలో ముందుకు నడిపిస్తుందన్నారు.



బుధవారం హోంమంత్రి అనితతో భేటీ అయిన సునీత

## హోంమంత్రి అనితతో వివేకా కుమార్తె సునీత భేటీ

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి డాక్టర్ వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత హోంమంత్రి వంగలపూడి అనితను కలిసారు. తన తండ్రి హత్యకేసులో జరిగిన అన్యాయాన్ని హోంమంత్రి అనితకు డాక్టర్ సునీత వివరించారు. వివేకానందరెడ్డి హత్య అనంతరం చోటు చేసుకున్న పరిణామాలన్నింటిని డాక్టర్ సునీత హోంమంత్రికి వివరించారు. సచివాలయంలోని రెండవ బ్లాక్‌లోని హోంమంత్రి చాంబర్‌లో సునీత, మంత్రి అనిత కలుసుకున్నారు. గత ప్రభుత్వ హయంలో స్థానిక పోలీసులు హంతకులకు అండగా నిలిచారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ సమయంలో కేసును నీరుగార్చేలా వ్యవహరించారని తెలిపారు. సిబిఐ అధికారులపై తప్పుడు కేసుతో పాటు సాక్షులను బెదిరించినట్లు ఆమె మంత్రి అనితకు తెలిపారు. ఈ కేసు సీబీఐ విచారణలో ఉన్నందున ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి అనిత సునీతకు తెలిపారు. దోషులకు శిక్ష పడేలా చూసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. తప్పు చేసిన వారైన ప్రభుత్వం వదిలిపెట్టదని అనిత వ్యాఖ్యానించారు. వివేకానందరెడ్డి 2019లో హత్యకు గురయాయ్యరు. ఆయన హత్యలో కడప ఎంపీ ప్రమేయం ఉన్నట్లు సునీత ఆరోపిస్తున్నారు. ఆమెను మాజీ సీఎం జగన్‌కుమార్తె పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమర్ధిస్తున్నారు. ఈ కేసులో నిందితునిగా వారు అభియోగిస్తున్న అవినాష్‌రెడ్డి వారి వరసకు తమ్ముడు. రాజకీయ, ఆర్థిక కక్షలతో వివేకానందరెడ్డిని హత్య చేసారని సునీత అభియోగం. ఈక్రమంలో సునీత హోంమంత్రి అనితను కలుసుకోవడం ఆసక్తికర అంశం.

## బిసిలకు 33% రిజర్వేషన్‌కు అసెంబ్లీలో తీర్మానం

### మా ప్రభుత్వ హయాంలో చేనేత కార్మికులకు స్వర్ణయుగమే

### నేతన్నల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెడతాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు న్యాయం చేస్తాం. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బిసిలకే ఇచ్చాం. మంత్రి వర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బిసిలు, ఆది నుంచి పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం అన్నారు. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేత కారుల్లో నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియింబర్స్ చేస్తాం. నేతన్నతలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేల సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమ కాపాడటం మన భాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నా. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం.

చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం అని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలుచేసి అమలు చేస్తున్నాం. వైఎస్సార్సీ నేతలు ఐదేళ్లలో ప్రజలభూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారు అని చంద్రబాబు మండిపడ్డారు. మౌళిక సదుపాయాల ప్రాజెక్టులను నిలిపివేసి సంపద సృష్టి కేంద్రాలను వైఎస్సార్సీ ప్రభుత్వం దెబ్బతీసిందన్నారు. >>2



## జగన్ అక్రమాస్తుల కేసు

### సిబిఐ తీరుపై సుప్రీం అసహనం

**విజయవాడ, ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్ అక్రమాస్తుల కేసులపై సుప్రీంకోర్టు విచారణ నిర్వహించింది. ఈ కేసుల్లో సిబిఐ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టులో ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌లో జగన్ కేసులను విచారణ వేగవంతం చేయాలని కోరారు. కేసులను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదలీ పాటు జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరారు, దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి సిబిఐపై మండిపడింది. మే 2న సిబిఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు ఆశ్చర్యకంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఆరుగురు జడ్జిలు మారిపోవడం, రిటైర్ కావడం జరిగిందని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టుఇచ్చిన ఆదేశాలు తప్పంటూ కాలయా >>2

# కృష్ణమ్మ వరద పరవళ్లు

## భారీ వరదతో 70 గేట్లు ఎత్తివేత



బుధవారం ప్రకాశం బ్యారేజీనుంచి నీటికి దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం

**విజయవాడ,ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీగా కృష్ణానది వరద నీరు తరలివస్తోంది. ఆనకట్టు జలశయానికి కృష్ణమ్మ పోటెత్తడంతో జలవనరుల శాఖ ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా 70 ఎట్లును ఏత్తివేసింది. దిగువకు 73,227 క్యూసెక్కుల నీటిని విడుదల అధికారులు విడుదల చేసారు. కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటని దిగువ విడుదల చేసారు. బుధవారం రాత్రికి వరద నీరు మరింతగా వచ్చి చేరే అవకాశం ఉందంటున్నారు. లక్షన్నర కూసెక్కులకు రిజర్వాయర్ నీరు చేరుకుంటుందంటున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో నీరు దిగువకు వస్తూ ప్రకాశం బ్యారేజీకి చేరుతుంది. ఇక్కడ నది పరవళ్ళు తొక్కుతుంది. నదిలోకి జాలర్లను అనుమతించడం లేదు. భవానీ ద్వీపానికి పడవల ద్వారా ప్రయాణికుల వెళ్లేందుకు అనుమతినివ్వడం లేదు. బ్యారేజీ గేట్లు ఎత్తివేసిన క్రమంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అధికారులు అప్రమత్తం చేసారు. కాల్వల ద్వారా విడుదల చేసే వరదనీరు పూడిక ప్రభావంతో రోడ్లుపైకి చేరుకోకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ సాగిస్తున్నారు. కృష్ణకు ఉపనదులైన కట్టలేరు, వైరా, మున్నేరు వరద నీటితో పొంగి ప్రవహిస్తున్నాయి. కీసర దగ్గర ఉపనది ఉధృతంగా ముందుకు ప్రవహిస్తుంది . వరద నీరంతా కూడా ఎగువన ప్రకాశం బ్యారేజీ వైపుకు వెళ్లి కృష్ణానదిలో కలుస్తుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద పరవళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ చూపరులకు ఆసక్తికరంగా మారింది. ఉండవల్లిలోని తన నివాసగృహం నుంచి విజయవాడలో ఒక కార్యక్రమానికి వెళ్లి వస్తూన్న సిఎం చంద్రబాబు తన కాన్వాయ్ ఆనకట్ట >>2

## రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

### పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్ 5లో



బుధవారం విజయవాడలో కృష్ణా బ్యారేజ్ వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# కృష్ణమ్మ వరద పరవళ్లు

>> వంతెనపై నిలిపి, కారు దిగి కిందకు వచ్చి స్వయంగా కృష్ణానది వరద ప్రవాహాన్ని తిలకించారు. భవిష్యత్తులో కృష్ణానది నీరు వృధాగా సముద్రంలో కలువకుండా చర్యలు తీసుకోవాలని, ఈ దిశలో ఎగువన మరో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులతో వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ చీఫ్‌గా యూనస్

>> బ్యాంక్ ద్వారా లక్షలమంది ప్రజలను పేదరికంనుంచి బయటపడేసి ఘనత సాధించారు. అందుకుగాను 2006లో నోబెల్ శాంతిబహుమతి అందుకున్నారు. అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు కూడా పొందారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం రద్దవేయాలని, తాత్కాలి సారధిగా యూనస్‌పేరును కూడా నిరసనకారులే ప్రతిపాదించారు. హసీనాతో ఘర్షణ పడినందుకు యూనస్‌పై కొన్ని డజన్లకేసులు నాయి. ఒకకేసులో ఆరునెలల జైలుశిక్ష పడింది. తన దేశం తన ప్రజలకోసం ఎలాంటి బాధ్యతలైనా తీసుకుంటానని యూనస్ అన్నారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు జరగాలని పిలుపునిచ్చారు. హసీనా వైదొలగడంతో దేశానికి రెండోసారి విముక్తి లభించిందని అన్నారు. బంగ్లాదేశ్ ఆర్మీ ఈసందర్భంగా అనేక మంది ఆర్మీ జనరల్స్‌ను ప్రక్షాళనచేసింది. కొందరిని హోదా తగ్గించడం కూడా జరిగింది. షేక్ హసీనాకు దగ్గరగా ఉన్నవారంతా పదవులు కోల్పోయారు. జియావుల్ అహసన్ రాపిడ్ యాక్షన్ బెటాలియన్ పారామిలిటరీ ఫోర్స్‌కు కమాండర్‌గా ఉన్నారు. ఆయన్ను సైతం తొలగించారు. అంతే కాకుండా ఇప్పటివరకూ జైళ్లలో ఉన్న నాయకులు కూడా హడావిడిగా విడుదలయ్యారు. ఇందులో బంగ్లాదేశ్ నేషనల్ పార్టీచీఫ్ ఖలీదా జియాకూడా విడుదలయ్యారు. ఆమెను గృహనిర్బంధం పేరిట జైలులో ఉంచిన సంగతి తెలిసిందే. వందలాది హిందువుల గృహాలు, వాణిజ్య సంస్థలు, దేవాలయాలను ధ్వంసంచేసారని షేక్ హసీనా ప్రభుత్వం పతనం అయినప్పటినుంచి ఈవిధ్వంసం కొనసాగిందనిచెప్పుతున్నారు. బంగ్లాదేశ్‌లో మొదలయిన ప్రభుత్వ వ్యతిరేక ర్యాలీలు నిరసనల్లో సుమారు 400 మందికిపైగా చనిపోయారు. వెయ్యి మందికిపైగా తీవ్ర గాయాలపాలయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొని అమరులైన కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఇందుకు ప్రధాన కారణంగా మారింది.

# అక్రమాస్తుల కేసు

>> పన చేస్తున్నారని జస్టిస్ సంజీవ్ ఖన్నా అసహనం వ్యక్తం చేశారు. దీనికి, ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, ట్రయల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని సుప్రీంకోర్టుకు సిబిఐ తెలిపింది. సుప్రీంకోర్టులే తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని తమకు ఎలాంటి అడ్డంకి రావడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. సిబిఐ తరపున వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్ రాజు అందుబాటులో లేరని ఇతర న్యాయవాదులు న్యాయమూర్తికి తెలిపారు. అనంతరం ఈ కేసును నవంబర్ 11కు వాయిదా పడింది. జగన్ కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. అవే సిబిఐకి కూడా వర్తిస్తాయని తెలిపారు.

# మూడు నెలలు రిజిస్ట్రేషన్లు నిలిపివేత

>> గించే క్రమంలో ఉన్న జీవోలను రద్దు చేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా ఉండే దిశలో మన ప్రభుత్వం ఉండాలన్నారు. మంత్రి మండలి మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయడం, సభ్యులుగా కొనసాగడాన్ని నిషేదిస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ నగరపాలక చట్టం-1955, ఎపి పురపాలక చట్టం-1965లో చేసిన చట్టసవరణలు రద్దుకోసం చేసిన ప్రతిపాదనలను రాష్ట్రమంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. తగ్గుతున్న పునరుత్పత్తి రేటును పరిగణనలోకి తీసుకుంటూ మారుతున్న సామాజిక ఆర్థిక అవసరాలను జనాభా స్థిరీకరణ, జనాభా సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని సదరు నిబంధనను ప్రస్తుత పరిస్థితులకు వర్తించనందున ఆ చట్టసవరణ రద్దుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న నగర, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ 1955, 1964, 1994లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాలకు సవరణల ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేలా జత చేసిన నిబంధనలను రద్దు చేసే ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్ స్థానిక సంస్థల పరిధిలో ఉన్న ఇదే మాదిరి నిబంధనను రద్దు చేసింది. జాతీయ వైద్య కమీషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో ఏర్పాటు చేసిన నూతన వైద్య కళాశాలకు సంబంధించి గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా 380 పోస్టుల భర్తీ చేపట్టాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పాడేరు, మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లెలలో నిర్మించిన నూతన వైద్యకళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ కోర్సును ప్రారంభించడానికి అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నేషనల్ మెడికల్ కమిషన్ నూతన నిబంధనల అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పిపిపి మోడల్‌ను అధ్యయనం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి మంత్రిమండలి సమావేశంలో సూచించారు. జలవనరుల శాఖ జీవో నెంబరు 40 రద్దు కోసం చేసిన ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించింది. ఈ జీవో ప్రకారం నంద్యాల జిల్లా సుండిపెంట(శ్రీశైలం ప్రాజెక్ట్) గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని రద్దు చేస్తూ నీటిపారుదల శాఖకు బదలాయించే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. జల వనరులశాఖకు బదిలీ చేసిన 208.74 ఎకరాల భూమిలో చేపట్టిన నిర్మాణాలను భవిష్యత్తు అవసరాల దృష్ట్యా యథాతథంగా ఉంచాలని చేసిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం తరువాత రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం, రెవెన్యూ ఉన్న దేవాలయం శ్రీశైలం అన్నారు. ఈ శ్రీశైలం ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా అత్యధిక భక్తులు, పర్యాటకులు సుండిపెంట, శ్రీశైలం ప్రాజెక్టుకు దేవాలయానికి వస్తున్న తరుణంలో ఆదాయం పెంచేందుకు పర్యాటకాభివృద్ధికి ఈ స్థలాన్ని భవిష్యత్తులో బదలాయించాలని సూచించారు. మంత్రి మండలి పలు కీలక ప్రతిపాదనలు ఏకగ్రీవంగా ఆమోదించింది.

# కమలా హారిస్‌కు అనుకూలంగా
# 99 శాతం ఓట్లు

**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికా ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ డెమోక్రటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా లాంఛనంగా ఖరారయ్యారు. ఈ విధంగా దేశంలోని ప్రధాన పార్టీ నుంచి నామినేషన్ పొందిన తొలి భారతీయ అమెరికన్‌గా ఆమె గుర్తింపు పొందారు. ఈ యేడాది నవంబరు 5న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొంటారు. హారిస్ నామినేషన్ అధికారికమైంది. ఆమెకు అనుకూలంగా 99 శాతం మంది పార్టీ ప్రతినిధుల ఓట్లు లభించాయి. దేశవ్యాప్తంగా సుమారు 4,567 మంది హారిస్‌ను బలపరుస్తూ ఓటేశారు. ఇదిలా ఉండగా హారిస్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా మిన్నెసోటా గవర్నర్ టిమ్‌వాజ్‌ను ఎంపిక చేసుకున్నారు. ఈ మేరకు పేరు వెల్లడించడానికి ఇష్టపడని ముగ్గురు వ్యక్తులు తెలిపినట్లు సమాచారం. వెస్ట్ పాయింట్‌కు చెందిన చిన్న పట్టణం నెబ్రస్కాలో పెరిగిన వాజ్ సామాజిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా, ఫుట్‌బాల్ కోచ్‌గా పనిచేశారు. రాజకీయాల్లోకి రాకముందు వరకూ మిన్నెసోటాలోని మంకాటో వెస్ట్ హైస్కూల్ యూనియన్ మెంబర్‌గా వ్యవహరించారు. మిన్నెసోటా జిల్లా నుంచి 2006లో తొలిసారి కాంగ్రెస్‌కు ఎన్నికయ్యారు. ఆర్మీ నేషనల్ గార్డ్‌లో 24 ఏళ్లు పనిచేశారు. 2018లో గవర్నర్‌గా పోటీ చేసి గెలుపొందారు. ఆయన ఎంపిక ద్వారా దేశ పశ్చిమ మధ్య ప్రాంతంలో డెమొక్రటిక్ పార్టీకి కొత్త ఉత్సాహం వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



ఫిజి పర్యటనలో బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుబ్రహ్మణ్యస్వామి మందిరంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలో శ్రీలంక రాజపక్సే కుటుంబం!

**కొలంబో, ఆగస్టు 7:** దేశాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి ప్రజాగ్రహానికి గురై పదవి నుంచి వైదొలిగిన శ్రీలంకలోని రాజపక్సే కుటుంబం మరోసారి తెరపైకి వచ్చింది. ఈసారి దేశ అధ్యక్ష ఎన్నికల బరిలో తమ కుటుంబ వారసుడి పేరును ప్రకటించింది. ఎస్ఎల్‌పిపి పార్టీ తరపున దేశ అధ్యక్ష అభ్యర్థిగా నమల్ రాజపక్సే పేరును ప్రతిపాదించారు. ఈ విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి సాగర కరియవసామ్ వెల్లడించారు. దీంతో లంక అధ్యక్ష ఎన్నికల పోరు ప్రధానంగా నలుగురి మధ్య జరగనుందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ఇప్పటికే ప్రస్తుత అధ్యక్షుడు విక్రమసింఘే, ప్రతిపక్ష నేత సజిత ప్రేమదాస, జివిపి నాయకుడు అరుణకుమార దిశనాయకే బరిలో నిలిచారు. రాజపక్సాకు చెందిన కుటుంబమే 2022లో జులైలో విక్రమసింఘేకు అధికారం దక్కేలా సహకరించింది. ఆయన గొటబాయ నుంచి అధికారం స్వీకరించారు. 2022 ఏప్రిల్ మధ్యలో శ్రీలంక ప్రభుత్వం తొలిసారి అప్పులు చెల్లించలేక చేతులు ఎత్తేసింది. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా చోటు చేసుకున్న ఆందోళనలు, అధ్యక్ష భవనం ఆక్రమణతో గొటబయ పదవిని వదులుకున్నారు. దీంతో విక్రమసింఘే అధికారం చేపట్టారు. తాజాగా ఎస్ఎల్‌పిపికి చెందిన దాదాపు 100 మంది ఎంపిలు రాజపక్సేకు మద్దతుగా వచ్చినవేళ నమల్ పేరు తెరపైకి రావడం గమనార్హం. తొలుత ఎస్ఎల్‌పిపి నుంచి వ్యాపారవేత్త దమ్మిక పెరేరాను అభ్యర్థిగా బరిలోకి దించాలని భావించారు. కానీ, వ్యక్తిగత కారణాలు చూపుతూ ఆయన పోటీకి విముఖ వ్యక్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు నమల్ పేరును ప్రకటించారు. మహీందా రాజపక్సే కుమారుడే నమల్.

# మా అమ్మ ఎక్కడా ఆశ్రయం కోరలేదు..
## అమెరికా వీసా రద్దు వార్తలపై హసీనా తనయుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఏ దేశంలోనూ ఆశ్రయం కోరలేదని ఆమె తనయుడు సాజీబ్ వాజెద్ వెల్లడించారు. అమెరికా ప్రభుత్వం ఆమె వీసాను రద్దు చేసిందంటూ మీడియా కథనాలు వెలువడిన తరుణంలో ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. ఆమె ఆశ్రయం విషయంలో యూకె, యుఎస్ ప్రభుత్వాలు స్పందించడం లేదనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు.

ఆమె ఆశ్రయానికి సంబంధించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఆమె ఎక్కడా ఆశ్రయం కోరలేదు. కాబట్టి యుకె, యుఎస్ ఇంకా స్పందించలేదనే ప్రశ్నకు ఆస్కారమే లేదు అని సాజీబ్ వెల్లడించారు. అలాగే అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి వైదొలగాల్సి వచ్చిన షేక్ హసీనా మరో రెండ్రోజులపాటైనా భారత్‌లోనే ఆశ్రయం పొందడం అనివార్యమయ్యేలా ఉంది. వాస్తవంగా మనదేశం మీదుగా బ్రిటన్‌కు వెళ్లి అక్కడ తాత్కాలిక ఆశ్రయం పొందాలనేది ఆమె ఉద్దేశం. హిండన్ వైమానిక స్థావరంలో దిగడానికి ముందు ఇదే విషయాన్ని ఆమె సన్నిహిత వర్గాలు భారత ప్రభుత్వానికి తెలిపాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 899583
2nd Prize Rs.7000/- 46292
3rd Prize Rs.3500/-
00779 12174 12941 33646 38277
40266 48397 53744 65778 88127
4th Prize Rs.200/-
0188 0746 2454 2955 3664
5506 6979 7299 9187 9278
5th Prize Rs.100/-
0095 0504 0528 1168 2113
4323 7692 8661 9416 9446
6th Prize Rs.50/-
0244 3069 4522 6102 7285 9019
0312 3107 4620 6179 7354 9174
0693 3235 4635 6243 7477 9349
0725 3350 4651 6312 7521 9438
0736 3355 4767 6415 7543 9516
0977 3383 4919 6474 7713 9561
1081 3498 4986 6607 7871 9645
1252 3501 5032 6785 7876 9706
1261 3545 5180 6790 7900 9746
1407 3729 5276 6878 7974 9752
1668 3813 5450 6894 8076 9759
2061 3832 5733 6944 8112 9815
2118 4016 5747 7048 8240 9943
2155 4275 5752 7119 8475 9986
2230 4300 6005 7158 8745 9996
2308 4357 6050 7174 8762
2737 4488 6069 7275 8803

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 690228
2nd Prize Rs.7000/- 88572
3rd Prize Rs.3500/-
03000 18551 25226 27431 55380
56977 59268 61163 63175 86046
4th Prize Rs.200/-
0191 1892 2813 6299 6312
6325 6507 7036 8710 9065
5th Prize Rs.100/-
1683 2313 2318 2454 2750
3649 5538 7745 7795 7843
6th Prize Rs.50/-
0058 1710 4019 5613 6830 8686
0145 1994 4480 5620 6897 8747
0261 2171 4543 5701 6982 8821
0383 2204 4649 5751 6983 8922
0437 2561 4698 5778 7025 9108
0555 2648 4725 5845 7084 9115
0695 2705 4748 5896 7588 9238
0711 2709 4752 5949 7819 9252
0879 3069 4787 6204 7821 9259
0925 3101 4820 6216 7963 9350
1109 3359 4907 6326 7994 9358
1241 3552 4961 6479 8094 9487
1283 3566 5015 6576 8123 9509
1533 3570 5064 6698 8418 9526
1553 3707 5158 6719 8465 9762
1611 3749 5207 6779 8612
1658 3933 5285 6809 8623

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761747
2nd Prize Rs.7000/- 79942
3rd Prize Rs.3500/-
01256 22976 37799 40421 41688
64985 80433 83965 85610 87353
4th Prize Rs.200/-
0343 1404 1901 2225 3122
3516 4715 7000 8073 9558
5th Prize Rs.100/-
0911 2298 3633 3779 3913
5747 6469 7167 8971 9885
6th Prize Rs.50/-
0039 1971 3166 4916 6722 8673
0063 2094 3240 5153 6956 8924
0342 2202 3313 5164 7026 9170
0738 2296 3489 5206 7097 9233
0850 2349 3510 5242 7142 9333
0939 2422 3635 5445 7153 9379
1151 2500 3660 5863 7194 9380
1359 2624 3963 5933 7347 9482
1396 2670 3993 5937 7496 9567
1476 2676 4163 6067 7553 9656
1506 2799 4201 6199 7670 9709
1514 2802 4339 6365 7708 9778
1595 3009 4409 6404 7806 9807
1641 3130 4555 6420 7900 9815
1650 3134 4753 6536 8222 9856
1838 3143 4772 6673 8224
1945 3161 4861 6705 8227

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 334531
2nd Prize Rs.7000/- 33448
3rd Prize Rs.3500/-
11703 18550 21916 23612 28552
31041 35293 42079 75473 93925
4th Prize Rs.200/-
1508 2404 3232 4556 6374
6777 7438 8665 8849 9593
5th Prize Rs.100/-
2268 2345 3664 3745 4662
6002 7100 7314 7430 9102
6th Prize Rs.50/-
0062 2039 4095 5388 6838 8605
0436 2114 4304 5433 6840 9054
0454 2272 4321 5588 6874 9226
0524 2299 4487 5610 6937 9251
0607 2346 4490 5754 6963 9266
0647 2478 4591 5841 7284 9345
0691 2731 4596 5951 7348 9444
0816 2737 4599 6123 7356 9481
0848 3124 4714 6162 7487 9491
1018 3364 4723 6315 7523 9637
1053 3373 4819 6341 7539 9662
1073 3425 5015 6426 7611 9840
1174 3580 5078 6604 7878 9858
1293 3626 5115 6669 7883 9899
1516 3742 5122 6687 7923 9945
1624 3948 5289 6696 8033
1980 4075 5367 6819 8438

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 847629
2nd Prize Rs.7000/- 06676
3rd Prize Rs.3500/-
11026 24441 31583 31991 39349
43319 53034 55121 65526 76946
4th Prize Rs.200/-
0695 1575 3582 4735 5696
6709 6900 7161 7243 8652
5th Prize Rs.100/-
0073 0182 0585 1029 2350
2421 2744 6149 6275 9221

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 776211
2nd Prize Rs.7000/- 57502
3rd Prize Rs.3500/-
09299 14620 14976 23483 25753
36252 50828 90336 97495 98659
4th Prize Rs.200/-
1205 2135 7662 7752 7927
8127 8345 8945 9633 9866
5th Prize Rs.100/-
0387 3024 4372 4965 5100
7300 7690 8329 8490 9245

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 723159
2nd Prize Rs.7000/- 36673
3rd Prize Rs.3500/-
19192 39201 41711 43188 54924
60318 62385 63256 72193 74504
4th Prize Rs.200/-
0434 1195 1594 2528 4107
5536 6416 7256 7965 8200
5th Prize Rs.100/-
0287 1150 4057 4380 4653
4711 5290 5964 6268 7477
6th Prize Rs.50/-
0040 1883 3321 4913 6300 8049
0131 1996 3359 5212 6327 8090
0300 2212 3629 5259 6478 8302
0445 2309 3752 5332 6565 8380
0850 2330 3841 5544 6798 8589
1023 2355 3867 5546 6859 8837
1031 2449 3874 5644 6938 8851
1105 2468 4183 5689 6943 8901
1164 2485 4257 5771 7033 8950
1375 2488 4373 5896 7057 9257
1518 2773 4462 5897 7120 9357
1610 2803 4539 5917 7311 9487
1691 2908 4559 5939 7390 9659
1704 2967 4561 6096 7566 9740
1708 3133 4655 6100 7568 9800
1719 3230 4718 6255 7838
1772 3265 4794 6281 8011

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 472863
2nd Prize Rs.7000/- 81247
3rd Prize Rs.3500/-
12201 13940 14724 23765 33555
35803 54883 78129 80108 88257
4th Prize Rs.200/-
0047 0850 2273 3755 3988
5133 5361 6423 6424 7280
5th Prize Rs.100/-
1493 1730 3189 3696 4107
4338 6366 7206 7548 8278
6th Prize Rs.50/-
0016 1959 3728 5465 7343 9023
0051 2006 3751 5505 7365 9024
0184 2269 4204 5552 7447 9058
0241 2313 4267 5584 7708 9339
0348 2380 4588 5629 7710 9480
0403 2393 4613 5655 7884 9587
0553 2610 4674 5785 8061 9598
0760 2620 4717 5944 8151 9605
1015 2784 4757 6057 8182 9635
1019 3119 4809 6361 8402 9823
1166 3130 4852 6455 8456 9852
1315 3186 5260 6461 8470 9871
1566 3188 5261 6632 8517 9892
1727 3302 5280 6647 8859 9905
1750 3340 5323 7093 8921 9984
1882 3597 5383 7139 8992
1927 3711 5398 7185 9019

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 173402
2nd Prize Rs.7000/- 95506
3rd Prize Rs.3500/-
16732 27108 27445 38385 49681
51415 62431 62773 73787 84325
4th Prize Rs.200/-
1566 1606 2679 2893 3325
5638 5648 6460 7064 8912
5th Prize Rs.100/-
0171 1964 2090 4332 5156
5345 6604 7914 9077 9139
6th Prize Rs.50/-
0086 1530 2904 4950 6423 8264
0181 1802 2922 5013 6495 8326
0224 1837 2945 5038 6613 8343
0257 1952 2987 5104 7014 8350
0387 2094 3326 5114 7038 8367
0427 2118 3531 5131 7069 8458
0526 2197 3852 5240 7148 8498
0554 2237 3955 5331 7307 8516
0851 2277 4145 5358 7452 8673
0890 2428 4149 5359 7474 8816
0914 2459 4169 5389 7590 9140
0939 2460 4192 5707 7711 9442
1152 2587 4227 5725 7719 9844
1204 2634 4359 5786 7926 9887
1227 2648 4410 6163 7951 9953
1291 2668 4430 6256 7983
1446 2866 4503 6288 8002

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 761394
2nd Prize Rs.7000/- 72224
3rd Prize Rs.3500/-
15776 26175 26767 37872 48376
59653 61825 83251 94362 94564
4th Prize Rs.200/-
2137 2973 3437 3669 3865
4863 8045 8765 8898 9429
5th Prize Rs.100/-
0353 0421 2159 2323 3286
3722 4272 6491 8662 9602
6th Prize Rs.50/-
0001 1966 3677 5087 6180 7953
0021 2072 3734 5216 6372 7960
0210 2080 3884 5306 6492 7986
0279 2140 3894 5376 6497 8165
0373 2205 3926 5422 6580 8672
0560 2269 3977 5471 6653 8792
0714 2308 4032 5494 6675 8905
0776 2385 4078 5636 6681 8955
1067 2398 4130 5688 6838 9020
1210 2421 4223 5740 6870 9108
1540 2562 4309 5769 7041 9408
1580 2744 4318 5999 7060 9517
1781 2764 4652 6056 7086 9607
1798 2807 4655 6080 7309 9758
1810 2844 4880 6154 7474 9790
1861 2869 4940 6156 7494
1945 3428 4946 6173 7595

6th Prize Rs.50/-
0221 2697 3860 5188 7274 8894
0240 2714 3874 5200 7474 8952
0258 2737 3894 5291 7507 8966
0265 2846 3975 5332 7533 8975
0279 2958 4064 5353 7550 8990
0859 2987 4104 5534 7673 9078
0984 3008 4141 5705 7692 9174
1044 3009 4305 5822 7813 9407
1157 3015 4399 5851 7847 9434
1173 3057 4432 6090 7859 9436
1373 3086 4460 6103 8103 9539
1405 3183 4639 6174 8479 9633
1513 3271 4660 6456 8559 9656
1676 3466 4716 6589 8658 9846
1798 3486 4864 6691 8715 9850
1926 3489 4901 6986 8777
2166 3663 4912 7127 8779

6th Prize Rs.50/-
0093 1765 3624 5501 6946 8500
0176 1774 3639 5528 7007 8578
0196 1918 3818 6146 7027 8668
0237 1980 4026 6214 7078 8773
0302 2053 4151 6270 7106 8890
0305 2354 4160 6275 7123 8964
0506 2650 4339 6514 7233 8978
0620 2661 4450 6575 7298 9026
0722 2738 4700 6699 7394 9048
0770 2858 4796 6737 7637 9052
0965 3186 4799 6748 7675 9131
1090 3229 4831 6753 7769 9172
1284 3335 4852 6774 7998 9301
1384 3338 4890 6790 8170 9600
1464 3340 4930 6865 8276 9922
1643 3406 5185 6873 8394
1740 3493 5286 6877 8458

# తాజ్‌మహల్ వద్ద నీటి సీసాలపై నిషేధం

**ఆగ్రా, ఆగస్టు7:** తాజ్‌మహల్‌పై మరోసారి వివాదం తలెత్తింది. ఆ అపురూప కట్టడంలోని ప్రధాన సమాధి వద్దకు నీటి సీసాలను తీసుకెళ్లడాన్ని నిషేధించారు. ఎవరైనా పర్యాటకులకు తాగునీరు అవసరమైదే ప్రధాన సమాధి సమీపంలోనే ఉండే చమేలీ ఫ్లోర్‌లోకి వచ్చి నీటిని తాగవచ్చని భారతీయ పురాతత్వ సర్వేక్షణ అధికారులు తెలిపారు. తాజ్‌మహల్ అసలు పేరు తేజోమహాలయం అని అది శివుడికి నెలవు అని అఖిల భారత హిందూ మహాసభ వాదిస్తోంది. ఈ క్రమంలోనే ఆగస్టు 3న అఖిల భారత హిందూ మహాసభ కార్యకర్తలు శ్యామ్, వినేష్‌లు తాజ్‌మహల్‌లోని ప్రధాన సమాధిపై గంగాజలం పోశారు. సిఐఎస్ఎఫ్ ఫిర్యాదు మేరకు శ్యామ్ వినేష్‌లపై తాజ్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. మీరా రాఠోడ్ అనే మహిళ తాజ్‌మహల్‌లోని ప్రధాన సమాధి వద్దకు చేరుకుని గంగాజలాన్ని సమర్పించింది. ఈసారి శ్రావణ మాసం వేళ తాజ్‌మహల్‌లో జలాభిషేకం, క్షీరాభిషేకం చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ యోగి యూత్ బ్రిగేడ్ స్థానిక కోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. దీంతోపాటు తాజ్‌మహల్‌పై సర్వే చేయించాలని, ఈ అధ్యయనం కోసం కోర్టు కమిషనర్‌ను నియమించాలని కూడా పిటిషన్‌లో డిమాండ్ చేసింది. తాజ్‌మహల్ ప్రాచీన శివాలయమని పేర్కొంది. దీనిపై ఆగస్టు 13న విచారణ జరగనుంది.

# అసెంబ్లీలో తీర్మానం

>> మళ్లీ ఆ ప్రాజెక్టులు గాడిన పెట్టి త్వరితగతిన పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు, ఎపి మారిటైం ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, వివిధ ప్రాజెక్టుల్లో స్పెషల్ పర్పస్ వెహికిల్స్ ఎపి ఇన్ లాండ్ వాటర్ వేసే అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సిఎం అన్నారు. వివాదాలకు తావు లేకుండా అన్ని పోర్టులు, షిపింగ్ హార్బర్‌లు వేగంగా పూర్తిచేయాలని అన్నారు. ఎపి మారిటైం మాస్టర్ ప్లాన్‌తో పాటు మారిటైం పాలసీ తీసుకువాస్తమన్నారు. నాడు సుదీర్ఘ కసరత్తు చేసి తలపెట్టిన ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నాడు ప్రతిపాదించిన నెల్లూరు జిల్లా దగదర్తి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు జిల్లా నాగార్జున సాగర్‌లలో ఎయిర్‌పోర్టులు, ఎయిర్ స్ట్రిప్‌ల నిర్మాణంతో పాటు శ్రీకాకుళం జిల్లా మూలపేట ఎయిర్ట్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. గతంలో ఈ ప్రాజెక్టులకు ఆమోద ముద్ర పోయడంతో పాటు భూసేకరణ కూడా పూర్తి అయ్యిందని, అయితే గత ప్రభుత్వం వీటిని నిలిపివేసిందని సిఎం అన్నారు. ఈ ఎయిర్ పోర్టుల నిర్మాణం కార్యరూపం దాల్చాలని ఆదేశించారు.

రాష్ట్రంలో మొత్తం 12 నుంచి 14 చోట్ల ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్‌లు అందుబాటులోకి తేవాలన్నది ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. అనంతపురం జిల్లా తాడిపత్రి కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో కూడా ఎయిర్ పోర్టులు/ఎయిర్ స్ట్రిప్‌లు నిర్మించే అంశంపై పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కర్నూలు ఎయిర్ పోర్టులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలను తీసుకురావాలన్నారు. ఎయిర్ పోర్టుల ద్వారా సరుకు రవాణా చేసేలా ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని సిఎం అన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, నేషనల్ హైవేలు అనుసంధానం చేయడం ద్వారా ఉద్యోగ కల్పనతో పాటు వేగవంతమైన అభివృద్ధి సాధించవచ్చని సీఎం అన్నారు. అంతకు ముందు చేనేత దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. చేనేత వస్త్రాలు దరిద్రాం..చేనేత కళను ప్రోత్సహిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పోగును వస్త్రంగా తయారుచేసి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాం చేనేతకు స్వర్ణయుగమని, నేత కార్మికులకు రాజయోగమేనన్నారు. చేనేత కార్మికుల కష్టాలపై గౌరవ ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన నేతన్నలకు పూర్తి ఆసరాగా నిలిచారన్నారు. వారికి సుస్థిర జీవనోపాధికి వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారన్నారు.

అయితే గత కొన్నేళ్లలో నేతన్నలకు సరైన ఆదాయం లేక, వారి ఉత్పత్తులు కొనేవారు లేక వలసపోయే పరిస్థితి వచ్చిందని ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. నిర్వీర్యమైన చేనేతకు మళ్లీ పూర్వవైభవం తెస్తామని నేతన్నలను ప్రోత్సహించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్, పశ్చిమ శాసన సభ్యులు సుజనా చౌదరి, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత, కమిషనర్ జి.రేఖా రాణి, ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్ జి.వాణీ మోహన్, ఎంఎల్‌సీ పంచుమర్తి అనురాధ తదితరులు చేనేత వాకథాన్‌ను ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

తేది : 08-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
చవితి రా. 12.37,
ఉత్తర రా. 11.33,
వర్జ్యం ఉ. 9.04-10.52,
దు.ఉ. 10.13-11.04, 2) మ. 3.21-4.12,
శుభసమయం : ఉ. 7.40-8.20,
సా. 5.30-6.15
రాహుకాలం - మ. 1.30-3.00

## వారాఫలం

**మేషం :** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. ప్రయాణాలు.

**వృషభం :** నూతన వస్తు,వస్త్రాలు విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మిథునం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. సోదరుల కలయిక.

**కన్య :** మీ మాటకు తిరుగు ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. నూతన ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**ధనుస్సు:** విందు, వినోదాలలో పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** విలువైన వస్తువులు భద్రంగా చూసుకోండి. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పారిశ్రామిక, కళా, రాజకీయ రంగాలలోని వారికి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలలో రోడ్డు ప్రమాదం

## - ఇద్దరు తమిళనాడు యాత్రికులు దుర్మరణం

**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ద్విచక్ర వాహనంపై తిరుమలకు వస్తున్న ఇద్దరు తమిళనాడు యాత్రికులను జిఎన్‌సి టోల్‌గేట్‌కు చేరుకోకముందే బుధవారం ఉదయం విద్యుత్ ఆర్టీసి బస్సు ఢీ కొంది. ఈ సంఘటనలో తమిళనాడు పళ్ళిపట్టు వెలిఅగరంకు చెందిన ఏఎస్ కార్తీక్(28),అతనితో బాటు వెనుక కూర్చున్న మరో యువతి(26)అక్కడికక్కడే క్రిందపడటంతో దుర్మరణం చెందారు. యువతి తలకు బలమైన గాయాలవ్వడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న కార్తీక్ మర్మాయవానికి బలమైన దెబ్బతగలడంతో సంఘటనాస్థలంలోనే మృతి చెందాడు. తిరుమలకు వచ్చి విద్యుత్ ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో ప్రాణాలు కోల్పోవడం యాత్రికులనేగాక మృతుల కుటుంబాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

మృతుడు చెన్నైలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిసింది. అతనికి పరిచయమైన యువతిని తీసుకుని తిరుమలకు వచ్చినట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం. ఇద్దరు ప్రాణాలు బలిగొన్న ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్‌పై తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## నేటి నుంచి సీమాంధ్ర మీదుగా హౌరా-యశ్వంత్‌పూర్ మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 7 ప్రభాతవార్త** రాష్ట్రంలో రైళ్ల నిర్వహణకు సంబంధించిన పనులు జరుగుతున్న, సీమాంధ్ర మీదుగా హౌరా-యశ్వంత్ పూర్-హౌరాల మధ్య తిరిగే ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 08, 15 తేదీల్లో గురువారాల్లో హౌరా నుంచి యశ్వంత్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 02863 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 10, 17 తేదీల్లో శనివారాల్లో యశ్వంత్‌పూర్ నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 02864 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు.

## రాజధాని భవనాల నిర్వహణను గత ప్రభుత్వం పట్టించుకోలేదు : మంత్రి నారాయణ



**విజయవాడ.ఆగస్ట 7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీహయాంలో నిర్మించిన భవనాలు, రోడ్ల నిర్వహణను వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి పి.నారాయణ అన్నారు. రాజధాని అమరావతిలో ప్రత్యేక పూజల అనంతరం జంగిల్ క్లియరెన్స్ పనులను ఆయన ప్రారంభించారు. ప్రోక్లయినర్‌ను నడుపుతూ ఆయన కొంత ముళ్ళపొదను తొలిగించారు. అనంతరం మీడియాతో మాట్లా డాతూ అమరావతి పునర్ నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.సుమారు 24 వేల ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ చేపడ తామని నెలలోపు ఆ పనులు పూర్తి చేస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న భవనాల నాణ్యతను ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ చెన్నై నిపుణులు పరిశీలించారని త్వరలో ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి అందజేస్తారన్నారు. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. 250 పొక్లెయిన్ల సాయంతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.దీనికోసం రూ.36 కోట్లు కేటాయించారు. ముళ్ల చెట్లు తొలగించాక అమరావతిలో కేటాయించిన ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలకు స్థలాలను అప్పగించనున్నారు. నిర్దిష్ట వ్యవధిలో ఈ పని పూర్తవుతుందన్నారు. అమరావతి భవన నిర్మాణాలను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నిర్దిష్ట వ్యవధిలో రాజధాని నగర నిర్మాణ మొదటి దశను పూర్తి చేస్తామన్నారు.

# కొత్త రోడ్లకు రూ.15కోట్లు: కాలువల నిర్మాణానికి రూ.కోటి



కన్నలి కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు, వివరిస్తున్న శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు

## - నిధులు తెస్తాను! శ్రీకాళహస్తిని సర్వాంగసుందరంగా తీర్చి దిద్దండి :ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ఇంకా అవసరమైతే కేంద్రం నుంచి అవకాశం ఉన్న నిధులు తీసుకొస్తాను. మీరు జవాబుదారి తనంతో అభివృద్ధి పనులు చేపట్టాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు,డిఇఇ లలిత ఇతర సిబ్బందితో ఆయన మున్సిపల్ అభివృద్ధిపై సమీక్షించారు. ఐదేళ్ళుగా అభివృద్ధి మరుగున పడిందని జన్మభూమిలో చేపట్టిన కన్నలి కాలువ(వర్షపు నీరుమళ్ళించే) పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కాలువ పనులు పూర్తి చేయటానికి నిధులు ఎంత కావాలని అదికారులను ప్రశ్నించగా కనీసం రూ.2 నుంచి 3 కోట్లు కావాలని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రంలో కొత్తగా 27కిలోమీటర్లు నిర్మించాల్సి ఉందని గుర్తించినట్లు అధికారులు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఇందుకు కనీసం రూ.15కోట్లు నిధులు కావాలని వివరించారు. పట్టణం పెరుగుతుందని దానికి తగ్గట్లు ఏర్పాట్లు, మురుగునీటి కాలువలు, రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా పట్టణంలో అభివృద్ధి చెందుతున్న లే అవుట్లు ఎస్‌డికె నగర్,శ్రీరామనగర్ కాలనీ, రాజీవ్‌నగర్, మిట్ట కండ్రిగ తదితర ప్రాంతాల్లో కొత్త రోడ్లను అభివృద్ధి చేయాల్సి ఉందని ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.ఎస్‌డికె నగర్,శ్రీరామనగర్ కాలనీల్లో వర్షాకాలం పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంటుందన్నారు. వర్షపు నీరు రోడ్ల మీద నిలబడి వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గు తుందన్నారు. కాబట్టి ప్రత్యేక నిధులు సాధిం చాల్సి ఉందని ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు. ఈ నేపధ్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు కన్నలి కాలువను పరిశీలించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని నాలుగు మాడావీధుల్లో పురాతన కాలం నాటి అవసరాలకు తగ్గట్లు నిర్మించిన మురుగునీటి కాలువలే ఉన్నాయి. కానీ నేటి అవసరాలకు అవి సరిపోవటం లేదని కాబట్టి ఇక్కడ కొత్త కాలువలను నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు.అయితే ఇందుకు కొత్త కాలువలను నిర్మించుటకు రూ.50లక్షలు అవసరమౌతుందని ఇంజనీరింగ్ అధికారులు ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.ప్రస్తుతం ఉ న్న కాలువలు అధ్వాన్నంగా మారాయని దాంతో నాలుగు మాడావీధుల్లో దేవుని గ్రామోత్సవం సందర్భంగా దుర్గంధం వెదజల్లుతుందని అధికారులు ఎంఎల్‌ఏకు వివరించారు.

ఇక్కడ కొత్త కాలువలు నిర్మించితే తప్ప సమస్య పరిష్కారం కాదన్నారు.అయితే ఇక్కడ కాలువల మీద ఆక్రమణలు విచ్చల విడిగా ఉన్నాయి. వాటిని తొలగించటమే సమస్యగా ఉందని సమావేశంలో పాలకులు అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సమస్యను ఎలా అధిగమించాలనే అంశంపై చాలా సేపు సమీక్షించారు.

# రాష్ట్రంలో పాఠశాల విద్య అన్ని రకాల నష్టపోయింది

## పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మిట్టా కృష్ణయ్య

**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్య అన్ని రకాల నష్టపోయిందని పీఆర్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్ గిరిప్రసాద్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం నియంతృత్వంగా, అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో నంబర్ 117 వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.బుధవారం పిఆర్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్ గిరిప్రసాద్ మీడియాకు అందించిన సమాచార పత్రంలో ఈ జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని రాష్ట్రంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయన్నారు., ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 117 ను రద్దు చేస్తామని, 3,4,5 తరగతుల విలీనాని వెనక్కి తీసుకుంటామని పాఠశాల విద్యను గాడిలో పెడతామని, ఉపాధ్యాయుల పనిభారాన్ని తగ్గిస్తామని స్పష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని, అయితే ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక రెండు నెలలు గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా జీవో నెంబర్ 117 ను రద్దు చేయకపోగా అదే జీవోతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం ఎంత వరకు సబబు అని, విద్యాశాఖ మంత్రి మరియు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయలేదని, సమస్యలు తెలుసుకునే ప్రయత్నమే చేయలేదని ఇది ఏ మాత్రం సరి కాదన్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి సిఎం చంద్రబాబు కృషి

## ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, సుజనా చౌదరి, ఎమ్మెల్సీ అనురాధ

**సచివాలయం. ఆగస్టు 7. ప్రభాతవార్త:** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. బుధవారం విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఎంఎల్‌ఏ గద్దె రామమోహన్ మాట్లాడుతూదేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగంపైనే ఆధారపడ రన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణలు చేపట్టి ప్రపంచ వాప్త గుర్తింపు తెచ్చారన్నారు. చేనేత కార్మికులు అంటే ఓ ప్రత్యేకత కలిగినవారన్నారు. కూటమి ప్రభుత్వ సారధ్యంలో రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు యావత్ భారతదేశానికి మార్గదర్శకంగా నిలవనున్నాయన్నారు. జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మరోక విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా చేనేతను, చేనేత కార్మికులను కాపాడుకోవాలని బాపూజీ ఎన్నో కార్యక్రమాలు తలపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో ఉద్యమాలు కూడా చేశారన్నారు. బ్రిటీష్ వారితో చేసే పోరాటంలోనూ చేనేత ప్రధాన భూమిక పోషించినట్లు మనం చదువుకున్నామన్నారు. నేత కార్మికుల సంక్షేమం కోసం మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు సీఎం కృషి చేయడం జరిగిందన్నారు. చేతి వృత్తులను నమ్ముకున్న వారి తలసరి ఆదాయాన్ని పెంచడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మరో శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ గత కొన్నేళ్లలో సరైన అసరా లేక అనేక మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. ముఖ్యంగా ధర్మవంలో ఈ పరిస్థితి చూశామన్నారు. చేనేత కార్మికులు పలు విధాలుగా దోపిడికి గురయ్యారన్నారు. అప్కోను బలోపేతం చేయడం, జనతా వస్త్రాలు ప్రారంభించడం లాంటి అనేక పథకాలు అమలు చేయడంతో పాటు నూలుకు సంబంధించి రాయితీ ఇవ్వడం, వందల కోట్ల రుణాలు మాఫీ చేయడం, నేత కార్మికులకు ప్రత్యేక పెన్షన్లు ఇవ్వడం, పావలా వడ్డీ రుణాలు ఇలా అనేక పథకాలు సీఎం చంద్రబాబు పాలనలోనే జరిగాయన్నారు. చేనేతలు ఎక్కువగా ఉన్న మంగళగిరిలో మంత్రి లోకేష్ అనేక మంచి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నేత కార్మికులకు భరోసా కల్పించారన్నారు.

# దేవస్థానం కార్ పార్కింగ్ టెండర్ రద్దు



ఆలయం వద్ద పార్కింగ్ చేసిన వాహనాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో టెండర్ల వ్యవస్థ ఇంకా కుదుటపడట లేదు. ఇందుకు నిదర్శనమే కార్‌పార్కింగ్ టెండర్ రద్దు.గత ప్రభుత్వంలో టెండర్ల వ్యవస్థ ప్రహసనంగా మారింది. అస్మదీయులకు కాంట్రాక్టులు కట్టబెట్టడానికి సంకోచించని నాయకుని దేవస్థానం అధికారులు దాసోహం అన్నారు. మొక్కుబడిగా టెండర్లు నిర్వహించి నాయకుడు చెప్పిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టి శివయ్య ఆదాయాలకు శఠగోపం పెట్టారు. ప్రస్తుతం ప్రభుత్వం మారింది.కానీ ఆలయంలో ఇంజనీరింగ్ విభాగం తీరుమాత్రం మారలేదు. రెండేళ్ళుగా మూడు సార్లు కార్‌పార్కింగ్‌కు టెండర్లు నిర్వహించిన ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించని వైనం. స్థానిక నాయకుల ప్రతిపాదనలకు దేవాదాయశాఖ అనుమతించటం లేదు. గత పాలనలో టెండర్లు నిర్వహించగా అస్మదీయ కాంట్రాక్టర్ రూ.97 లక్షలకు టెండర్ దాఖలు చేయగా దేవా దాయశాఖ తిరస్కరించింది. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి సంబంధించిన కార్‌పార్కింగ్‌కు సంబందించి ప్రత్యేక స్థలం లేదు. పట్టణంలోనికి ప్రవేశిస్తూనే పొన్నాలమ్మగుడి వద్ద దేవస్థానం సిబ్బంది పార్కింగ్ ఫీజులను వసూలు చేస్తున్నారు.8 నెలల నుంచి దేవస్థానం సిబ్బంది వసూలు చేస్తుంటే సుమారు రూ.1.5కోట్లు వచ్చింది. దీనిని బట్టి ఏడాదికి కనీసం రూ.2.5కోట్లు ఉంటుంది. ఇందులో జియస్‌టి,సియస్‌టిలు మినహాయించిన కనీసం రూ.1.75కోట్లు దేవస్థానంకు ఆదాయం వస్తుంది. అయితే ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే కనీసం రూ.1.5కోట్లు వస్తే తప్ప ఆమోదించేది లేదని గత పాలనలో దేవాదాయశాఖ స్పష్టం చేసింది.దాంతో దేవస్థానమే ఉద్యోగులను నియమించుకొని వసూళ్ళు చేస్తున్నారు.ఈ నేపద్యంలో గత నెలలో నిర్వహించిన టెండర్లలో రెండు టెండర్లు దాఖలయ్యాయి.దానిలో ఒక టెండర్ రూ.97లక్షలకు దాఖలు చేసారు.

# తిరుమల సమాచారం

## పురుశైవారితోటకు మలయప్ప



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరువాడిపురం సాత్తుమొరలో భాగంగా బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవిభూదేవులతో కలసి మలయప్పస్వామి ఆలయానికి సమీపంలోని పురుశైవారితోటకు వేంచేశారు. అక్కడ ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల నడుమ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించారు. అనంతరం తోటలో స్వామిఅమ్మవార్లు శఠారి, కర్పూర హారతులు అందుకుని తిరిగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ బాలసుబ్రమణ్యం, అర్చకులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు

### - భక్తులకు నిజాయితీతో సేవలు : టిటిడి నూతన సివిఎస్‌ఒ శ్రీధర్



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు నిజాయితీ,అంకితభావంతో సేవలందించేలా విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం విధులు నిర్వహిస్తుందని టిటిడి ముఖ్యనిఘాభద్రత అధికారి ఎస్. శ్రీధర్ తెలిపారు. పోలీసు విభాగంతో సమన్వయం చేసుకుని ఆలయ భద్రత, భక్తుల రక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటానన్నారు. సామాన్యభక్తులు దళారీల బారిన పడకుండా పారదర్శకంగా స్వామివారి సేవలు అందేలా, టిటిడి సేవలపై భక్తుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో ముఖ్యభద్రత నిఘా అధికారిగా స్వామిచెంత పనిచేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సివిఎస్‌ఒగా నియమితులైన ఎస్. శ్రీధర్ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆయనకు టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవి రామ్‌కుమార్, నందకిశోర్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్నారు.

సివిఎస్‌ఒగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం బహుకరించారు.

## ఆండాళ్ అమ్మవారికి సాత్తుమొర



**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ మాసం పురస్కరించుకుని తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఆండాళ్అమ్మవారికి తిరువాడిపురం ఆండాళ్ సాత్తుమొర జరిగింది. అమ్మవారిని పల్లకీలో ఆలయ మాఢవీధుల్లో ఊరేగించి అనంతరం సాత్తుమొర నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ప్రసాదం నివేదించిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, అర్చకులు పాల్గొన్నారు.

# జగన్ బొమ్మల పిచ్చితో రూ.700కోట్లు దుర్వినియోగం

## - సమాచార మంత్రి కొలసు పార్థసారథి



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత బ్రాండు ఇమేజ్ పెంచుకోవడానికి మాజీ సీఎం జగన్ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసారని ఏపీ సమాచార ,పౌరసంబంధాల శాఖా మంత్రి కొలసు పార్ధసారధి వ్యాఖ్యానించారు.ఎక్కడ పడితే అక్కడ,ఆఖరికి ఉండరాని చోట కుడా బొమ్మల పిచ్చితో జగన్ వ్యవహరించారన్నారు.తనను ప్రమోట్ చేసుకోవడానికి ల్యాండ్ సర్వే రాళ్ళపైన బొమ్మలు వేయించుకున్నారన్నారు. వీటి విలువ రూ.700కోట్లు అన్నారు.వీటిని తీసి పక్కపెడుతున్నామన్నారు. ప్రచారానికి పెట్టిన రూ.వేల కోట్లు పెడితే కొన్ని ప్రాజెక్టులు కట్టుకునే వాళ్ళం,మంచి రహదారులు నిర్మించుకునే వాళ్ళమన్నారు.సచివాలయం మీడియా ప్రచార ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు.మంత్రిమండలిలో జరిగిన అంశాలను వివరిస్తూ ఆయన గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజలను జగన్ భయపెట్టారన్నారు.

జగన్ బొమ్మతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు వెనక్కి తీసుకుంటా మన్నారు. మళ్ళీ కొత్తవి ఇస్తామన్నారు. భూముల సర్వేతో భూయాజ మానుల్లో ఆందోళన పెరిగి, గ్రామాల్లో వివాదాలకు దారి తీస్తాయన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు పలు పంక్షేమ పథకాలను అందించాలని నిర్ణయించామన్నారు.

ఈ రోజు చేనేత కార్మికుల దినోత్సవమన్నారు. వారందరికి తన శుభాకాంక్షలన్నారు.అందురు చేనేత వస్త్రాలను ధరించాలన్నారు.

## పాత బ్రాండ్లు తీసుకొచ్చేందుకు ప్రాధాన్యం:మంత్రి కొల్లు రవీంద్ర


**సచివాలయం,ఆగస్టు 07,ప్రభాతవార్త :** ప్రజల ప్రాణాలు హరిస్తున ్న కల్తీ మద్యం బ్రాండ్ల నుండి విముక్తి కలిగించేలా త్వరలోనే మెరుగైన పాలసీ తీసుకొచే ్చందుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సచివాలయంలో మద్యం తయారీ ఎంఎన్‌సి కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత నాటి పాలకులు మధ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకొని ప్రజల ప్రాణాలు హరించారు. సంక్షేమ పథకాలకు,మద్యం అమ్మకాలకు ముడివేసి ప్రజల ఆదాయాన్ని హరించారు. అమ్మకాలకు, కొనుగోళ్ళకు సంబంధమే లేకుండా వేలకోట్లు దోచుకున్నారన్నారు. దేశమంతా డిజిటల్ పేమెంట్ల వైపు వెళ్తుంటే ఏపిలో మాత్రం క్యాష్ అండ్ క్యారీ విధానంలో మద్యం అమ్మకాలతో వేలకోట్లు లూటీచేశారు.రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలను త్వరలోనే బయటపెడతాం.అక్టోబర్ 1నాటికి నూతన మద్యం పాలసీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తునా ్నం.

అందుకోసం మెరుగైన పాలసీల కోసం అధ్యాయనం చేస్తున్నాం,

నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంప్ర

# బాడంగి ఎయిర్‌ఫోర్స్‌కు పూర్వవైభవం వచ్చేనా?

## - రెండవ ప్రపంచయుద్ధంలో కీలక పాత్ర - కేంద్ర దృష్టికి తీసుకువచ్చిన కూటమి ప్రభుత్వం



**(బొబ్బిలి/ప్రభాతవార్త)** రెండవ ప్రపంచయుద్ధంలో కీలకంగా వ్యహరించి దేశభద్రతకు వెన్నుదన్నుగా నిలిచిన బాడంగి రాయల్ ఎయిర్‌ఫోర్స్ స్థావరం కనుమరుగైంది. రన్‌వే, శిథిలాలు మాత్రమే గత వైభవానికి చిహ్నంగా నిలిచాయి. విజయనగరం జిల్లా బొబ్బిలి నియోజకవర్గంలోని బాడంగి ఎయిర్‌ఫోర్స్ స్థావరం గురించి గత తరాలు చెబితేనే గాని దాని ప్రాముఖ్యత వెలికి రాని దీనస్థితిలో ఉంది. ప్రస్తుతం కేంద్ర ఏవియేషన్ మంత్రిగా ఉత్తరాంధ్రకు చెందిన కింజరపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు స్వీకరించడం, పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించడంతో ఈ స్థావరం తిరిగి ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. బొబ్బిలి నియోజకవర్గం రాజాం సాలూరు రహదారి మార్గంలో ఆకులకట్ట అనే గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరంలో బాడంగి ఉంది. మొదటి యుద్ధ సమయంలో బంగాళాఖాతం తీరం వెంబడి యుద్ధ విమానాలు సంచరిస్తూ ఉండేవి. భువనేశ్వర్, హైదరాబాద్ మినహా వేరే ప్రాంతాలు యుద్ధ విమానాలు దిగేందుకు అవకాశం ఉండేది కాదు. విశాఖపట్నం విమానాశ్రయం రక్షణ అవసరాల కోసం మాత్రమే ఉపయోగపడేది. ఈ సమయంలో శత్రు సైనికులకు తెలియకుండా కనీస ఆనవాళ్ల ఉనికి కనిపెట్టకుండా ఉండేలా తూర్పుతీరానికి సమీపంలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను నిర్మించేందుకు అనువైన ప్రాంతంగా అప్పటి బ్రిటీష్ పాలకులు నిర్ణయించారు. 1939–45 మధ్య కాలంలో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఐరోపా దేశాల్లో అగ్రరాజ్యాల కూటమి తరుపున జర్మనీ, ఇటలీ దేశాలు యుద్ధంలో భాగస్వామ్యం అయ్యాయి. అదే సమయంలో జపాన్ తూర్పు ఆసియా ఖండంపై దృష్టి సారించింది. అప్పటికే సింగపూర్ దాదాపుగా జపాన్ వశమైంది. అక్కడి నుంచి తూర్పు బంగాళాఖాతం తీరం వెంబడి బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా స్థావరాలపై దాడి చేయాలన్నది జపాన్ వ్యూహం పన్నింది. ఈస్ట్ ఇండియా కంపెనీని తమ చేతుల్లోకి తీసుకుంటే భారత్ తమ వశం అవుతుందని జపాన్ భావించింది. ఈ తరుణంలో జపాన్ నుంచి ముప్పు తప్పదని భావించిన ఆంగ్లేయులు పెద్ద సంఖ్యలో యుద్ధ విమానాలను మోహరింపచేశారు. యుద్ధ విమానాల కదలికను గుర్తించే అత్యాధునిక రాడార్ యంత్రాలను జపాన్ సమకూర్చుకుంది. ఈ తరుణంలో 1940లో బాడంగి వద్ద ఎయిర్ ఫీల్డ్‌ను నిర్మిస్తే జపాన్‌ను ఎదుర్కొవచ్చని భావించిన ఆంగ్లేయులు పరిసర ప్రాంతాలకు చెందిన 600 మంది కూలీలతో ఎయిర్ ఫీల్డ్ నిర్మాణం చేపట్టింది. బ్రిటన్‌కు చెందిన ఇంజనీర్ల పర్యవేక్షణలో ఏడు అంగుళాల మందంతో రెండు రన్‌వేలను కేవలం సంవత్సర కాల వ్యవధిలో నిర్మించారు. రెండవ ప్రపంచ యుద్ధం చివర్లో ఈ ఎయిర్ ఫీల్డ్ పూర్తి స్థాయిలో అద్భుత సేవలందించింది.

వార్త

> యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం ఇదే సాధారణంగా అందరి జీవితం.
>
> -డిస్రాలీ

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది వంటబట్టడం లేదు. రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పాలకపెద్దలు వ్యవహరిస్తున్నతీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మం కాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. కానీ అవినీతికి పాల్పడేవారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని పాలకపెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతోసహా అనేక మంది ముఖ్యమంత్రులు అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్ని రకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీ చేసినా దేశంలో అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది.ముఖ్యంగా ఉన్నత స్థాయిలో జరుగుతున్న అవినీతికి అడ్డులేకుండాపోతున్నది. ఆ స్థాయిలో అరికట్టేందుకు గతంలో కొన్ని ప్రయత్నాలు చేసినా నిలువరించలేకపోతున్నారు. కిందిస్థాయిలో అవినీతిని అరికట్టేముందు ఉన్నతస్థాయిలో ముఖ్యంగా రాజకీయాల్లో అవినీతిని నియంత్రించే ప్రయత్నం చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వెల్లడవుతున్నది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక ముఖ్యమంత్రి వ్యూహం ప్రకారం ఏకంగా ప్రత్యక్షంగా ఒక ప్రముఖ నాయకుడికే లంచం ఇచ్చి ఇంటికి పంపారు. అప్పట్లో అది పెద్ద సంచలనం అయింది. ఆ చర్యతో ఆ నాయకుడి రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడింది. గతంలో కొంత కాలం అధికారుల్లో నేతల్లో అవినీతి పట్ల కొంత భయాందోళనలు ఉన్నా అది క్రమేపీ సన్నగిల్లి గతంలో కంటే ప్రబలిపోయింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అదుపు తప్పిపోయిందేమోననిపిస్తున్నది. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందుతున్నది. దీంతో చేయరాని, చేయకూడని పనులకు కూడా ఒడిగడుతున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అంతకుముందున్న పాలకులపై అవినీతి ఆరోపణలు చేయడం, విచారణలు చేయించడం సర్వసాధారణమైపోయింది. వాటిలో కూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఇక ప్రభుత్వాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఉన్నతాధికారుల్లో కొందరు చేయివాటానికి అలవాటుపడుతున్నారు. సంక్షేమ పథకాల్లో కానీ, ఇటు ప్రాజెక్టుల నిర్మాణాల్లో కానీ ఇలా ఏ కార్యక్రమాలు తీసుకున్నా దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేతులు కలిపి ప్రజా సొమ్మును భోంచేస్తున్నారు. ఇంజినీరింగ్ కాంట్రాక్టుల్లో కింది నుంచి పైస్థాయి వరకు పర్సెంటేజీలను నిర్ణయించి వసూలు చేసుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే. అందుకే అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిస్తే అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే ఏదో ఒక రూపంలో అవినీతి ఉంటుంది. తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.లక్షలాది కోట్లరూపాయల ప్రజాసొమ్మును గుమ్మరిస్తున్నారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, ఒకటేమిటి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా అవినీతిని నియంత్రించకపోతే లక్ష్యాలను సాధించలేరనేది అందరికీ తెలిసిందే. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇందుకోసం అవినీతి నిరోధకశాఖలో రాష్ట్రాల వారీగా కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేశారు, చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయాలకు మించిన ఆస్తులు కూడబెట్టినందుకు అరెస్టు చేసి జైళ్లకు పంపారు. కానీ అవినీతి మాత్రం తగ్గడం లేదు. ఊదురు గొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్టుగా ఎంతమంది అధికారులను నియమించినా, ఎంతమందిపై చర్యలు తీసుకున్నా అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. గతంలో ఉన్న జంకుభయం ఈ అవినీతి అధికారుల్లో రానురాను సన్నగిల్లుతున్నది. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు ఉన్నతాధికారులు, మరికొందరు రాజకీయ నేతల వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందనే విమర్శలు కొట్టివేయలేం. ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న కొందరు రాజకీయ నాయకులు అండదండలతో అవినీతి అధికారులు విజృంభిస్తున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. కొన్ని సందర్భాల్లో వారి రాజకీయ అధికార ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. దీనికితోడు ఎన్నో వ్యయప్రయాసలకులోనై ఎసిబి అధికారులు పట్టుకున్న కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. అందుకే రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభంకాదేమో.



> నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయసంగతమైన మార్గం అవుతుంది.
>
> తిరువళ్లువర్



> వాణిజ్యం రాజ్యమేలేచోట నైతికత దిగజారుతుంది. వ్యాపారంలో వేసే తొలి తప్పటడుగు ఏమిటంటే వ్యాపారంలో అడుగు పెట్టడమే.
>
> బెంజిమెన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### పాడుబడ్డ 'బంగ్లా'తో జాగ్రత్త!

భారత్ పొరుగుదేశం, మిత్రదేశం అయినా బంగ్లాదేశ్‌లో తీవ్రఅస్థిరత్వంనెలకొంది.కొన్నినెలలుగా పౌరుల ఆందోళనలు కొనసాగి, ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర రూపం దాల్చి, చివరకు ఆ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచిపారిపోయేంతగా గాడితప్పాయి. ప్రభుత్వం అధ్యక్షుడి కోరిక మేరకు సైన్యంపరిస్థితిని అదుపులోకి తెచ్చుకొని,తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు దిశగా వివిధ పక్షాలతో, విద్యార్థి నాయకులతో సంప్రదింపులుజరుపుతోంది.పొరుగుదేశం రాజకీయ పాలనా అస్థిరత్వంలో ఉండడం భారత్‌కుచేటు. మంచి స్నేహ సంబంధాల్ని కొనసాగించడానికి మనదేశం చాలా జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంది.ఎందుకంటే ఇప్పుడే గద్దెదిగిన షేక్ హసీనా ప్రభుత్వం మన దేశంతో మిత్రత్వం నెరపింది. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### జీవో 117ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 117వల్ల పాఠశాలవిద్య అన్నివిధాల నష్టపోయింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థులసంఖ్య తగ్గిపోయింది. అధిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. అనేక పాఠశాలలో విద్యార్థులు లేక మూతపడే స్థాయికి చేరుకొంటున్నాయి. ఈ జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని దాదాపు అన్నిఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్‌చేస్తున్నాయి.ప్రస్తుత కూటమిప్రభుత్వ ప్రతినిధులు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెం బర్ 117ను రద్దుచేస్తామని, ఉపాధ్యాయుల పనిఒత్తిడి తగ్గిస్తామన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక జీవో నెంబర్ 117ను రద్దు చేయకపోగా అదే జీఓతో టీచర్ల పని సర్దుబాటు చేయడానికి పూనుకోవడం సమంజసం కాదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### కాళ్లరిగేలా తిరిగినా ఫలితం శూన్యం

ప్రజాపాలనల దరఖాస్తుల డేటా ఎంట్రీలో చాలా వరకు లోపాలు దొర్లాయి.ప్రధానంగా డేటాఎంట్రీమండల ప్రజా పరిషత్‌లో ఎంపిడిఓఆఫీస్‌లో తప్పుల తడకలుగా ఎంట్రీని డిపిఓకు ఫిర్యాదు చేసిన క్లర్క్‌పై చర్యలు లేవు. దీంతో అర్హులైన బీద ప్రజలు అనేక మందికి ప్రభుత్వ పథకాలు, అందకుం డాపోయాయి. వాటికి పరిష్కారం చూపాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్‌జిల్లా

### వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

మానవ అవసరాల కోసం నగరాలు,పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో మానవ అవసరాలకు తగినంత నీరు లభించడం లేదు. దీంతో నీటి సమస్య కూడా తీవ్ర రూపం దాల్చుతోంది. దేశరాజధాని ఢిల్లీ,బెంగళూరు వంటి నగరాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. ఆ నగరాల్లో ప్రజల నీటి కష్టాలు వర్ణింపశక్యంకాదు. వాతావరణ మార్పుల వల్ల వర్షాలు పడకపోవడం,భూగర్భజలాలు ఇంకిపోవడం, నీటిని సంరక్షించుకునే ప్రయత్నాలు చేయకపోవడం, నీటిని వృధా చేయడం తదితర కారణాలవల్ల జల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భజలాల నిల్వ పెరిగేలా చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. చెరువులు, కుంటలలో నిల్వ చేసిన నీటిలో చాలాభాగం ఆవిరిరూపంలో వృధా అవుతుంది. నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల వినియోగం రోజురోజుకు పెరిగిపోతోంది. వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వంచేతులెత్తేసిందని చెప్పవచ్చును.ఎక్కడా నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడం లేదు. ప్రభుత్వం చేసినచట్టం కాగితాలకే పరిమితమైపోయిందని కూడా చెప్పవచ్చును.అప్పుడప్పుడు చట్టాన్ని గుర్తు చేస్తూ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు నామ్కేవాస్తేగా తోపుడు బండ్లపై పూలు, పండ్లు, మిఠాయి,చిల్లర అంగళ్లలాంటి చిన్నచిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉన్నారు. వీటిలో కూడా అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుంది. ఉత్పత్తి పరిశ్రమలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు.

-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష, రాయచోటి

### సమస్యలు తీర్చండి

ఆధునిక సమాజంలో ఓపెన్ డిఫికేషన్ సిగ్గుచేటైన విషయం. పాఠశాలలకు టాయిలెట్స్ వాష్రూమ్స్ కట్టించి, మంచినీటి సౌకర్యం కల్పించి, ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టింది గత ప్రభుత్వం. వీటి నిర్వహణ బాధ్యతను ఉపాధ్యాయి ఉపాధ్యాయులమీద ఉండేది.ఇప్పటి కూటమి ప్రభుత్వంలో ఉన్న విద్యాశాఖ మంత్రి ఫొటోలు తీసి అప్లోడ్ చేసే బాధ్యత నుంచి ఉపాధ్యాయి ఉపాధ్యాయులను తప్పించారు.ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలు తీర్చుతామన్నారు. ఈ సమస్యలన్నింటిని తీర్చాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలు తగ్గించే బడ్జెట్ అవసరం

***యూనియన్ టాక్స్ వనరులను రాష్ట్రాల మధ్య అంతరం లేకుండా ఎవరికీ అన్యాయం జరగకుండా ఏ బేసిస్‌ను ఆధారం చేసుకొని పెంచాలన్నది ప్రతి బడ్జెట్ సమర్పణలోనూ ముఖ్యఅంశంగానే పరిణమిస్తున్నది. ఎక్కువ టాక్స్ సొమ్మును కేంద్రానికి ఇచ్చే రాష్ట్రాలకు ఎక్కువ షేర్‌ను ఇవ్వాలా? లేక సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఉండే రీతిలో పంచాల్నా? అన్నదే! 16వ ఫైనాన్స్‌కమిషన్ ఈముఖ్యమైన అంశంలో సరైన పరిష్కారం దిశగా నిర్మాణాత్మక, పారదర్శక మార్గాన్ని సూచిస్తుందని ఆర్థికనిపుణులు ఆశావాహదృక్పథంతో ఎదురుచూస్తున్నారు. అయితే కేవలం ఒకేరకమైన పంచేసూత్రాన్ని అన్నిరాష్ట్రాలకు వర్తించడంకుదరదు. రాష్ట్రాల అవసరాల మేర ఇబ్బందుల మేర అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి పథంలో తీసుకొనివెళ్లాలనే ఏకైక లక్ష్యంతో గ్రాంట్స్‌ను న్యాయపరంగా పంచినప్పుడే ఫెడరలిజమ్ మూలసూత్రానికి అర్థమూ, ప్రయోజనమూ చేకూర్చినట్లు అవుతుంది.***



రావులపాటి సీతారాంరావు

బడ్జెట్‌ను ఏవిధంగా బాలెన్స్ చేయాలో ప్రతి గృహిణికి తెలుసు.ఆదాయం ఎంత? ఖర్చు ఎంత? ఏమైనా మిగులుతున్నదా, అప్పులు చేసి ఇల్లు గడపాల్నా అన్నదే ప్రతి కుటుంబ ఆర్థిక స్థితిగతులను చక్కదిద్దే గృహిణి ప్రతినెలా చేసే పని. అదే జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో బడ్జెట్ వ్యవహారం హంగామాతో కూడుకున్నది. ప్రభుత్వాలూ, ప్రతి పక్షాలూ, బడ్జెట్ లెజిస్లేచర్‌లో ప్రవేశపెట్టిన తర్వాత చేసే విశ్లేషణలూ అధ్యయనాలూ ఇంతా అంతా కాదు. అసలు కిటుకు తెలియనివారికి బడ్జెట్ ఒక బ్రహ్మపదార్థం. నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత అటు మీడియా ఇటు ఆర్థిక నిపుణులు దేశంలో చర్చోపచర్చలతో తలలు వేడెక్కించుకుంటున్నారు. నిజానికి రచ్చబండ దగ్గర గ్రామస్తులు పంట కాలంలో పండిన ధాన్యం హెచ్చుతగ్గులు, పెరిగిన లేదా ఆదాయం తరిగినదా అని లెక్కలు చూసుకోవటం సులభంగా అర్థం అవుతాయి కానీ జాతీయ స్థాయిలో బడ్జెట్ లెక్కలు మహామహులకు కూడా అంతుపట్టడం కష్టం అని సామాన్యులు అనుకోవటాన్ని తప్పుపట్టాల్సిన అవసరం లేనే లేదు. బడ్జెట్ ఈ మధ్య ఆర్థిక మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత ప్రతిపక్ష ముఖ్యమంత్రులు చివరకు నీతి ఆయోగ్ సమావేశాన్ని కూడా నాన్-ఎన్‌డియే రాష్ట్రాలను బడ్జెట్ ఎలకేషన్స్ విషయంలో ఎన్‌డియే ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని బహిష్కరించాయి కూడా! ఆర్థిక విధానాలు సరళీకృతం అయిన తర్వాత, బడ్జెట్ రాష్ట్రాల వారీ పెంపకాల ప్రాధాన్యత తగ్గుమొహం పట్టింది. పబ్లిక్ సెక్టర్, ప్రైవేట్ సెక్టర్లను విడిగా ఆర్థిక నిపుణులు దాదాపు చూడడం తగ్గించారు. ఆర్థిక సరళీకృత విధానాలు (ఎకనామిక్ లిబరలైజేషన్)రంగంలో ప్రవేశించిన తర్వాతఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్,నాన్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ ప్రాముఖ్యత రాష్ట్రాలకు కేంద్రం బడ్జెట్‌లో చేసే పంపకాల్లో పెరిగింది. టాక్స్‌ల ద్వారా కేంద్రానికి రాష్ట్రాల ద్వారా వచ్చే డబ్బులు కేంద్రం విచక్షణాధికార నిర్ణయాల ప్రకారం రాష్ట్రాలకు సమకూర్చిన అప్పులమీద వచ్చే వడ్డీ ఆదాయంప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయి. డిస్క్రిషనరీ గ్రాంట్స్‌లో ఏ లెక్క ప్రకారం రాష్ట్రాలకు ఇచ్చేది ఎంత మోతాదులో ఇచ్చేది, విధాన నిర్ణయాలు లేకపోవడం వల్ల కేంద్రం కొన్ని రాష్ట్రాలకు మరింత సహాయ పడే విధానం విమర్శల పాలవుతున్నది.ఈ పదేళ్లలో కొన్ని సెలెక్టడ్ రాష్ట్రాలకు మాత్రమే కేంద్రం ప్యాకేజీలు ఇచ్చినట్లుగా ప్రకటనలు ఉన్నాయి. ఎందుకు కేవలం ఈ రాష్ట్రాలకు మాత్రమే పాక్యేజీ రూపంలో ఆర్థిక సహకారం ఇవ్వడం జరిగిందనే విషయాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే కారణాలు అవగతం కావటం లేదు. కేవలం రాజకీయ నిర్ణయంగానే ఈ వెసులుబాటు జరిగిందని అనుకోకతప్పదు. పదేళ్లకు ముందున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల విషయాలలో కొన్ని రాష్ట్రాలకు మాత్రమే ఆర్థిక వెసులుబాటు అం



దించిన స్థితిలేదు. 42 శాతం రాష్ట్రాలకు ఆర్థిక షేరు పెంచడం నీతి అయోగ్‌ను ఎన్.డి.ఏ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ బదులుగా తీసుకొని వచ్చినతర్వాతనే జరిగింది. రాష్ట్రాలు డబ్బు ఒకేసారి పెద్దమొత్తంలో లభ్యపడటం వలన స్పష్టమైన ప్రణాళికలతో అవసరాలకు వినియోగించుకోవచ్చన్న వెసులుబాటు ఈవిధంగా కేంద్రం కల్పించినట్లయింది. ప్లానింగ్ కమిషన్ కానిస్టిట్యూషనల్ బాడీ కాకుండానే వ్యవహరించింది. అని ఇంతకు పూర్వం కూడా విమర్శలుండేవి. అంతమాత్రాన ప్లానింగ్ కమిషన్ అప్పట్లో చేసిన మంచి పనులు కాదనలేము. పబ్లిక్ ఇన్వెస్టిమెంట్ ద్వారా రాష్ట్రాలలోని అసమానతలను తొలగించడమే కాకుండా కేంద్రం రాష్ట్రాల మధ్య ఆర్థికవిషయాలలో వారధిగా ఉపయోగపడింది. ఏవైనా వ్యవహారాలు, ఆర్థిక సందేహాలు తలెత్తుతే రాష్ట్రాలు నివృత్తి చేసుకోవడానికి ప్లానింగ్ కమిషన్ ఒక 'ఫోరమ్'గా ఉపయోగపడింది. నీతి అయోగ్ రోల్ ఆవిధంగా లేదు.అప్పుడున్న నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌ను కూడా ఎన్.డి.ఏ ప్రభుత్వం తొలగించింది. నీతి అయోగ్ కేవలం సమాలోచనల వ్యవస్థగానే రూపుదిద్దుకున్నది. స్పష్టమైన అధికారాలు నీతి అయోగ్ విషయంలో ఎన్.డి.ఏ ప్రభుత్వం నిర్వచించలేదు. కొందరు ఆర్థిక నిపుణులు కొత్తగా విశ్వసనీయమైన సంస్థను నీతి అయోగ్ స్థానంలో కేంద్రప్రభుత్వం ఏర్పరచాలని కోరుతున్నారు. రాజకీయంగా ప్రభావితం కాకుండా రాష్ట్రాలూ,కేంద్రం మధ్య ఆర్థిక విభేదాలను సరిదిద్దటమేకాకుండా పారదర్శకంగా ట్రాన్‌పరెంట్‌గా సమస్యలను పరిష్కరించే సంస్థ ఉండాలని కొందరు అభిలషిస్తున్నారు. అన్నింటికంటే మించి రాష్ట్రాలకు ట్రాన్‌స్‌ఫర్ చేసే డబ్బుల షేర్ విషయంలో (ఫైనాన్స్ కమిషన్ సూచించనవికాకుండా) విచక్షణాధికారం లేని రూల్స్‌ప్రకారం నిర్ణయాలు జరగాలని కోరుతున్నారు. మేజర్‌పన్నుల కలెక్షన్స్ కొన్ని ప్రముఖ బిజినెస్ ప్రాంతాలలోనే జరుగుతాయి. కలెక్షన్స్‌ఆధారంచేసుకొని టాక్స్‌ల ద్వారా వచ్చే డబ్బును పంచడం జరుగుతే కొన్ని రాష్ట్రాలు అసమానతలకు గురిఅవక తప్పదు. పర్‌కాపిటా ఇన్‌కమ్‌ను ఆధారం చేసుకొని పన్నుల డబ్బును రాష్ట్రాలకు పంచినా వనరుల పంపకంలో పెద్దఎత్తున అసమానతలు చోటు చేసుకుంటాయి.రాష్ట్రాలలో అవసరాలు భిన్నంగా ఉంటాయి.అందుకే టాక్స్‌ల రూపంలో వచ్చే డబ్బును రాష్ట్రాల మధ్య, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పంచటం కేంద్రానికి బృహత్కరమైన సమస్యగానే ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు తలెత్తుతున్నది. యూనియన్ టాక్స్ వనరులను రాష్ట్రాల మధ్య అంతరం లేకుండా ఎవరికీఅన్యాయం జరగకుండా ఏ బేసిస్‌ను ఆధారం చేసుకొని పెంచాలన్నది ప్రతి బడ్జెట్ సమర్పణలోనూ ముఖ్యఅంశంగానే పరిణమిస్తున్నది. ఎక్కువ టాక్స్ సొమ్మును కేంద్రానికి ఇచ్చే రాష్ట్రాలకు ఎక్కువ షేర్‌ను ఇవ్వాలా? లేక సరిసమానంగా అన్ని రాష్ట్రాలకు ఉండే రీతిలో పంచాల్నా? అన్నదే! 16వ ఫైనాన్స్‌కమిషన్ ఈముఖ్యమైన అంశంలో సరైన పరిష్కారం దిశగా నిర్మాణాత్మక, పారదర్శక మార్గాన్ని సూచిస్తుందని ఆర్థికనిపుణులు ఆశావాహదృక్పథంతో ఎదురుచూస్తున్నారు.అయితే కేవలం ఒకేరకమైన పంచేసూత్రాన్ని అన్నిరాష్ట్రాలకు వర్తించడంకుదరదు. రాష్ట్రాల అవసరాల మేరఇబ్బందుల మేర అన్నిరాష్ట్రాలను సమానంగా అభివృద్ధి పథంలో తీసుకొనివెళ్లాలనే ఏకైక లక్ష్యంతో గ్రాంట్స్‌ను న్యాయపరంగా పంచినప్పుడే ఫెడరలిజమ్ మూలసూత్రానికి అర్థమూ, ప్రయోజనమూ చేకూర్చినట్లు అవుతుంది. గృహంలో ఇల్లాలు సమదృష్టితో అందరిపిల్లలకూ ఆర్థిక అవసరాలు తీర్చటమే కాకుండా వారిఅభివృద్ధికి తెలియకుండానే ఆర్థిక ప్రణాళికను అమలు చేస్తుందో అదేవిధంగా కేంద్రం అమలుచేయాలి. అప్పుడే 2047లో ముందువరసలో మనదేశం ఉంటుంది. •

# అస్థిరతకు, సంక్షోభానికి భారత్ దూరం

కనుమ ఎల్లారెడ్డి

భారత్ ప్రపంచంలోనే ఓ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రతిదీ క్రమశిక్షణ, నిబద్ధతతో జరుగుతాయి.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలే దానికి ఉదాహరణ. ఒక స్వయం ప్రతిపత్తి ఉన్న ఎన్నికల సంఘం భారత్‌లో జరిగే ఎన్నికలను పర్యవేక్షిస్తుంది.ఆసియా ఖండం చాలా పెద్దతి. అది తూర్పు ఆసియా,ఆగ్నేయ, దక్షిణ, నైరుతి,యూరేషియా అని ఉంది. దక్షిణ ఆసియాలో మొత్తం ఏడు దేశాలు. వాటిలో భారత్ పెద్దది. మొత్తం ఆసియా ఖండంలో చైనా పెద్దదేశం. దక్షిణ ఆసియా వైపు చూస్తే మన పొరుగున ఉన్న పాక్,శ్రీలంక దేశాలలో రాజకీయ అస్థిరత, సంక్షోభం ఇటీవల చూశాం, చూస్తున్నాం. ఆయా దేశాలలో నిలకడలేని తనం గోచరిస్తుంది. పాలకులు పరిపాలన సామర్థ్యం లేనివారు అనిపిస్తోంది. ఇది క్రమంగా నేపాల్‌కు కూడా పాకింది. అక్కడ రాజకీయ సంక్షోభం వెలుగు చూసింది. ప్రపంచ దేశాలలో ఏదో ఒక చోట రాజకీయ పోకడలు కానవస్తున్నాయి. భారత్‌లో ఎన్నడూ అటువంటి నేపథ్యంలేదు. ప్రభుత్వాలు కూలిపోవడం, పాలకుల నివాసాలను నిర్బంధం చేయడం, దౌర్జన్యంగా జొరబడటం, పాలకులు పలయానం చేయడం ఎప్పుడూ జరగలేదు. ఏ సమస్యకైన చర్చలే పరిష్కారం. మాటలలో చిత్తశుద్ధి, సౌమ్యం అవసరం. అది సదరు దేశాలకు లేదు. ఇటీవల తాజాగా పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో తీవ్రఅస్థిరత్వం ఏర్పడింది. ఆదేశ మాజీ ప్రధాని హసీనా భారత్‌కు అత్యంత ఆప్తురాలు. హసీనా స్వయంకృతమే ఆమె మెడకు చుట్టుకుంది. స్వాతంత్ర్యసమర యోధుల కుటుంబాలలోని వారసులకు ఇచ్చే రిజర్వేషన్‌లో అక్రమాలు జరిగాయని, హసీనా పార్టీ వారే లబ్ధిపొందారు అని బంగ్లా ప్రజలు పెద్దఎత్తున నిరసన తెలియచేశారు.అది ప్రళయ జ్వాలగా మారి, విధ్వంసంగా రూపాంతరం చెందింది. ప్రజలు ఓ కెరటంలా హసీనా నివాస భవనంలోకి ప్రవేశించి నానా యాగి చేశారు. వారి ధాటికి తట్టుకోలేక హసీనా దేశం విడిచి, భారత్ చేరుకున్నారు. చేరుకున్నారు అని అనడం కంటే బంగ్లా ప్రజల మాటలలో పారిపోయింది అనడం సబబేమో. ప్రస్తుత బంగ్లాదేశ్ పరిస్థితులు అన్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. హసీనా భారత్‌కే రావడం అంటే తలదాచుకోవడానికే దేశంలో కూడా ఆమెకు ప్రవేశం కష్టం. భారత్ అందరిని, అన్ని దేశాలను సమంగా చూస్తుంది. శరణార్థులకు భారత్ స్వర్గధామం. తలదాచుకోవడానికి వచ్చిన ఎవరిని భారత్ తిరస్కరించదు. వారికి ఆశ్రయం కల్పిస్తుంది.అయితే బంగ్లాలో జరిగిన రాజకీయ అస్థిరతలో భారత్ హస్తం లేనే లేదు అనేది నగ్నసత్యం. బంగ్లాలో రాజకీయ కారణాలుంటే, పాక్‌లో కరవు ఏర్పడింది. డబ్బు సహాయం కోసం భారత్‌ను అది అడగలేదు. భారత్ అభివృద్ధి పథంలో వెళుతుంటే మనం కరవుబారిన పడ్డామని ఆ దేశనాయకులు భావిస్తున్నారు. భారత్ మాత్రం మానవతాదృక్పథంతో వ్యవహరిస్తుంది. ఎన్నో దేశాలు భారత్ నుంచి లబ్ధిపొందాయి.కరోనా సమయంలో భారత్ చేసిన సహాయమెవరూ మరువరు. భూటాన్ దేశానికి సొంత నిధులతో అక్కడ వైద్యశాలను కట్టించింది. విశ్వంలో ఎక్కడ అస్థిరత, సంక్షోభం ఏర్పడినా భారత్‌లో అటువంటి పరిస్థితి ఉండదు, రాదు. ఎందుకంటే భారత్‌లో మంచిపాలనా సామర్థ్యం కలిగిన నాయకులున్నారు. దేశ సంక్షేమం, పౌరుల భద్రత ముఖ్యమనే దిశలో భారత్ సాగుతుంది. అదే దేశానికి పెద్ద ఆస్తి. •

# బడి భద్రత, బాలలకు భరోసా సాధ్యమేనా?



మల్లాడి శ్రీనగేష్

బడి అంటే నిండా పిల్లలతోనిండి కళకళలాడుతూ సంబరంగా ఉంటుంది.చదువుతోబాటు స్నేహితుల మధ్య ఓ ఆహ్లాదకర వాతావరణంలోఆడుతూ పాడుతూ ప్రపంచాన్నే మరచిపోయి ప్రగతి బాటలో వడివడిగా అడుగులు వేస్తూ బంగారు భవిష్యత్తును అందుకోవడానికి గురువులసమక్షంలో గురుతర బాధ్యతతో అక్షరాల సమూహంలా ఒకరికొకరు సంతోషాల సంబరాలతో పాఠశాలలోమధురమైన బాల్యాన్ని గడపడం ఇప్పటి పెద్దలకు పిల్లలకు నిత్యం నెమరువేసుకొనే నిజమైన స్వేచ్ఛా సామ్రాజ్యం. స్నేహితులంటే ప్రాణం, గురువులంటే భయం, భక్తి, తల్లిదండ్రులకన్నాతనతోటి స్నేహితులే మిక్కిలి ఎక్కువ అనుకొని తమ కష్టాలను, ఇష్టాలను పంచుకొని తమ వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసుకొనే ప్రాంగణం బడి. బడి భద్రంగా ఉంటేనే బాల్యం మరింత భరోసాగా ముందుకు సాగుతుంది. ఒకప్పటి పాఠశాలలు ఊరు చివరఉన్నా ఆ ఊరు ప్రజలంతా తమ బడిని గుడి కన్నా పదిలంగా కాపాడుకుంటూ ఒక సామాజిక బాధ్యత అనే కంచెతో ఎటువంటి స్వార్థచింతన లేకుండా కాపాడుకొనేవారు.అప్పట్లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలే ప్రధానం. అందరినీ అక్షరాస్యతతో తీర్చిదిద్దే ఒకే ఒక్క సామాజిక చైతన్య కేంద్రం బడి. అందుకే బడి అంటే భావి భారత నిర్మాణానికి పునాది అని, భావి పౌరులను తీర్చిదిద్దే ఒక దివ్యమైన కేంద్రమని అందరూ భావించి సేవించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలతో ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు మనుగడలోకి వచ్చాయి. అయితే ఈ మార్పు విలువలతో కూడిన చదువుకన్నా ఉపాధిసాధించే కేంద్రాలుగా వాణిజ్యధోరణిలో వ్యాప్తి చెందుతున్నాయి. ఈ పరిణామ క్రమంలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు విద్య, విలువలు, జీవన నైపుణ్యాలు, సాంప్రదాయాల వంటి అదనపు సిలబస్‌తో పాఠ్యాంశాలనురూపొందించి నిర్వహిస్తున్నప్పటికీ బయట ఉన్న ప్రపంచం, పోటీ, వాణిజ్యం, మార్కెట్, డిమాండ్, విలువల కన్నా విలువైన ఉద్యోగం లేదా ఉపాధి వైపుపరుగెత్తడం వాస్తవానికి అందరికీ తల్లిదండ్రులకు, పాఠశాల యాజమాన్యాలకు ఓపెద్ద పరీక్ష. ఈ క్రమంలో ఎన్నో తప్పిదాలు జరుగుతున్నాయి. పిల్లల రక్షణ, భద్రత, విలువల పట్ల అవగాహన, జీవన నైపుణ్యాల సాధన, అభిప్రాయ వ్యక్తీకరణ, భాగస్వామ్యం తనకు తాను తన భవిష్యత్తు నిర్ధారించుకునే వెసులుబాటు ఇవన్నీ కొరవడ్డాయి. పోటీ ప్రపంచానికి సంసిద్ధత తప్పితే విద్యార్థి ఇష్టాలకు, తాను ఎంచుకొన్నమార్గానికి, చదవదలచిన కోర్సు వంటి విషయాలు కనుమరుగైపోతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలభద్రత అనే విషయం అంత ముఖ్యమైన అంశంగా చాలా మంది భావించినప్పటికీ బాలల భవిష్యత్తరాల పౌరులుగా మలచబడేది పాఠశాలలోనే కనుక ప్రతి బడిభద్రతా అంశాలతో ముడిపడి ఉండాలి. అంతేకాదు పాఠశాల భద్రత పట్ల విజ్ఞానమే కాదు నైపుణ్యాలను కూడా ఆకళింపచేసుకొనేలా విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనా, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలపైనా ఆధారపడి ఉంది. భద్రత లేదా జీవన నైపుణ్యాల నేర్పరితనాన్ని చిన్నప్రాయం నుండి అనగా కనీసం 3వ తరగతి నుండి ప్రారంభం కావాలి. ఎందుకనగా మునుపటి పరిస్థితులను పోల్చుకుంటే పాఠ



శాల భద్రత ప్రస్తుత కాలంలో చాలా ప్రధానంగా చూడాలి. ఎందుకంటే పిల్లలు బడిలో, బడి బయట ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, రక్షణ సంబంధం అంశమైతే ఎవరిని సంప్రదించాలి అనే విషయాలు, వాటి సమాచారం చాలా ముఖ్యం. అయితే పాఠశాల భద్రతను హోమ్ టు స్కూల్, స్కూల్ టు హోమ్ అనే దృక్కోణంలో భద్రతను పరిశీలించాలి. పిల్లలు ఇంటి నుండి బయల్దేరినప్పటి నుండి బడికి చేరేవరకు, తిరిగి ఇంటికి చేరేవరకు భద్రతను పర్యవేక్షించడం అందరి బాధ్యతగా అనగా పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ,పోలీసు, ఆరోగ్యశాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ, రవాణాశాఖ, ఆర్.టి.ఓ వంటి పలు శాఖలు కలసికట్టుగా పిల్లల భద్రత, రక్షణ విషయాల్లో పటిష్టమైన ప్రణాళికల ద్వారా పగడ్బందీ ఏర్పాటుచేయడం తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ జాతీయ విపత్తుల నిర్వహణ యాజమాన్య సంస్థ2016లో విడుదలచేసిన మార్గదర్శకాల ప్రకారం పాఠశాల, విద్యార్థుల భద్రత అనేది ఇంటి నుండి బడికి, బడి నుండి ఇంటికి అనే దృక్కోణంలో చూడాలి అని తదనుగుణమైన సూచనలు చేశారు. దీనిని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి అమలుకు తగిన యంత్రాంగాలను ఏర్పరచడం తదనుగుణమైన ఉత్తర్వులను జారీ చేసింది.దీనికి ప్రధాన కారణాలు అనేకం. గతంలో జరిగిన ప్రమాదాలు, పెద్ద సంఖ్యలో పిల్లలు ప్రాణాలు కోల్పోవడం వంటి పరిస్థితులు. 2001లో గుజరాత్ భూకంపంవల్ల కుచ్ జిల్లాలో 400 మంది పిల్లలు రిపబ్లిక్ డే ర్యాలీ సందర్భంగా ప్రాణాలు కోల్పోవడం, 2004లో కుంభకోణంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ద్వారా 84 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. 2017లో ఉత్తరాదిలో వచ్చిన వరదలవలన 18వేల పాఠశాలలు ముప్పునకు గురయ్యాయి.2017లో ర్యాన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఒక విద్యార్థి మర్డర్‌కారణంగా మరణించడం వంటి విపత్కర పరిస్థితులు పాఠశాల భద్రత చాలా ప్రధానమైనదిగా పరిగణించడమే కాక తగిన ప్రణాళికలను చేయడమే కాక ఆయా రాష్ట్రాలు వివిధ భద్రతా కార్యక్రమాల పట్ల నిమగ్నమయ్యారు. పాఠశాల ప్రధాన లక్ష్యం ప్రాణనష్టం లేకుండా చూడడం, పిల్లల పాఠశాల దినాలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం తద్వారా పాఠశాలలు విపత్తులు అనగావరదలు వంటి పరిస్థితుల్లో కూడా పిల్లల చదువుకు ఆటంకం, వివిధ విపత్తులవల్ల భయభ్రాంతులై మానసిక ఆందోళనలకు గురయ్యే పిల్లలకు కౌన్సిలింగ్ ద్వారా మానసికస్థైర్యాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్యం వంటి విషయాలపై పాఠశాలలు, స్థానిక సంస్థలు,సమాజం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవశ్యకతను కూడా కేంద్రవిపత్తుల నిర్వహణ, యాజమాన్య సంస్థ వక్కాణించింది. విపత్తులలో పిల్లల ప్రాధాన్యతతో నష్టాన్ని తగ్గించేందుకు 'చైల్డ్ సెంట్రిక్ డిసాస్టర్ రిస్క్ రిడక్షన్' పేరిట ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పరచి దేశవ్యాప్తంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు, కీలకస్వచ్ఛంద సంస్థల కార్యకర్తలకు పాఠశాల భద్రతలో తీసుకోవాల్సిన కీలక అంశాలతోపాటు విపత్తులు సంభవించకముందు,సంభవించినప్పుడు బాలలను ఎలా రక్షించాలి అనే అంశాలతోపాటు బాలలులేదా సమాజం విపత్తులను ఎదుర్కొనే సామర్థ్యాలను సంసిద్ధతను ప్రత్యేకంగా పొందుపరిచింది. ప్రస్తుతం పిల్లలు సాధారణంగా పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత వలన ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకొని నివారణోపాయాలు తీసుకోవాల్సిన చర్యలను శిక్షణల ద్వారా ఆయా శాఖాధికారులకు సమాచారాన్ని తగిన నైపుణ్యాలను జాతీయ విపత్తునిర్వహణ యాజమాన్యసంస్థ, బాల్‌రక్షా భారత్‌గా పిలవబడే సేవ్ ది చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా వివిధ శాఖాధికారులను చేపట్టాల్సిన కార్యక్రమాల పట్ల సమాయత్తపరుస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్ధరించేలా ప్రణాళికలు, నిధులు ఏర్పాటు, పిల్లలకు సురక్షిత తాగునీరు సరఫరా,పారిశుధ్య నిర్వహణలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఏర్పాటు,ఆటలకు అనుకూలంగా క్రీడా రంగాన్ని ప్రోత్సహించడం, పిల్లలకు రక్షణ కవచంగా ప్రహరీ గోడ ద్వారా ఒక ప్రత్యేక వాతావరణాన్ని కల్పించాలి. పాఠశాల భద్రత ప్రభుత్వానిదేకాదు అందరూ కలిసికట్టుగా కృషి చేసినప్పుడే బాలలకు భద్రత, భరోసా ఏర్పడుతుంది. •

# కొనసాగుతున్న 'కోటా' మంటలు



## మొత్తం 440 మంది మృతి...వేలాది ఇళ్లు ధ్వంసం

## హిందూ వాణిజ్యసంస్థలు, దేవాలయాలపై దాడులు

## ప్రభుత్వ మార్పిడి తరుణంలో పెచ్చుమీరిన ఆందోళనలు

**ఢాకా, ఆగస్టు 7:** బంగ్లాదేశ్‌లో నెలకొన్న రిజర్వేషన్ కోటా మంటలు ఇప్పటికీ చల్లారలేదు. కోటా రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదించినా ప్రధాని షేక్ హసీనా రాజీనామాచేయాలని, ఆప్రభుత్వాన్ని రద్దుచేయాలన్న ఏకైక డిమాండ్‌తో సాగిన ఈనిరసనలు పలు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసాయి. బంగ్లా ప్రధాని నివాసాన్ని సైతం ఛిద్రంచేసాయి. అలాగే పలు హిందువుల ఆస్తులు, హిందుప్రముఖులు, దేవాలయాలపైనా దాడులు జరిగాయి. అవామీ లీగ్‌ప్రభుత్వానికి మద్దతున్న నాయకులను కూడా అదుపులోకి తీసుకుంటున్నారు. అలాగే మరి కొందరు అప్పటికే దేశాన్ని వీడి వెళ్లిపోగా హసీనా ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వారిని దేశం వీడకుండా వారిని ఎయిర్‌పోర్టులోనే అదుపులోకి తీసుకుంటున్నారు. సముద్ర మార్గంలో వెళ్లాలని భావించినా ఎక్కడికీ పోనీయకుండా గట్టిభద్రత ఏర్పాటుచేసారు. హిందూ మైనార్టీ వర్గాలే లక్ష్యంగా ఆందోళనకారులు రెచ్చిపోతున్నట్లు అక్కడ పరిస్థితులు వెల్లడి అవుతునానయి. అయితే కొన్ని ప్రాంతాల్లో హిందువులకు మద్దతుగా ప్రజలు బయటకి వచ్చారు. అలాగే దేవాలయాలను కూడా ముస్లింలు, హిందువులు కలిసి సమిష్టిగా భద్రత కల్పిస్తున్నట్లు తెలియవచ్చింది. బంగ్లాదేశ్‌లోని 17 కోట్ల జనాభాలో ఎనిమిదిశాతం వరకూ హిందువులున్నారు. ఎక్కువ మంది షేక్ హసీనా ఆవామి లీగ్‌నే బలపరుస్తూ వచ్చారు. అందువల్లనే హసీనా భారత్‌లో పటిష్టమైన బంధం ఏర్పాటుచేసుకున్నారు. ప్రభుత్వం కూలిపోయి కొత్త పాలన యాత్రంగా ఛార్జితీసుకున్న తరుణంలో అల్లరిమూకలు మళ్లీ రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, జైళ్లు, అవామీ లీగ్ నాయకుల ఇళ్లు, హిందూ వ్యవస్థలనే టార్గెట్‌చేసుకుంటున్నారు. మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు బిఎన్‌పి నాయకుడు తారిక్ రహమాన్ ఇప్పటికే అల్లర్లకు కారణం కావద్దంటూ నిరసనకారులను శాంతిపచేసే ప్రయత్నాలుచేస్తున్నారు. కులం మతం ప్రాతిపదికన కాకుండా రాజకీయ రహితంగా బంగ్లాదేశీయులందరినీ రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎవ్వరిపైనా ప్రతీకారం ఉండకూడదని, ముస్లింలు, హిందూలు, క్రైస్తవులు, బౌద్ధులు, నాస్తికులు, ఆస్తికులు ఎవ్వరైనా సరే అందరినీ సమాన ప్రాతిపదికన పరిగణించాలని అందువల్లనే మనం ఈరోజు సర్వమత సమానత్వంతో కొనసాగుతున్నట్లు తెలిపారు. సుమారు 300కు పైగా హిందూమతస్తులకు చెందిన వ్యాపార సంస్థలు, ఇళ్లు టార్గెట్‌గా దాడులు జరిగాయి. 15 నుంచి 20 వరకూ హిందూ దేవాలయాలను ధ్వంసంచేసారని, 40మందికిపైగా తీవ్రగాయాల పాలయినట్లు హెచ్‌బిసియూనిటీ మండలి రాణాదాస్‌గుప్త అన్నారు. పలువురు జర్నలిస్టులు, కళాకారులను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసినట్లు తెలిపారు. 25 మంది జర్నలిస్టులను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. వారిలో ఎక్కువమంది ముస్లింలే కావడం గమనార్హం.బంగ్లా గాయకుడు రాహుల్ ఆనాంద పూర్వీకుల ఇంటిని దగ్ధంచేసారు. ఆతని సంగీతపరికరాలు, ఫర్నిచర్ మొత్తం కాలి బూడి అయ్యాయి. కుటుంబసభ్యులు ఎలాగో తప్పించుకుని బయటపడ్డారు. 19 వేలమందివరకూ భారతీయులు ప్రస్తుతం ఉన్నారని, వారిలో తొమ్మిదివేలమంది విద్యార్థులేనని తేలింది. వారందరినీ సరిహద్దులద్వారా భారత్‌లోకి పంపించే ఏర్పాట్లుచేసారు. ఎయిర్ ఇండియా ఛార్టర్డ్ విమానం కూడా ఇందుకోసం సర్వీసులు నడిపింది.

ఇదిలా ఉంటే సైన్యంలో మేజర్ జనరల్‌గా ఉన్న జియావుల్ అహసాన్‌పై వేటువేసారు. లెఫ్టినెంట్ జనరల్ మహ్మద్ సైఫుల్ అలాంను విదేశాంగమంత్రిత్వశాఖకు కేటాయించారు. కొందరు లెఫ్టినెంట్ జనరల్లను వారిస్థానాలనుంచి తప్పించారు. భారత్‌కువెళ్లేందుకు ప్రయత్నించిన ఐటి మంత్రి జునైద్ అహ్మద్ పలక్‌ను విదేశాంగ శాఖమాజీ మంత్రి హసన్ మహమూద్‌ను అధికారులు ఢాకా విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. సముద్రమార్గంగుండా భారత్‌కు వెళ్లాలని తొలుత మహమూద్ విఫల యత్నం చేసారు. హసీనా కంటే ముందే పలువురునేతలు వీడివెళ్లిపోయారు. హసీనాను ఆమె సోదరిని అరెస్టుచేసి బంగ్లాకు అప్పగించాలని బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ ఉద్దీన్ ఖోఖోన్ భారత్‌కు విజ్ఞప్తి చేయడం గమనార్హం. కాగామూడు వారాల ఆందోళనల్లో 440మందికిపైగా చనిపోతే సోమవారం ఒక్కరోజే 109 మంది మృతిచెందారు. సరిహద్దులవద్దభారత్ గట్టినిఘా ఏర్పాటు చేసింది. విమానసర్వీసులన్నీ రద్దయ్యాయి. ఢాకావైపు వెళ్లే రైళ్లన్నింటినీ భారతీయ రైల్వే రద్దుచేసింది.



# గంగా నదికి భారీ వరదలు

## గంటకు నాలుగు సెంటీమీటర్లు పెరుగుతున్న నీటిమట్టం

**వారణాసి, ఆగస్టు 7:** గంగానదిలో ఉప్పొంగిన వరదలకు నీటిమట్టాలు పెరుగుతున్నాయి. అకాల వర్షాలతో కొండప్రాంతాలనుంచి భారీగా వర్షాలు రావడంతో గంగానదికి వరదలు ఉప్పొంగాయి. కేంద్ర జలవనరుల సంఘం అంచనాల మేరకు గంటకు నాలుగు సెంటీమీటర్ల చొప్పున వరదలు పెరుగుతున్నట్లు తేలింది. గంగానదీ తీరంలోని ప్రముఖ ఘాట్‌లలో కూడా వరద జలాలు భారీ ఎత్తున ఉప్పొంగడంతో గంగాఆర్తికి ఆటంకాలు ఏర్పడ్డాయి. చిన్న చిన్న పడవలన్నింటినీ నదిలో తిరగకుండా ఆంక్షలు విధించారు. మాఝి కులానికి చెందిన ప్రజానీకం ఈ నదీ తీరంలో ఎక్కువ నివసిస్తుంటారు. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రయాగ రాజ్‌లోని ఘాట్‌లలోనికి కూడా గంగా వరద నీటిప్రవాహం పెరిగిపోవడంతో ఆప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గంగా, యమున వరదలతో యుపిలోని నదీ తీరప్రాంత వాసులు అల్లాడిపోయారు. అంతేకాకుండా నదిలోకి ఎక్కువగా ప్లాస్టిక్ ఉత్పత్తులు పడేస్తుండటంతో వాతావరణ కాలుష్యానికి కూడా ఎక్కువ కారణం అవుతునన్నదని చెపుతున్నారు. ముందు నదీతీరంలో పారవేస్తున్న ప్లాస్టిక్ ఉత్పత్తులను నివారిస్తే గంగా కాలుష్యం కొంత మేర నివారించవచ్చని అంచనా. ప్రస్తుతం యుపిలో కురుస్తున్న భారీ వర్షాలతో గంగా, యమునా నదులకు వరదలు వెల్లువెత్తినట్లు సమాచారం. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం వారణాసి కావడంలో అధికారులు యుద్ధప్రాతిపదికన అక్కడ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. వరద ఉధృతి తగ్గేంతవరకూ మత్స్యకారులను చేపల వేటకు వెళ్లవద్దని అధికార యంత్రాంగం ఉత్తర్వులు జారీచేసింది.



# వయనాడ్ ఉపద్రవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## - రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** కేరళలోని వాయనాడు జిల్లాలో వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని లోక్‌సభప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. రాహుల్ బుధవారం లోక్‌సభలో జీరో అవర్‌లో మాట్లాడుతూ కొండచరియలు విరిగిపడినప్రాంతాలను సందర్శించానని ఈ ఉత్పాతం జరిగిన ప్రదేశంలో కీలకమైన రహదారులన్నీ దెబ్బతిన్నాయని అన్నారు. ఈఘటనలో 200 మందికిపైగా మృతిచెందగా వందలమంది ఆచూకీ ఇప్పటికీ గల్లంతయిందని ఆయన అన్నారు. మృతులసంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, బాధితుల్లో కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరిగా మిగిలినవారుసైతం ఉన్నారన్నారు. ఇటువంటి సందర్భాల్లో కేంద్రం బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి. ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని వారికి ఇచ్చే పరిహారంపెంచి సమగ్ర పునరావాసం కల్పించాలనికోరారు. సంక్షోభ సమయంలో బాధితులకు సాయం చేసిన వారికి రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. సహాయక చర్యల్లో సహకరించిన కేంద్రబలగాలు సైనికులతోపాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలను ఆయన ప్రశంసించారు.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనా తండ్రి బయోపిక్‌లో నటించిన

# యువ నటుడి దారుణ హత్య!



**ఢాకా, ఆగస్టు 7:** రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితుల కారణంగా షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి, దేశాన్ని వీడాల్సి వచ్చింది. ఆమె రాజీనామా చేయగానే అవామీలీగ్ మద్దతుదారులను లక్ష్యం చేసుకుని అల్లరిమూకలు హింసాకాండకు పాల్పడ్డాయి. ఈ క్రమంలోనే ఓ యువ నటుడు, దర్శకుడైన అతడి తండ్రిని నిరసనకారులు అతికిరాతకంగా చంపేశారు. కాగా ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితం, కెరీర్ తొలినాళ్లలో జరిగిన సంఘటనల ఆధారంగా బంగ్లాదేశ్‌కు చెందిన దర్శకనిర్మాత సలీమ్‌ఖాన్ 2021లో ఓ సినిమాను తెరకెక్కించారు. తుంగిపరార్ మియా భాయ్ పేరుతో నిర్మించిన ఈ సినిమాలో సలీమ్ కుమారుడు, నటుడు శాంతోఖాన్ హసీనా తండ్రి రెహమాన్ యుక్తవయసు పాత్రను పోషించాడు.

ఈ సినిమాతో శాంతోఖాన్ కెరీర్ మలుపు తిరిగింది. చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పెరిగింది. అయితే హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారన్న వార్త బయటకు రాగానే శాంతో, సలీమ్‌ను ఆందోళనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తండ్రికుమారులు చాంద్‌పుర్‌లోని తమ స్వగ్రామానికి పారియేందుకు ప్రయత్నించారు. మార్గమధ్యంలో ఆందోళనకారులు వీరిని అడ్డుకున్నారు. ఆత్మరక్షణ కోసం వీరు కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధృవీకరించారు. ఈ తండ్రీకొడుకులకు భారత సినీరంగంతోనూ అనుబంధంఉంది. పశ్చిమబెంగాల్‌లోని టాలీవుడ్‌లో సలీమ్‌ఖాన్ పలు సినిమాలను నిర్మించారు. శాంతోకూడా కొన్ని బెంగాలీ చిత్రాల్లో నటించి భారత ప్రేక్షకులకు చేరువయ్యారు. వీరి మృతి గురించి తెలియగానే పలువురు బెంగాలీ సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సలీమ్‌ఖాన్ స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించేవారు.

హసీనా, ఆమె పార్టీతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడి నుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది.



# రెజ్లర్ ఫొగట్‌పై అనర్హత వేటు..

## పార్లమెంటులో విపక్షాలు చర్చకు డిమాండ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** ప్యారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగట్ పతకం ఆశలుగల్లంతయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. నంబర్‌వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగట్‌పై అనర్హత వేటు పడటంతో భారత రాజకీయాల్లో కూడా దుమారం రేగింది. వినేశ్ అనర్హతపై లోక్‌సభలో కేంద్రంప్రకటనచేసింది. విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపిలు చర్చ జరపాలని పట్టుబట్టాయి. కేంద్ర క్రీడల మంత్రి మన్సుక్ మాండవీయమాట్లాడుతూ వంద గ్రాముల అదనపు బరువు కారణంగా వినేశ్ అనర్హతకు గురైనట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ వద్ద భారత ఒలింపిక్‌సంఘం తీవ్రనిరసన వ్యక్తంచేసిందని తెలిపారు. వినేశ్ ఫొగట్ బరువు 50 కిలోల 100 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. దీనితో రెజ్లర్ అనర్హతకు గురయ్యారు. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ సంఘం వద్ద భారత ఐఒఏ తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

ఐఒఎ అధ్యక్షురాలు పిటి ఉష ప్రస్తుతం పారిస్‌లోనే ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కూడా అంతర్జాతీయ ఒలిం పిక్ అసోసియేషన్ చీఫ్‌తో మాట్లాడారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు వినేశ్‌ఫొగట్ సన్నద్ధత కోసం కేంద్రం అన్ని విధాలుగా సాయం అందించిందని మాండవీయ అన్నారు. అనర్హత వేటు వెనుక కుట్ర ఉందని ఫొగట్ తండ్రి ప్రకటించారు. పప్పుయాదవ్, చంద్రశేఖర్, అసదుద్దీన్ ఒవైసీ, హరేంద్ర మాలిక్‌లు లోక్‌సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. వినేష్‌ను కావాలని టార్గెట్‌చేసారని ఎంపిలు ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని ఆప్‌ఎంపి సంజయ్ సింగ్ కోరారు. సమాజ్‌వాదినేత అఖిలేష్‌యాదవ్ ఈమొత్తం ఉదంతంపై విచారణజరిపించాలని పట్టుబట్టారు. సాంకేతిక కారణాలను లోతుగా అధ్యయనంచేసి నిర్ధారించాలని కోరారు. ఆమె కోసం ప్రభుత్వం 70.45 లక్షలు ఖర్చుచేసిందని మంత్రి వివరించారు. టోక్యో స్వర్ణపతక విజేత సుసాకిని ఓడించి రికార్డు సాధించిందన్నారు.

**ప్రధాని మోడీ ఓదార్పు**

వినేష్ ఫొగట్‌పై అనర్హత వేటు వేయడంపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. వినేశ్ నువ్వుఛాంపియన్లకే ఛాంపియన్. నీవు భారత్‌కే గర్వకారణం. ప్రతిభారతీయుడికి నీవు స్ఫూర్తిదాయకం. ఈరోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ బాగాబాధిస్తుంది. నిన్ను ఓదార్చేందుకు నావద్ద మాటలు కూడా లేవని ఈ బాధనుంచి సత్వరమే బయటకు రాగలవని ఆకాక్షిస్తున్నట్లు ఆయన ట్వీట్‌చేసారు. సవాళ్లను ఎదిరించడం నీకు బాగా తెలుసని అన్నారు. అలాగే అంతర్జాతీయ ఒలింపిక్‌సంఘం ప్రతినిధులతో కూడా మాట్లాడిన మోడీ ప్యారిస్‌లోనే ఉన్న భారత ఒలింపిక్‌సంఘం చీఫ్ పిటిఉషతో మాట్లాడి అవసరమైన చర్యలుతీసుకోవాలని సూచించారు.



# అడుగేస్తే కరెంటు!

## విద్యుదుత్పత్తి చేసే బూట్లు

**ఇండోర్, ఆగస్టు 7:** సైనిక దళాల కోసం ఇండోర్ ఐఐటి పరిశోధకులు వినూత్న బూట్లను డిజైన్ చేశారు. ఇవి నడక నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. అంతేకాదు వీటిని ధరించినవారి ప్రస్తుత ప్రదేశాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగలవు. ఇప్పటికే 10 జతల బూట్లను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థకు సరఫరా చేసినట్లు ఐఐటి అధికారులు తెలిపారు. వీటివల్ల సైనికుల భద్రత, సమర్థత, వారి మధ్య సమన్వయం మరింత మెరుగవుతాయని వివరించారు. ఈ బూట్లలో ట్రిబోఎలక్ట్రిక్ నానోజనరేటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫలితంగా వీటిని ధరించిన సైనికుడు వేసే ప్రతి అడుగుకీ విద్యుదుత్పత్తి జరుగుతుంది. ఈ కరెంటును బూట్లలోని ఒక సాధనం నిల్వ చేస్తుంది. చిన్నపాటి ఉపకరణాల నిర్వహణకు ఈ విద్యుత్‌ను వాడవచ్చు.

# ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీవాల్ లేఖ

## పంద్రాగస్టు వేడుకలకు ఆప్ మంత్రి అతిషి జెండావందనం




**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 వేడుకల్లో జెండా వందన కార్యనరకమం నిర్వహించేందుకు మంత్రి అతిషికి అనుమతి ఇవ్వాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు సిఎం అరవింద్‌కేజ్రీవాల్ లేఖరాసారు. ఈమేరకు ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటన కూడా విడుదలచేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 15న ఛత్రసాల్‌స్టేడియం వేదికగా కేజ్రీవాల్ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులోను, మనీలాండరింగ్ జరిగిందన్న కేసులు ఎదుర్కొనడంతో ఈ ఏడాది మార్చినెలలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టుచేసారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలవేళ తాను ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని సుప్రీంకోర్టులో ఆయన పిటిషన్ దాఖలుచేసారు. దీనితో ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఎన్నికల ప్రచారం పూర్తికాగానే సిఎం కేజ్రీవాల్ మళ్లీ జైలులోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఆయన తీహార్‌జైలులోనే ఉన్నారు. ఇదే కేసులో ఇటీవలే స్థానిక కోర్టు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేసింది.

దాంతో ఆయన విడుదలవుతారని అంతా భావించారు. కానీ ఇదే కేసులో ఆయన్ని సిబిఐ సైతం అరెస్టుచేసింది. దీనితో బెయిల్ వచ్చినా బయటకు రాలేని పరిస్థితిలో అరవింద్ కేజ్రీవాల్ జైలులోనే ఉండిపోయారు. బెయిల్‌కోసం ఆయన ప్రస్తుతం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయనకు బెయిల్ రానిపరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఆగస్టు 15 జెండా వందన కార్యక్రమంలో ఢిల్లీ ఆప్ ప్రభుత్వం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఏటా హాజరవుతున్నారు. ఈఏడు ఆ పరిస్థితి లేదు. ఇక ఢిల్లీ డిప్యూటి సిఎం మనీశ్ సిసోడియా కూడా తీహార్ జైలులోనే ఉన్నారు. ఆయన కూడా ఇదే కేసులో అరెస్టు అయ్యారు. ఈపరిస్థితుల్లో మరో వారం రోజుల్లో జెండా పండుగవేడుకల్లో ఎవరూ పాల్గొంటారంటూ ఓ చర్చ సైతం మొదలయింది.

ఆ క్రమంలో మంత్రి అతిషి పేరును పార్టీలోని నేతలు తెరపైకి తీసుకువచ్చినట్లు సమాచారం. అదీకాక ప్రభుత్వ పరంగా ఏమైనా నిర్ణయాలు వెల్లడించాల్సి ఉన్నా మోడీ ప్రభుత్వంపై నిప్పులు చెరగాలన్నా అతిషి ముందుంటారనే అంశం అందరికీ తెలిసిందే. దీనితో త్రివర్ణ పతాకం ఎగరవేసే బాధ్యతలు ఆమెకు అప్పగించాలని ఆమ్ ఆద్మీపార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ఎల్జీ నిర్ణయంపైనే ఆమ్ ఆద్మీపార్టీ ఎదురుచూస్తోంది.

# ఎలాన్ మస్క్ నన్ను ఇంటర్వ్యూ చేస్తారు: ట్రంప్





**వాషింగ్టన్, ఆగస్టు 7:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అటు డెమొక్రటిక్, ఇటు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు హోరాహోరీగా ర్యాలీలు చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరంపరలో వివిధ టివి ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ప్రముఖులతో చర్చిస్తూ తమ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఓ కీలక విషయం వెల్లడించారు.

టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థల అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ తనని ఇంటర్వ్యూ చేయబోతున్నట్లు ట్రంప్ వెల్లడించారు. బుధవారం ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మస్క్ మాత్రం దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ ఇంటర్వ్యూ ఎక్స్‌లో ప్రసారమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ట్రంప్‌ను ఎక్స్ నిషేధించిన విషయం తెలిసిందే. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరొలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని, అనేక మందిపై నిఘా వేస్తోందని ఆరోపణలున్నాయి. ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తోందనే వాదన ఉంది. వీటన్నింటిపై తాజాగా ఎన్నికల అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ పిఎసి ట్రంప్‌కు మద్దతుగా పనిచేస్తోంది. ఈ తరుణంలో మస్క్‌తో ఇంటర్వ్యూ ప్రకటన వెలువడడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగిల్'



**వాషింగ్టన్,ఆగస్టు 7:** రెండుశతాబ్దాల తర్వాత అమెరికా ఇపుడు తన జాతీయ పక్షిని ఎంపిక చేసుకుంది. దశాబ్దాలుగాఈ పక్షిని గుర్తుగా వాడుతున్నా హోదా మాత్రం రాలేదు. ది బాల్డ్ ఈగిల్ పక్షిని అమెరికానుసూచించేచిహ్నంగా అమెరికా సెనేట్ ఆమోదించింది. అధికారపక్షిగా ఎంపిక చేసిన బిల్లుకు వమోంలభించింది. మిన్నెసోటాకు చెందిన డెమ్రాట్ సెనేటర్ అమీ క్లోబుచర్ ఈ ప్రతిపాదనచేస్తే సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సుమారు 240 ఏళ్లుగా బాల్డ్ ఈగిల్ (ప్రత్యేక తరహా గద్ద)ను అమెరికాప్రభుత్వంలో కూడా అనేక సందర్భాల్లో గుర్తుగాను, ప్రత్యేక చిహ్నంగాను వాడుతున్నారు.అయితే అధికారిక హోదా మాత్రం రాలేదు. రోమన్ హయాంనుంచి కూడా ఈ గుర్తును కొనసాగిస్తున్నా, రోమన్ సామ్రాజ్యం పతనం అయినా కూడా ఈ గద్దలు తిరుగుతూనే ఉన్నాయి. తలభాగంమొత్తం తెల్లగాను, మిగిలిన భాగం మొత్తం నలుపురంగుతో ఉండే ఈ గద్ద ఇపుడు అధికారిక చిహ్నంగా మారింది. అమెరికా వ్యవస్థాపకులప్పటినుంచి కూడా ఈ గద్దను గుర్తుగా కొనసాగించారు. అయితే సరిహద్దులు దాటి ఈ పక్షులు వెళ్లిపోయాయి. ప్రాథమికంగా అమెరికాలోను, కెనడా, మెక్సికో ప్రాంతాల్లో ఈగద్దలు తిరుగుతుంటాయి. 1782 ప్రాంతంనుంచి కూడా అధికార పక్షి క ఆకపోయినా ఈ గద్దను పలుపర్యాయాలు వాడుతూనే వచ్చారు. కాంగ్రెస్‌ప్రతినిదుల సభ కార్యదర్శి ఛార్లెస్ థామస్సన్‌కూడా వైట్ ఈగల్‌ను అధికార పక్షిగా ప్రకటించేందుకు సాగించిప ఏకాభిప్రాయంలో విఫలం అయ్యారు. ఇపుడు అమెరికా గ్రేట్ సీల్ అంటే రాజముద్రగా కూడా వ్యవహరిస్తారం. రెండోప్రపంచ యుద్ధం తర్వాత కొన్ని జంతుజాలాలను తరిమేసేందుకు అమెరికా యంత్రాంగం రసాయనాలను వాడింది. ఈ పక్షులనుప్రమాదకర పక్షులుగా పరిగణించారు.

# నష్టపరిహారం చెల్లించకుండా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇంటిని కూల్చేసింది

## - 22వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు వినతుల వెల్లువ



**మంగళగిరి,ఆగస్టు 07,ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించాలంటూ ఉండవల్లిలోని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి.మంత్రి లోకేష్ ను నేరుగా కలసి సమస్యలు విన్నవించేందుకు జోరువానను సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు.22వ రోజు "ప్రజాదర్బార్" లో ప్రతి ఒక్కరి కష్టాన్ని విన్న మంత్రి..ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరి 17వ వార్డుకి చెందిన ఒసూరి వెంకయ్య మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గౌతమ బుద్ధా రోడ్డులో నివాసముండే తన ఇంటిని గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు పేరుతో సగ భాగం కూల్చారని, ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్ కూడా ఏర్పాటు చేశారు.తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి హరిజనవాడకు చెందిన జే.ప్రియాంక మంత్రి లోకేష్‌ను కలిసి,తన భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్నానని,తన ఇద్దరు పిల్లల భవిష్యత్ కోసం సీఆర్‌డిఏ రైతు కూలీ పెన్షన్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పుట్టుకతో దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని,అంగన్‌వాడీ ఉద్యోగం చేసే తన సతీమణి గతేడాది మరణించిందని ఉండవల్లికి చెందిన శిఖా శేఖర్‌బాబు మంత్రిని కలసి కన్నీటి పర్యంతమయ్యారు. తన ఇద్దరు కుమార్తెలకు ఉద్యోగం కల్పించడంతో పాటు టిడ్కో ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. మంగళగిరికి చెందిన ఆర్.అశోక్‌బాబు అనే కాంట్రాక్టర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి తన సమస్యను వివరించారు.తాడేపల్లి,తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పూర్తిచేసిన సివిల్ పనులకు గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని తెలిపారు.అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. బిల్లులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని,స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం చినకాకాని కి చెందిన కె.ధనరాజ్ విజ్ఞప్తి చేశారు.

పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డులో తన ఇద్దరి పిల్లల పేర్లు నమోదుచేసేలా ఆదేశాలు జారీ చేయాలని మంగళగిరికి చెందిన కె.పూర్ణశేఖర్ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.గతంలోఎన్నిసార్లు అర్జీలు పెట్టినా పట్టించుకోలేదన్నారు.

ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.



# రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలి

## - పసుపు - కుంకుమలతో కృష్ణమ్మకు చీర, సారె సమర్పణ

## - పులిచింతల గేట్లు లిఫ్ట్‌చేసిన ఎమ్మెల్యేలు రాజగోపాల్, ప్రవీణ్

**జగ్గయ్యపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపాడిపంటలతో సుభిక్షంగా-సురక్షంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గుంటూరు జిల్లా పెద్దకూరపాడు ఎంఎల్‌ఏ భాష్యం ప్రవీణ్ ఆకాంక్షిస్తూ కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం పులిచింతల ప్రాజెక్టును సందర్శించిన ఎంఎల్‌ఏలు ఇరువురు జలహారతి కార్యక్రమంలో పాల్గొని కృష్ణమ్మకు పసుపు-కుంకుమలతో సారె, చీరలను సమర్పించారు. తొలుత ఎంఎల్‌ఏలకు పులిచింతల ప్రాజెక్టు అధికారులు చేసిన ఏర్పాట్లతో వేదపండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అధికారులు సూచించిన విధంగా గేట్లు లిఫ్ట్‌చేశారు. తదనంతరం పులిచింతల అతిథి గృహంలో వరద నీటి ప్రవాహంపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏలు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావటంతోనే మొట్టమొదటగా రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులపై అధికారులతో సమీక్షలు నిర్వహించారన్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుండి భారీగా వరదనీరు వచ్చే అవకాశాలున్నాయన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు చెప్పారు. గత పాలకులు ప్రాజెక్టు నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులకు కూడా నిధులు లేకుండా చేశారని విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అనుసంధానంగా త్వరలో కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించనున్నట్లు వెల్లడించారు.

ఇందుకు టెండర్ ప్రక్రియ కూడా ముగిసిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయన్నారు. వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మిస్తామని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి

## - అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో** విజన్ ఆంధ్ర-2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి విజన్ అనంతపురం కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. బుధవారం రాత్రి అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రెటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదిన ఏపి సెక్రెటేరియట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్స్‌తో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వికసిత్ భారత్-2047కి అనుగుణంగా వికసిత్ ఆంధ్ర-2047 అనే విజన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల డిపార్ట్‌మెంట్ గురించి సంక్షిప్త వివరాలు, ప్రత్యేకత, 100 రోజుల యాక్షన్‌ప్లాన్, ఒక సంవత్సరం కార్యచరణ ప్రణాళిక, విజన్ 2047కు సంబంధించి రాష్ట్ర పిపిటిని అనుసరించి జిల్లా పిపిటిని తయారు చేసి గురువారంలోపు అందజేయాలన్నారు. ఇందుకు నోడల్ అధికారిగా సిపిఓని నియమించడం జరిగిందన్నారు. విజన్ 2047కు సంబంధించి ఆన్‌లైన్ పోర్టల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని, ప్రతి ఒక్కరూ పోటీ స్ఫూర్తిని తీసుకోవాలని, చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో అందరూ పని చేయాలన్నారు. విజన్-2047కు సంబంధించి గురువారం నుంచి డైలీ రిపోర్టింగ్ మొదలవుతుందని, ప్రతిరోజు డైలీ రిపోర్టింగ్ చూడాలన్నారు. అధికారులకు పని తీరుపై స్పష్టత ఉండాలని, మండల అధికారులతో విజన్ డాక్యుమెంట్, మండల ప్లానింగ్ తయారు చేయించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు రాష్ట్రస్థాయిలోని హెచ్ఓడిలు వాట్సాప్ గ్రూపులలో పెట్టిన రిపోర్టులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ముందంజలో ఉండేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. జిల్లాలో ఈ పంట రిజిస్ట్రేషన్‌పై పురోగతి చూపించాలని, సిసిఆర్‌సి కార్డుల మంజూరు మరింత పెంచాలన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్ఆర్ఈజిఎస్ కింద క్యాటిల్ సీసడ్స్ ఏర్పాటుపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఉద్యాన శాఖ కింద అరటి, డ్రాగన్ ఫ్రూట్స్, ఇతర ఉద్యాన పంటల క్లస్టర్‌లని మరింత అభివృద్ధి చేయాలని, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెరిగేలా చూడాలని, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. హెచ్ఎల్‌సి, హెచ్ఎస్ఎస్ఎస్ పరిధిలో కాలువలను నింపుతామనే దానిపై ప్రణాళిక తయారు చేయాలని, తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉందని, వచ్చే వంద రోజుల ప్రణాళికపై అధికారులంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రతి సోమవారం సాయంత్రం 30 నిమిషాలు ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో రైతులు, ప్రజలకు ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు. జిల్లాలో అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ మరింత పెంచాలని, అధికారులంతా ఫైళ్లను ఈ ఆఫీస్‌లోనే పంపాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వారు జిల్లాలకు వచ్చి ఇసుకకు తీసుకెళ్తున్నారని, ఇది మంచిదని, జిల్లాలో ఎక్కడ అక్రమ ఇసుక మైనింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, కొత్త ఇసుక రీచ్‌లను గుర్తించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# ఎమ్మెల్సీగా బొత్సను గెలిపించండి

## - మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ.ఆగస్టు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజాప్రతిధులతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమావేశమయ్యారు.ఈ సమావేశ:లో ఆయన మాట్లాడుతూ స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను గెలిపించాలన్నారు.ఈ ఎన్నికల్లో గెలిచిన వారు పోటీ చేసిన వారు అందరు ఏకగ్రీవంగా బొత్స సత్యనారాయణను పోటీకి నిలపాలన్నారు.ఆయన గెలుపుకు మీరంతా అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి తగిన సంఖ్యాబలం లేదన్నారు.నైతిక విలువలు పాటిస్తే గనుక టీడీపీ పోటీ పెట్టకూడదన్నారు.మనం అధికారంలో ఉంటే విలువలు పాటిస్తూ పోటీ పెట్టె వాళ్ళం కాదన్నారు.ఇక్కడ 380పై చిలుకు ఓట్ల అధికత్యత ఉందని తెలిసినా టీడీపీకి పెటీకి దిగుతోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు తన నైజం చూపించారన్నారు. చంద్రబాబు అధర్మ యుద్దం చేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. డబ్బుతో ప్రలోభ పెట్టాలని చూస్తున్నాడని,రాజకీయాల్లో విలువలను మరింత దిగజారుస్తున్నాడని ఆరోపించారు. విలువలు విశ్వసనీయ కలిగిఉన రాజకీయాలు చిరకాలం నిలుస్తాయన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి తరువాత మనల్ని అందరు వెక్కిరించారన్నారు. రాజకీయాల్లో ఇద్దరుతో ఆరంభమైన తన ప్రయాణాన్ని అధికారాన్ని సాధించే స్దితికి చేరిందని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కాంగ్రెస్ పార్టీ నుంచి తాను బయటకు వచ్చిన తన వెంట అమ్మనడిచిందన్నారు. తరువాత తనను నమ్మిన వాళ్ళు రాజీనామాలు చేసి బయటకు వచ్చారు.

మళ్ళీ పోటీ చేసి గెలిచారు.2014లోని మనం అబద్దాలు చెబితే గెలిచే వాళ్ళం, మనం చేయలేని పనులు చేయలేమని స్పష్టం చేసారు.చంద్రబాబు అధికారంలోకి రుణమాఫీ తదితర వాగ్దానాలతో వచ్చారు.

# సిపిఐ సీనియర్ నేత ఎం.వి.రమణ కన్నుమూత

**అనంతపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా సీపిఐ సీనియర్ నేత మాలపాటి వెంకటరమణ (ఏం.వి.రమణ) (82) బుధవారం అనారోగ్యం మృతి చెందారు. గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. నీతి నిజాయితీతో విలువల కోసం కమ్యునిస్టు పార్టీలో పార్టీలో వివిధ హోదాల్లో పని చేశారు. నిరాడంబరమైన జీవితాన్ని కొనసాగుతూ ప్రజా సమస్యలు ముఖ్యంగా రైతు సమస్యలపై సిపిఐ తరపున ఎంవీ రమణ పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కళ్యాణదుర్గం తాలూకా బెలుగుప్ప మండలం వెంకటాద్రి పల్లి గ్రామంలో జన్మించిన కామ్రేడ్ రమణ విద్యార్థి దశలోనే కమ్యునిస్టు భావాజాలం పట్ల ఆకర్షితులై విద్యార్థి దశ నుంచే ఏ.ఐ.ఎస్.ఎఫ్‌లో చురుకుగా పని చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి కన్వీనర్‌గా నాయకత్వం వహజంచారు. ఆ తర్వాత సిపిఐ అగ్ర నాయకులు స్వర్గీయ నీలం రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం తాలూకా పార్టీ కార్యదర్శిగా పని చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగా ఆ తర్వాత జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర సమితి సభ్యులుగా, కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ప్రస్తుతం రాష్ట్ర సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నారు. ఆయన నమ్మిన సిద్దాంతానికి కట్టుబడి ఎన్నో ఆటుపోట్లు ఎదురైన మొక్కవోని దైర్యంతో అనంతపురం జిల్లాలో పార్టీ ఉన్నతికి ఎంతో కృషి పార్టీ క్రమశిక్షణ గల నాయకునికి పార్టీలో గుర్తింపు పొందారు. కళ్యాణదుర్గం సిపిఐ నాయకులుగా పని చేసినప్పుడు పార్టీ బలోపేతం కోసం భూ పోరాటాలకు నాయకత్వం కామ్రేడ్ ఎంవి.రమణ వహించారు. కామ్రేడ్ సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి, వి.కె.ఆదినారాయణరెడ్డి, పిఎస్.శర్మ, బంగి ఎర్రిస్వామిల నాయకత్వంలో గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం పని చేసి వారి మన్నాలు పొందారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సురవరం సుధాకర్‌రెడ్డితోపాటు ఉద్యమం పాల్గొన్నారు. కామ్రేడ్ రమణకు కుమారుడు, కోడలు, మనవడు, మనవరాళ్లు ఉన్నారు. వీరి అంతిమ సంస్కారాలు రేపు మధ్యాహ్నాం నిర్వహిస్తాం అని ఆయన కుమారుడైన వేణుగోపాల్ తెలిపారు.

# తిరుమల ఘాట్‌లో జెట్‌స్పీడ్‌తో విద్యుత్ బస్సులు !

**తిరుమల,ఆగస్ట్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్న ఆర్టీసి విద్యుత్ బస్సులు జెట్‌స్పీడ్‌తో దూసుకెళుతున్నాయి. ఈ బస్సుల వేగనియంత్రణలో అటు ఆర్టీసి అధికారులుగానీ ఇటు విద్యుత్ బస్సులు నడుపుతున్న ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లుగానీ అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం తిరుమల కొండపై జీఎన్‌సి టోల్‌గేట్‌కు చేరుకోకముందే పైకి వచ్చే ఘాట్‌లో విద్యుత్ ఆర్టీసి బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ఇద్దరు యువకులు దుర్మణం చెందారు. టిటిడి అటవీశాఖ నర్సరీ పక్కన ఘాట్‌రోడ్డుపై వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తిరుమల ట్రాఫిక్ పోలీసుల ప్రాథమిక అంచనా. ఈ సంఘటనలో తమిళనాడు తిరువళ్ళూరు జిల్లా పళ్ళిపట్టుకు సమీపంలోని వెలిఅగరంకు చెందిన ఏఎస్ కార్తీక్(28),అతనితో బాటు వచ్చిన మరో యువతి(26) అక్కడికక్కడే దుర్మణం చెందారు. ఈ దారుణసంఘటనకు ఆర్టీసి విద్యుత్ బస్సు డ్రైవర్ వేగమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. సరిగ్గా ఏడాది క్రిందట తిరుమల మొదటిఘాట్‌లో విద్యుత్ ఆర్టీసి బస్సు డ్రైవర్ అజాగ్రత్తతో అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తాపడిన ఘటన విదితమే. ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.తిరుమలకొండపైన,తిరుపతి నగరంలోనూ విద్యుత్ ఆర్టీసి బస్సులు జెట్‌ల్లా అత్యంత వేగంతో రోడ్లపై దూసుకుపోతున్నాయి. ఘాట్‌లో విద్యుత్ బస్సుల సమయపాలన, వేగనియంత్రణలేని విషయాలపై ఇప్పటికే ఆర్టీసి అధికారులకు టిటిడి విజిలెన్స్ అధికారులు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయి. తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి విద్యుత్ బస్సులు పూర్తిగా ఆ సంస్థ ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లే బస్సులు నడుపుతున్నారు. దీంతో ఆర్టీసి అధికారులు కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉంది. బుధవారం జరిగిన దారుణప్రమాదం తొలికేసుగా నమోదైంది. ఇద్దరు యాత్రికుల ప్రాణాలు బలిగొంది. విద్యుత్ బస్సులు వేగంగా వెళ్లడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయనేది తెలుస్తోంది. తిరుమలలో కాలుష్యంలేని పర్యావరణ పరిరక్షణకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ఒప్పందమేరకు ఓ ప్రైవేట్ సంస్థ 70వరకు బస్సులను ఆర్టీసికి అప్పగించింది. ఈ బస్సులు రెండు సంవత్సరాల క్రిందట తిరుమల-తిరుపతి మధ్య ప్రవేశపెట్టారు. అప్పటినుండి ప్రయాణీకులను సురక్షితంగానే గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. గతంలోనూ అదుపుతప్పి బోల్తాపడింది. తాజాగా బుధవారం ఉదయం అలిపిరి డిపోకు అనుబంధంగా ఉన్న ఓ ఎలక్ట్రికల్ బస్సును డ్రైవర్ కాంతారావు నడిపే సమయంలో తిరుమలలో ఇద్దరు యాత్రికుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఇప్పటికైనా ఆర్టీసి ఉన్నతాధికారులు ఆర్టీసి సంస్థకు చెందిన విద్యుత్‌తో నడిచే బస్సులను ప్రవేశపెట్టి డ్రైవర్లకు శిక్షణ ఇవ్వడం మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్శిటీ ఏర్పాటు

## - ఉన్నత విద్యశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 07,ప్రభాతవార్త :** ఏపిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ధ్యేయమని ఇందులో భాగంగా ప్రతిష్టాత్మక గ్లోబల్ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తామని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.రాష్ట్రంలో హయ్యర్ ఎడ్యుకేషన్ విభాగం పనితీరు,ర్యాంకింగ్ మెరుగుదల, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఏఐ వర్సిటీని రాష్ట్రంలో ఒకఎక్కడ ఏర్పాటుచేయాలి,ఇతర అంశాలపై అధ్యాయనం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనందున వచ్చే ఏడాది నుంచి యూనివర్సిటీలు,డిగ్రీ కళాశాలల్లో అకడమిక్ క్యాలెండర్ పక్కగా అమలు చేయాలని ఆదేశించారు.ర్యాంకింగ్ విషయంలో ఆంధ్రా యూనివర్సిటీ వెంకటేశ్వర యూనివర్సిటీ జెఎన్‌టియు మాత్రమే సంతృప్తికర పనితీరు కనబరుస్తున్నాయన్నారు.పిజీ విద్యార్థులకు పీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.విద్యార్థులు కుల ధృవీకరణ పత్రాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.సమర్థవంతమైన నిర్వహణకోసం నిపుణులతో ఎక్స్‌ఫర్ట్ కమిటీ నియామకం, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు ద్వారా సమీకృత సేవలు అందించడం,అప్రెంటిస్ ఎంబడెడ్ డిగ్రీ ప్రోగ్రామ పనితీరు తదితర అంశాలపై మంత్రి లోకేష్ సమీక్షించారు.సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సాగర్ ,హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ చైర్మన్ రామ్మోహనరావు,కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్,స్కిల్ డెవలప్‌మెంట్ విసి అండ్ ఎండి గణేష్‌కుమార్ పాల్గొన్నారు.



రాజధాని అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులను ఎమ్మెల్యేలతో కలసి ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

# అమరావతికి కొత్తకళ, జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం

## - పురపాలక శాఖ మంత్రి నారాయణ

**సచివాలయం,ఆగస్టు 07,ప్రభాతవార్త :** రాజధాని అమరావతికి కొత్త కళ రానుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో దట్టమైన అడవిని తలపించేలా ఏపుగా పెరిగిపోయిన తుమ్మచెట్లు,ముళ్ళకంపలతో భూములిచ్చిన రైతులు కూడా తమ భూమి ఎక్కడుందో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది.సీఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక శాఖ మంత్రి నారాయణ అమరావతి సిద్ధితిగతులపై రోజువారి సమీక్షలు చేస్తూ పనులను ఎలా మొదలెట్టాలనే దానిపై దృష్టి పెట్టారు.దీంట్లో భాగంగానే ముందుగా అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం చుట్టారు.మొత్తం 36.5కోట్లతో నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సీసీ) సంస్థ ఈ పనులను టెండర్ ద్వారా దక్కించుకుంది.మొత్తం 23వేల 429ఎకరాల్లో జంగిల్ క్లియరెన్స్ పనలను యుద్ధప్రాతిపదికన చేపట్టింది.ఇవాళ ఉదయం 9గంటలకు అమరావతిలోని రహదారిని ఆనుకొని ప్రస్తుత సచివాలయం ఉన్న వెనుకవైపు జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించారు.స్థానిక ఎమ్మెల్యే తాడికొండ శ్రావణ్‌కుమార్ తో కలసి ప్రత్యేక పూజలు అనంతరం స్వయంగా పొక్లెయిన్ ను ఆపరేట్ చేసి పనులను ఉత్సాహంగా ప్రారంభించారు మంత్రి నారాయణ.

# వైఎస్సార్సీకి రాజీనామా చేస్తున్నా!

## - పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :** 25 ఏళ్ళుగా పిఠాపురం ప్రజానీకంతో మమేకం అయి ఉన్నానని, నా కింద క్యాడర్ కోసమే వైసీపీకి రాజీనామా చేస్తున్నానని మీడియా ముఖంగా మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడారు. పిఠాపురం ప్రజలు నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. వారికి నేను రుణపడి ఉంటానన్నారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవన్నారు. జగన్‌తో నాకు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. నాకు ఎవరితో ఎటువంటి ఇబ్బంది అనేది మీకు తెలుసని అన్నారు. అనుచరులతో చర్చించి భవిష్యత్తుపై ఓ నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. పిఠాపురంలోనే ఉంటానన్నారు. అందరికీ అండగా నిలుస్తానన్నారు. కూటమిలో అన్ని పార్టీలు నుంచి ఆహ్వానం ఉందన్నారు.

కూటమి పార్టీలో చేరతానన్నారు. ఏ పార్టీ అనేది క్యాడర్‌తో కలిసి నిర్ణయం తీసుకుంటానన్నారు. పెత్తనం చేయడానికి మాత్రం వెళ్లడం లేదన్నారు.

# నేతన్న చేయూతకై ప్రత్యేక ప్రణాళిక: టిఎస్ మంత్రి తుమ్మల

## నేతన్నలకు,డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు అందజేత

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** చేనేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. అలాగే నేత రంగం అభివృద్ధికి శాశ్వత పథకాలు అమలు చేస్తామన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను 32 మంది నేత, డిజైనర్లకు బుధవారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేత కార్మికులకు మేలైన జీవితం కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ చేనేత కళాకారునికి ప్రభుత్వ సహకారం అందాలన్నారు. నేతలన్నల జీవితాల్లో వెలుగులు నింపే బాధ్యత ప్రభుత్వానిదేనిని తేల్చి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని




సూచించారు. 36,133 మంది నేత కార్మికులకు చేయూత నిచ్చేందుకు

బడ్జెట్‌లో 90 కోట్ల రూపాయలు, నేతన్న బీమా కింద 36,777 మంది కార్మికులకు 15 కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. బీమా నిమిత్తం ఇప్పటి వరకూ 124 మరణాలకు సంబంధించిన

క్లైమ్‌లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున 20 కోట్లు వారి కుటుంబసభ్యులకు అందించినట్లు తెలిపారు.

# భగవద్గీతపై షార్ట్ విడియో.. నటుడు బిత్తిరి సత్తిపై కేసు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణ యాసతో గుర్తింపు పొందిన నటుడు బిత్తిరి సత్తి (చేవెళ్ల రవి) భగవద్గీతపై తీసిన ఓ చిన్నపాటి షాట్ వీడియోపై వివాదం ఏర్పడింది. ఈ వీడియో హిందువులకు పవిత్రమైన భగవద్గీతను అపవిత్రం చేసేలా వుందని రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు బిత్తిరి సత్తిపై సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. భగవద్గీతను బిల్లు గీత అంటూ బిత్తిరి సత్తి పేరడీ చేస్తూ షాట్ వీడియో రూపొందించాడు. ఇందులో భగవద్గీతను అనుకరిస్తూ తనదైన శైలిలో వ్యంగంగా సత్తి తెలంగాణ యాసలో పదాలు కలిపాడు. ఇది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై మొదట హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయగా తాజాగా రాష్ట్రీయ వానరసేన హైదరాబాద్ సైబర్ క్రైంపోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. మరోవైపు సోషల్ మీడియాలో భగవద్గీతను కించపరిచే విధంగా వున్న ఈ వీడియోను తొలగించడంతో పాటు సత్తి క్షమాపణ చెప్పాలన్నారు.



# కుండపోతతో తడిసి ముద్దైన భద్రగిరి

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో భద్రాచలం పుణ్యక్షేత్రం జలమయమైంది. మంగళవారంరాత్రి నుంచి బుధవారం కురిసిన భారీ వర్షంతో భద్రాచలం రామాలయం ప్రాంతం నీటితో నిండిపోయింది. అన్నదాన సత్రంలోకి వర్షపు నీరు చేరుకుంది. రామాలయం సమీప విస్తా కాంప్లెక్స్ వర్షపు నీటితో జలమ యమైంది. దీంతో సమీప దుకాణాలు, ఇళ్ళు నీట మునిగాయి. రామాలయ పరిసరాలు జలమయం కావడంతో భక్తులు ఇబ్బందులకు లోనయ్యారు. కరకట్ట స్లూయిస్‌లు ఓపెన్ కాకపోవడంతో మురుగునీరు ఎక్కడక్కడే పట్టణంలో నిలిచిపోవడంతో పట్టణమంతా నీటితో నిండిపోయింది. అనంతరం స్లూయిస్‌లు ఓపెన్ చేసి మోటార్ల ద్వారా పట్టణంలోని వర్షపు నీరును గోదావరిలోకి విడి చిపెట్టారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పట్టణంలో కాస్త వర్షం నీరు తొలగించారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ హుటాహుటిన భద్రాచలం చేరుకుని జలమ యమైన ప్రాంతంలో పర్యటించారు. స్థానిక అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణంలో రంగనాయకగుట్టపై ఉన్న కుసుమ హరినాధబాబా ఆలయ మండపం భారీ వర్షంతో కిందకు కుంగటంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గుట్టపై నుంచి బండరాళ్ళు జారి పడ డంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బుధవారం జోరు వర్షం పడింది. చుంచుపల్లి మండలం గరిమలపాడు వద్ద 75.3 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. భద్రాచలం వద్ద 60, లక్ష్మీదేవిపల్లి 55.0, దమ్మపేట 51.5, సుజాతనగర్ 51 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. భద్రాచలం వద్ద క్రమేపీ గోదావరి పెరుగుతోంది. బుధవారం రాత్రి 7 గంటలకు భద్రాచలం వద్ద 35 అడుగుల గోదావరి నీటిమట్టం నమోదైంది. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద నీరు చేరుకుంటోంది.

# నిండుకుండల్లా కృష్ణా ప్రాజెక్టులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 7, ప్రభాతవార్త :** కృష్ణా బేసిన్‌లో వరద ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షం కారణంగా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళ సంతరిం చుకున్నది. జూరాల డ్యాంకు నిరంతరంగా వరద కొనసాగుతున్నది. బుధవారం జూరాల జలాశయానికి 2,70,000 క్యూసెక్కుల వరద చేరగా 39గేట్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 2,68,937 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 21వేల660 క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం



8.850టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ఎడయ కాలువకు 820క్యూసెక్కులు, కుడి కాలువకు 717, ఆర్డీఎస్ కెనాల్‌కు 100, నెట్టెంపాడుకు 750, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి మొత్తంగా 2,93,269 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదైంది.

**ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో..** ఆల్మట్టి డ్యాంకు 2,95,580 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 2,00,000 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టిమట్టం 519.60మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 517.76మీటర్లు, 94.365 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 2,05,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 25గేట్ల ద్వారా 2,00,260 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రాజెక్టునీటిమట్టం 492.25మీ. 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 490.96మీటర్లు, 27.688టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది.

**నిండుకుండలా శ్రీశైలం**

శ్రీశైలం ప్రాజెక్టుకు నిరంతరంగా భారీగా వరద చేరుతున్నది. బుధవారం సాయంత్రం 6గంటలకు జూరాల స్పిల్ వే ద్వారా 2,66,172క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 21,402క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 44,790క్యూసెక్కులు శ్రీశైలానికి వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు, 215.807టీఎంసీలు కాగా ప్రస్తుతం 882.90అడుగులకు చేరగా 203.4290టీఎంసీలకు చేరింది. దీంతో ప్రాజెక్టు 10గేట్లను 12అడుగుల ఎత్తుకు తెరిచి సాగర్‌కు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌస్‌కు 26,911, తెలంగాణ పవర్‌హౌజ్‌కు 37,857క్యూసెక్కుల నీటి విడుదల చేయగా గేట్ల ద్వారా దిగువకు 3,09,890 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నట్ల అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది.



బుధవారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న పిడమర్తి రవి, జిలుకర శ్రీనివాస్, నల్లా సూర్యప్రకాశ్ తదితరులు

# జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి

## ఎస్సీ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ పిడమర్తి రవి

**హైదరాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక కేటగిరీలు కేటాయించాలని, జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ పూర్వ ఛైర్మన్ పిడమర్తి రవి డిమాండ్‌చేశారు. బుధవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విముక్త చిరుతల కచ్చి(విసికె) ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణలో ఉపకులాల కోటా అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. విముక్త చిరుతల కచ్చి కేంద్ర కార్యాలయం కార్యదర్శి బాలసింగం మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు కావాలని కోరే పార్టీగా విసికె రిజర్వేషన్ అంశాన్ని సమర్థిస్తుం దన్నారు. కొన్ని శక్తులు వర్గీకరణ అమలు కాకుండా అడ్డుపడుతున్నాయని ఎమార్పీఎస్ వ్యవస్థాక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ అన్నారు. జనాభాలెక్కలు తేలాలని పసునూరి రవీందర్ అన్నారు.

ఉపకోటాపై బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఛైర్మన్‌నల్లా సూర్యప్రకాశ్ ప్రసంగించారు. కార్యక్రమంలో విసికె సెంట్రల్ కమిటీ నాయకులు నీలవత్తు నెలవన్, రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి ఆనంద్, కోశాధికారి దానబోయిన రవి, కార్యదర్శులు నల్లా రమేశ్, కొయ్యడ కిరణ్, మంచింటి అంజయ్య, చొప్పర కోటేశ్వరరావు, కెయు జాక్ నేతలు డాక్టర్ వీరేందర్, మాదిగ నాయకులు మైస ఉపేందర్, నక్కామహేష్, ప్రముఖ కవి దాసోజు లలిత, ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, పోషం అశోక్, బైండ్లకుల నాయకులు మారపాక మనోహర్, విజయ్, విసికె నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంటలోని జుయెలర్స్ షాపులో భారీ చోరీ

## 45 తులాల బంగారం, 80కిలోల వెండి, లక్షా50వేల రూపాయలు, ఇతర సామాగ్రి అపహరణ

### సందర్శించిన బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్, మేడ్చల్ అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి, ఎసిపి రాములు



తూంకుంటలో కృష్ణ జ్యువెలర్స్ షాపులో భారీ ఎత్తున చోరీ జరగటంతో డిసిపి సురేశ్‌కుమార్, అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి, ఎసిపి రాములు,సిఐ శ్రీనాథ్ సందర్శించి పరిశీలించిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తూంకుంటలోని కృష్ణ జువెలర్స్ షాపులో భారీ ఎత్తున చోరీ జరిగింది. బుధవారం ఉదయం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే మంగళవారం అర్ధ రాత్రి దాటిన తరువాత చోరీ జరిగి ఉంటుందని భావిస్తున్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని తూంకుంట రాజీవ్‌రహదారి పక్కనే ఉన్న కృష్ణ జువెలర్స్ షాపులో భారీ చోరీ జరిగింది. బుధవారం ఉదయం కృష్ణ జువెలర్స్ షాపు యజమాని గణేశ్ శామీర్‌పేట పోలీసులకు షాపులో చోరీ జరిగిన విషయాన్ని సమాచారం అందించటంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసుల, జువెలర్స్ షాపు యజమాని గణేశ్ కథనం ప్రకారం మంగళవారం రాత్రి జువెలర్స్ షాపును యజమాని గణేశ్ బంద్ చేసి వెళ్లినట్లు తెలిపారు. అయితే బుదవారం ఉదయం షాపు చూసేసరికి షెటర్ తాళం విరగొట్టి ఉన్నట్లు, కొంత షెటర్ పైకి లేపి ఉండటంతో చోరి జరిగినట్లు తెలిపారు. ఈ జువెలరీ షాపులో ఉన్న సుమారు 45తులాలబంగారం, 80కిలోల వెండి, లక్షా 50వేల రూపాయల నగదు, మరి కొన్ని వస్తువులు చోరీ జరిగినట్లు తెలిపారు. సుమారు 18లక్షల రూపాయల వరకు బంగారు, వెండి ఆభరణాలు, వస్తువులు,నగదు చోరీ జరిగినట్లు తెలిపారు. అయితే ముగ్గురు దొంగలు చోరీకి పాల్పడినట్లు తెలుస్తుందని పోలీసులు తెలిపారు. అయితే ఈ షాపులో బంగారం, వెండి ఆభరణాల వస్తువులతో పాటు, నగదు చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. రాజీవ్‌రహదారికి పక్కనే ఉన్న కృష్ణ జువెలర్స్‌షాపులో గుర్తు తెలియని దొంగలు పెద్ద ఎత్తున చోరీకి పాల్పడినట్లు తెలిపారు. తూంకుంటలో భారీ ఎత్తున చోరీ జరిగినట్లు సమాచారం అందుకున్న బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్, మేడ్చల్ జోన్ అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి, పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు, శామీర్‌పేట సిఐ శ్రీనాథ్‌లు సందర్శించి చోరీ సంఘటనను పరిశీలించారు. షాపు యజమానిని చోరీ జరిగిన విషయాలపై ఆరా తీశారు. ఈ షాపులో పెద్ద ఎత్తున చోరీ జరిగినందున దొంగలను పట్టుకోవటానికి 5పోలీసు బృందాలను రంగంలోకి దింపినట్లు, త్వరలోనే దొంగలను పట్టుకోవటం జరుగుతుందని మేడ్చల్ అడిషనల్ డిసిపి నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. అయితే దీనిలో ముగ్గురు దొంగలు చోరీచేసినట్లు సిసికెమెరాలను బట్టి తెలుస్తుందన్నారు. సిసి కెమెరాల సిసిపుటేజీలను కూడ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంకా ఎంత మంది దొంగలు ఉన్నారనేది కూడ దర్యాప్తులో తేలనుందని అన్నారు. చోరీ సంఘటనను చేధించటానికి క్లూస్‌టీమ్ పోలీస్ బృందం కూడవచ్చి చోరీ సంఘటన దృశ్యాలపై ఆరా తీసింది. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొనటం జరిగింది. పేట్‌బషీరాబాద్‌ఎసిపి రాములు,శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌ల పర్యవేక్షణలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రాజీవ్‌రహదారికి పక్కనే ఉన్న షాపులో చోరీ జరగటంతో అంతా అవాక్కయ్యారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బందిపోటు ముఠా

## కుల్సుంపురా దోపిడీపై వీడిన మిస్టరీ

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** కుల్సుంపురా పరిధిలో ఈ నెల నాలుగవ తేదీన రాత్రి వేళ జరిగిన దారిదోపిడిపై మిస్టరీ వీడింది. స్విగ్గి బాయ్‌తో పాటు అతని స్నేహితుడిపై దాడిచేసి సెల్‌ఫోన్‌తో పాటు వారి వద్ద వున్న నగదు దోచుకుని, వారిని కత్తితో గాయపరిచిన ఐదుగురు బందిపోట్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా వీరి వద్ద నుంచి దోపిడికి గురైన సెల్‌ఫోన్‌తో పాటు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీ ంద్ర బుధవారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల నాలుగవ తేదన కుల్సుంపురా పరిధిలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో ఆర్డర్ డెలివరి చేసేందుకు స్విగ్గి డెలివరి బాయ్ అ తని స్నేహితుడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యన ఐదుగురు నేరగాళ్లు వారిని అడ్డగించి సెల్‌ఫోన్‌ను, వారి వద్ద వున్న నగదును దోచుకున్నారు. ప్రతిఘటి ంచిన ఇద్దరిని బందిపోట్లు కత్తితో గాయపరిచారు. దీంతో బాధితులు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. దీనిపై రంగంలో దిగిన సౌత్..వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందంతో పాటు కుల్సుంపురా పోలీసులు ఘటనా స్థలంతో పాటు సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలిం చగా కొన్ని ఆధారాలు లభించాయి. వీటి ఆధారంగా ఈ దోపిడికి పాల్పడింది పురానాపూల్ పార్థివాడకు చెందిన చౌకత్ ఆకాష్ (20) (ఇతను ఓ నేరగాడు. రౌడీషీటర్. ఇతనిపై హత్య కేసుతో పాటు డ్రగ్స్ కేసు కూడా వుంది)తో పాటు ఇతని స్నేహితులు పాతబస్తీలోని లాల్ దర్వాకజకు చెందిన పార్చ విశాల్ సింగ్ (21), హరీబౌలికి చెందిన బిరిదర్ కిషన్‌రావు రోహిత్ (25), సీతాఫల్‌మండికి చెందిన సాకత్ జితేందర్ (19), లంగర్‌హౌజ్‌కు చెందిన గున్నాల ప్రదీప్ (20)గా తేలింది. ఈ ఐదుగురు క లిసి స్విగ్గి బాయ్‌తో పాటు అతని స్నేహితుడిపై దాడిచేసి దారి దోపిడికి పాల్పడినట్లు తేలింది. ఈ ఐదుగురిని మంగళవారం రాత్రి అరెస్టు చేయగా వారి వద్ద దోపిడి స మయంలో వాడిన కత్తితో పాటు సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం కుల్సుంపురా పోలీసులకు అప్పగించారు.

# చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓవ్యక్తి ఆసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం చంద్రాయతండాకు చెందిన మలోతు వాసు (32) బోడుప్పల్‌లో ఉంటున్నాడు. గత నెల 29న మధ్యాహ్నం 2 గంటలకు ఘట్‌కేసర్-కుశాయిగూడరోడ్డులోని ఓఆర్ఆర్ అండర్‌పాస్ వద్ద ఆసిడ్ తాగి ఆత్మహత ్యకు యత్నించాడు. స్థానికులు గమనించి పోలీసులకు, అంబులెన్సుకు సమాచారం ఇవ్వడంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 6న వాసు మృతిచెందాడు. ఆర్థిక సమస్యలతోనే వాసు ఆత్మహత్య చేసుకున్నాడని కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు.

# ఉస్మానియా, గాంధీలో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

## 9న ఇంటర్వ్యూలు, 14న నియామక ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** వైద్య, ఆరోగ్య శాఖలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో టీచింగ్ ఫ్యాకల్టీ కొరత నేపథ్యంలో ఆయా ఆసుపత్రుల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. కాంట్రాక్టు ప్రాతిపదికన వివిధ స్థాయిల్లో 235 డాక్టర్ల నియామకాలను వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టనుంది. ఇందులో భాగంగా ఉస్మానియా ఆసుపత్రిలో ప్రొఫెసర్లు 8, అసోసియేట్ ప్రొఫెసర్లు 23, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 111, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 33 మొత్తంగా 175 పోస్టులను భర్తీ చేస్తారు. అలాగే, గాంధీ ఆసుపత్రిలో ప్రొఫెసర్లు 3, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 29, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 29, ట్యూటర్లు మొత్తం 60 పోస్టులను భర్తీ చేస్తారు. ఈ పోస్టులకు గాను ఈనెల 9న ఇంటర్వ్యూలను నిర్వహించి, 12న ధ్రువపత్రాలను పరిశీలిస్తారు. 13న అభ్యంతరాలను పరిశీలించి 14న ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తారు.

ఈ నియామకాలు వాకిన్ ఇంటర్వ్యూ ద్వారా పూర్తి చేయాలని ఉత్తర్వులలో వెల్లడించారు. ఈనెల 9న ఉదయం 10.30 గంటలకు గాంధీ మెడికల్ కాలేజ్ పరిపాలన విభాగంగా డీఎంఈ సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. అదే రోజు ఉదయం 10.30 గంటలకు ఉస్మానియా మెడికల్ కాలేజ్ అకడమిక్ బ్లాక్‌లో కమిషనర్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ సమక్షంలో ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఈ నియామకాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధికారులను ఆదేశిం చారు. మంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఎంఈ, వైద్య విధాన పరిషత్ కమిషనర్‌లను నోడల్ అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కబ్జాదారుల ఆగడాలకు రైతు బలి

## పెట్రేగిపోతున్న భూకబ్జాదారులు పట్టించుకోని పోలీసులు

### సంచలనం కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు



ఏలేటి వెంకటరెడ్డి(ఫైల్)

**ఖమ్మం రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** భూకబ్జాదారుల ఆగడాలకు ఖమ్మంజిల్లాలో మరో రైతు బలి అయ్యాడు. జులై 2న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం పొద్దుటూరులో బోజడ్ల ప్రభాకర్ అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మరవకముందే రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాలో ఏలేటి వెంకటరెడ్డి(46) తన పొలం వద్దనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాకు చెందిన ఏలేటి వెంకటరెడ్డి, భూపాల్‌రెడ్డి అనే అన్నదమ్ములు ఉన్నారు. వీరి వాటాకు వచ్చిన భూమిలో వెంకటరెడ్డి తమ్ముడు భూపాల్‌రెడ్డి అనే రైతు అదే గ్రామానికి చెందిన జాటోత్ వీరన్నకు ఎకరం భూమిని విక్రయించాడు. డబ్బులు చెల్లింపులో అలసత్వం వహించి విడతల వారీగా చెల్లిస్తూ భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా గతంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. సరిహద్దుల విషయంలో మరో మారు తప్పుడు పత్రాలు సృష్టించి సంతకాలు తీసుకొని ఆ భూమిని తన వశం చేసుకునేందుకు ప్రయత్నించాడు. వీరన్న ఆగడాలు తట్టుకోలేక భూపాల్‌రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై 2021లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈక్రమంలో జాటోతు వీరన్న కొనుగోలు చేసిన భూమి సాగుకు అనుకూలంగా లేదని భావించి, భూపాల్‌రెడ్డి అన్న వెంకటరెడ్డి భూమిని దాదాపు అరఎకరం మేర సరిహద్దు భూమిని కబ్జా చేసి సాగు చేయటం ప్రారంభించాడు. దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన వెంకటరెడ్డిపై ఎస్సీ,ఎస్టీ, అట్రా సిటీ కేసు నమోదు చేయించాడు. పలుధపాలు దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. వీరన్నపై పోలీసులు పలు సెక్షన్ల కింద గతంలో కేసులు నమోదు చేశారు. ఈ వివాదంలో ఇరువురు కూడా కోర్టును ఆశ్రయించి ఎవరికి వారుగా పై చేయి సాధించారు. ఈ వివాదం దాదాపు గత 10 సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. ఈ నెల నాలుగో తేదిన ఆదివారం ట్రాక్టర్ సహాయంతో తను ఆక్రమించిన భూమిని దున్నేందుకు వీరన్న సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెంకటరెడ్డి తన పొలానికి వచ్చి చూడగా అప్పటికే ట్రాక్టర్ సహాయంతో వీరన్నతో పాటు అతని కుటుంబ సభ్యులు నాట్లు వేసే పనిలో నిమగ్నమే ఉన్నారు. ఆ పనులను ఆపమని వెంకటరెడ్డి వేడుకున్నా వారు వినలేదు. దీంతో మనస్థాపానికి గురైన వెంకటరెడ్డి తన పొలంలో ఉన్న పురుగుల మందు తాగి సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. తన చావుకు జాటోత్ వీరన్న అతని కుటుంబ సభ్యులేనని, పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తన సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ నెల 4న పురుగుల మందు తాగిన వెంకటరెడ్డి మూడు రోజులు పాటు ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వెంకట్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ఖమ్మం రూరల్ పోలీసులు జాటోత్ వీరన్నతో పాటు మరో ఆరుగురుపై 306రెడ్‌విత్, 447,427సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రూరల్ పోలీసులు తెలిపారు.

# పోలీసులకు సవాల్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు

## ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయినా అరెస్టుపై కొరవడిన స్పష్టత

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది. ఈ కేసు వెలుగులోకి వ చ్చి ఐదు నెలలు దాటడం, అమెరికాలో తలదాచుకున్న నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావుల అరెస్టుకు ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసినా పోలీసుల వైఖరిపై స్పష్టత కొరవడింది. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ అయి రెండు వారాలు దాటినా ఈ విషయంలో తదుపరి చర్యలేమిటనేది తెలియరావడం లేదు. ఇందులో అనారోగ్యంతో వున్న తాను ఇప్పట్లో భారత్‌కు వచ్చేది లేదని ప్రభాకర్ రావు తెగేసి చెప్పగా ఆరోగ్యంతోనే వున్న శ్రవణ్‌రావును ఎందుకు రప్పించలేక పోవడం వెనుక కారణాలేమిటో అధికారులే చెప్పాలి. కేసు విచారణలో పోలీసులకు దర్యాప్తు కొనసాగేకొద్దీ చిక్కులు, సమస్యలు పెరిగిపోతున్నాయి. ఈ ఏడాది మార్చి నెల మొదటి వారంలో ఈ కేసు వెలుగు చూడడం తెలిసిందే. ఈ కేసులో మొదట ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావును అరెస్టు చేయగా ఆ తరువాత అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్న, అనంతరం హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధా కిషన్ రావులను అరెస్టు చేయడం విదితమే. వీరంతా నాలుగు నెలలకు పైగా చంచల్‌గూడ జైల్లో వున్నారు. ఈ నలుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించి అనేక విషయాలపై సమాచారం సేకరించారు. దీని తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావుల పాత్ర వుందని నిర్ధారించారు. అయితే అప్పటికే అమెరికాకు ఉడా యించిన వీరిని వెనక్కు రప్పించేందుకు లుకవుట్ నోటీసులు జారీ చేసి, హైదరాబాద్‌లో వున్న వారి బంధువులతో మాట్లాడి, ఒత్తిడి తెచ్చి నా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో వీరిని భారత్‌కు రప్పించేందుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ కోసం మొదట కోర్టు నుంచి అరెస్టు వారంట్ తీసుకుని, ఆ త రువాత సిబిఐ సహకారంతో ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ కార్యాలయానికి లేఖను సిబిఐ ద్వారా పంపిన రాష్ట్ర పోలీసులు రెండు వారాల క్రితం రెడ్ కార్నర్ నోటీసు వచ్చే లా చూడగలిగారు. అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు ఇంటర్‌పోల్ జారీ చేసిన రెడ్ కార్నర్ నోటీసుతో ఒక పోలీసు బృందం ఆ దేశానికి వెళ్లినట్లు అధికారులు చెబుతున్నా వారు ఇంతకాలం అక్కడ ఏం చేస్తున్నారనేది తెలియరావడం లేదు. అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఇక్కడి నుంచి వెళ్లిన పోలీసు బృందం అరెస్టు చేసిందా? లేదా? ఆఖరుకు వారి ఆచూకీ అయినా కనుగొందా? అనే వివరాలు కూడా వెలుగు చూడడం లేదు. మరోవైపు ప్ర భాకర్ రావు తన న్యాయవాదితో హైదరాబాద్ పోలీసులతో పాటు కోర్టులో తాను అనారోగ్యంతో బాధప డుతున్నందున ఇప్పట్లో విచారణకు రాలేనని చెబుతూ వస్తున్నారు. ప్రభాకర్ రావు పంపిన లేఖలను పరిశీలిస్తే ఆయన మరో ఐదారు నెలల దాకా భారత్‌కు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఆయనతో పాటు అమెరికాలో వున్న శ్రవణ్ రావు విషయంలో పోలీసుల వైఖరి ఏమిటన్నదీ తెలియరావడం లేదు.

**కోర్టుకు ఆధారాలు సమర్పించడంలో మరింత ఆలస్యం...ఎఫ్ఎస్ఎల్ నుంచి అందని ఆధారాలు**

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు వెలుగు చూసిన వివరాలు, అరెస్టయిన నిందితులకు ఇందులో వున్న పాత్రపై పోలీసులు నాంపల్లి కోర్టుకు ఛార్జిషీట్‌ను సమర్పించారు. అయితే ఈ ఛార్జిషీట్‌లో తప్పులు వుండడంతో పలుమార్లు వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది. ఇలా ఎందుకు జరిగిందనే దానిపై ప్రాసిక్యూషన్ విభాగం అధికారులు సమాధానం చెప్పాల్సి వుంది. తమను అరెస్టు చేసి వంద రోజులో దాటినా ఇప్పటి వరకు కోర్టుకు పూర్తి వివరాలతో ఛార్జిషీట్ దాఖలు చేయనందున వెంటనే డిఫాల్డ్ బెయిల్ ఇవ్వాలని నలుగురు నిందితులు కోర్టును కోరారు. అయితే వీరి పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. అయితే దీనిపై నిందితుల తరపున వాదించిన డిఫెన్స్ న్యాయవాది మరోమారు కోర్టును ఆశ్రయించేందుకు నిర్ణయించారు. మరోవైపు ఈ కేసులో పోలీసులు ఇప్పటి వరకు పూర్తి ఆధారాలను కోర్టుకు ఇవ్వలేక పోవడ ం గమనార్హం. ఫోన్ ట్యాపింగ్‌లో కీలకమైన హార్డ్ డిస్క్‌ల విధ్వంసం, కంప్యూటర్ల కాల్చివేత, అందులోని డాటాను ధ్వంసం చేయడం ముఖ్యమైనవి. ధ్వంసమైన కంప్యూటర్లను, హార్డ్ డిస్క్‌లలో గతంలో వున్న సమాచారాన్ని తిరిగి రప్పించేందుకు ఎఫ్ఎస్ఎల్ సహాయాన్ని పోలీసులు తీసుకున్నారు. పోలీసులకు సహకరించేందుకు రంగంలో దిగిన ఎఫ్ఎస్ఎల్ ధ్వంసమైన కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌లను తీసుకుని విశ్లేశించసాగింది.

## 'స్వీటీ నాటీ క్రేజీ' లాంఛనంగా ప్రారంభం

త్రిగుణ్, శ్రీజిత ఘోష్ కాంబోలో అరుణ్ విజువల్స్ బ్యానర్‌మీద ఆర్.అరుణ్ నిర్మించిన చిత్రం 'స్వీటీ నాటీ క్రేజీ'. ఈ మూవీకి రాజశేఖర్.జి దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు అతిథుల సమక్షంలో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. త్రిగుణ్, శ్రీజిత ఘోష్, ఇనయ, రాధ, అలీ, రఘు బాబు, రవి, ప్రముఖ పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని బుధవారం ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి అలీ క్లాప్ కొట్టగా, దామోదర్ ప్రసాద్ స్క్రిప్ట్ అందచేయగా, బెక్కెం వేణు గోపాల్ దర్శకత్వంవహించారు. అనంతరం మీడియాతో హీరో త్రిగణ్ మాట్లాడుతూ, అరుణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అరుణ్ విజువల్స్ మీద రాజశేఖర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీజిత, ఇనియలు ఇందులో మంచి పాత్రలుంటాయి. టైటిల్‌కు తగ్గట్టుగా స్వీటీ, నాటీ, క్రేజీలా ఉంటాయి. నాకు ఇంత వరకు కామెడీ చిత్రాలు బాగా వర్కౌట్ అయ్యాయి. కథతో మొదలైన నా ప్రయాణానికి మీడియావారు సపోర్ట్ అందించారు అని అన్నారు. నటుడు రఘుబాబు మాట్లాడుతూ, త్రిగుణ్ ద్విభాష చిత్రంగా ఈ మూవీని చేస్తున్నారు. తెలుగులో నేను నటిస్తున్నాను. తమిళంలో నాపాత్రను రవి చేస్తున్నారు. ఈ చిత్రం మంచి సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నాను అని అన్నారు. నటుడు రవి మరియ మాట్లాడుతూ, తమిళంలో నేను ఎన్నో చిత్రాల్లో నటించాను. దర్శకత్వం వహించాను. ఖుషీ, నాని చిత్రాలకు కో డైరెక్టర్‌గా పనిచేశాను. ఇప్పుడు ఈచిత్రంలో నేను ఓమంచి పాత్రను పోషిస్తున్నాను అని అన్నారు. హీరోయిన్ ఇనియ మాట్లాడుతూ, నాకు తెలుగు అంతగా రాదు. ఈ సినిమా అయ్యేలోపు నేర్చుకుంటాను. ఇది నాకు 45వ సినిమా. ఇందులో నేను నందిని అనే మంచిపాత్రను చేస్తున్నాను. ఈ చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉంది అన్నారు. హీరోయిన్ రాధ మాట్లాడుతూ, నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. ఇనియతో నేను తమిళంలో చేశాను. త్రిగుణ్‌తో నటించడం ఆనందంగా ఉంది. ఇది నాకు రీఎంట్రీలా అనిపిస్తోంది. మా సినిమాను అందరూ ఆదరించండి అని అన్నారు. హీరోయిన్ శ్రీజిత్ ఘోష్ మాట్లాడుతూ, ఇలాంటి సినిమాలో నటిస్తుండడం మొదటి సారి. ఓ నటిగా అన్ని రకాల పాత్రలను, సినిమాలను చేయాలని ఈ చిత్రాన్ని ఎంచుకున్నాను.



## వయనాడ్ బాధితులకు ప్రభాస్ రూ.2కోట్ల విరాళం

సమాజంలో ఏ విపత్తు జరిగినా తక్షణమే స్పందిస్తుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. పెద్ద మనసుతో భారీగా విరాళం ఇస్తుంటారు. కేరళలోని వయనాడ్‌లో జరిగిన ప్రకృతి విపత్తు బాధితులకు ఆపన్న హస్తం అందించారు ప్రభాస్. కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్నహస్తం అందిస్తున్నారు. వయనాడ్ బాధితుల సహాయార్థం కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు 2 కోట్ల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు ప్రభాస్. దీనిపై సినీప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రభాస్ తెలియచేసారు. ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలు ధైర్యంగా ఉండాలని, వారికి మనమంతా అండగా ఉండాలని ప్రభాస్ కోరారు.





శ్రద్ధా కపూర్ నయా లుక్

## 'విఎస్13' ప్రీ లుక్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన 13వ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. దసరాతో భారీ బ్లాక్ బస్టర్ అందించిన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నం.8గా వస్తున్న ఈ చిత్రం గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో హై బడ్జెట్‌తో రూపొందనుంది. నూతన దర్శకుడు శ్రీధర్ గంటా రచన, దర్శకత్వం వహిస్తున్న విఎస్ 13 విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే యూనిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామా. విశ్వక్ పవర్ ఫుల్ ఐపిఎస్ ఆఫీసర్‌గా ప్రీ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫైర్ బ్యాక్ డ్రాప్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై క్యురియాసిటీని క్రియేట్ చేసింది. ఎవ్రీ యాక్షన్ ఫైర్స్ ఎ రియాక్షన్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. విఎస్ 13లో టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. తంగలాన్ ఫేమ్ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీని నిర్వహించనుండగా, కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చనున్నారు. తారాగణం: విశ్వక్ సేన్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: శ్రీధర్ గంటా, నిర్మాత: సుధాకర్ చెరుకూరి, బ్యానర్: ఎస్ఎల్‌వి సినిమాస్ డివోపి: కిషోర్ కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, పిఆర్‌వొ: వంశీ-శేఖర్.



## డబుల్ బ్లాక్ బస్టర్ 'డబుల్ ఇస్మార్ట్'

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్‌లో మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ గ్రాండ్‌గా నిర్మించిన ఈ సినిమాలో రామ్ పోతినేనికి జోడీగా కావ్య థాపర్ నటించింది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కావ్య థాపర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



హీరోయిన్ కావ్య థాపర్

**'డబుల్ ఇస్మార్ట్' ప్రాజెక్ట్స్‌లోకి ఎలా వచ్చారు?**

పూరి, ఛార్జిని కలిసి ఆడిషన్స్ ఇచ్చాను. నా ఆడిషన్ వారికి నచ్చింది. అయితే ఆ సమయంలో ఓ చిన్న యాక్సిడెంట్‌గా కారణంగా కాస్త వెయిట్‌పెరిగాను. కొంచెం వెయిట్ తగ్గమని చెప్పారు. రెండు నెలలు హార్డ్ వర్క్ చేసి వెయిట్ తగ్గాను. పూరి క్రియేట్ చేసిన క్యారెక్టర్‌కి ఫిట్ అయ్యాను అన్నారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

ఇందులో నా క్యారెక్టర్ చాలా బోల్డ్ అండ్ స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఏదైనా సొంతంగా నేర్చుకునే అమ్మాయి. తను చాలా స్మార్ట్, అదే సమయంలో తనలో ఇన్నోసెన్స్ కూడా ఉంటుంది అన్నారు.

**రామ్‌తో డ్యాన్స్ చేయడం ఎలా అనిపించింది?**

అదొక బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. సాంగ్ షూట్‌లో ఫస్ట్ డే మార్నింగ్ సిక్ అయ్యాను. చాలా ఎనర్జీ, పవర్ కావాల్సిన సాంగ్ అది అన్నారు.

**సంజయ్ దత్‌తో మీకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి?** ఉన్నాయి. ఆయనతో వర్క్ చేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్‌పీరియన్స్. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను అన్నారు.

**పూరి నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?**

ఓర్పుగా ఉండడంతో పాటు చాలా విషయాలు ఆయన నుంచి నేర్చుకున్నాను. ఆయన విజన్ చాలా క్లియర్‌గా ఉంటుంది అన్నారు. **ఛార్మితో కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** ఛార్మి బాస్ లేడీ. నన్ను చాలా కేరింగ్‌గా చూసుకున్నారు. తను పవర్ హౌస్. చాలా ఫ్రెండ్లీగా ఉంటారు అన్నారు.

**ఇస్మార్ట్ శంకర్ పెద్ద హిట్ అయ్యింది. డబుల్ ఇస్మార్ట్ ఎలా ఉండబోతోంది?**

డబుల్ ఇస్మార్ట్ డబుల్ బ్లాక్ బస్టర్ ఉంది. ఇస్మార్ట్ శంకర్‌కి దీనికి కంపారిజన్ లేదు అన్నారు.

**డబుల్ ఇస్మార్ట్ మీ ఫేవరేట్ సాంగ్?** మార్ ముూత ఛోడ్ చింతా, స్టెప్పా మార్ నా ఫేవరేట్.

**డబుల్ ఇస్మార్ట్ హిందీలో కూడా రిలీజ్ అవుతుంది కదా నీ ఫీలింగ్ ఎలా ఉంది?**

డబుల్ ఇస్మార్ట్ స్ట్రయిట్‌గా హిందీలో రిలీజ్ కావడం చాలా ఎక్సయిటింగ్ ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు.

**ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉంది?**

నాకు యాక్షన్ రోల్స్ చేయాలని ఉంది. యాక్షన్ చేయడం చాలాఇష్టం. అలాగే అడ్వంచరస్ మూవీ చేయాలని ఉంది.

## 'ధూం ధాం' ఫోర్త్ సింగిల్

చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. ధూం ధాం సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా వచ్చే నెలలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ధూం ధాం సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్‌గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లె పూల టాక్సీ', 'మాయా సుందరి', 'టమాటో బుగ్గల పిల్ల'..పాటలు పాట చాట్ బస్టర్స్ అయ్యాయి. బుధవారం ధూం ధాం సినిమా ఫోర్త్ సింగిల్ కుందనాల బొమ్మను దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు విడుదల చేశారు. గోపీ సుందర్ మంచి బీట్‌తో కంపోజ్ చేసిన కుందనాల బొమ్మ పాటకు 'సరస్వతీ పుత్ర' రామజోగయ్య శాస్త్రి అందమైన సాహిత్యాన్ని అందించారు. సింగర్ శ్రీకృష్ణ పాడారు అందమైన కుందనాల బొమ్మరా అన్నమయ్య కీర్తనల్లే ఉందిరా..పద్ధతైన పారిజాత పువ్వురా నేనంటే ఇష్టమంటోందిరా అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. నటీనటులు: చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్, సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్ నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు.



## ఆగస్టు 9న 'పాగల్ వర్సెస్ కాదల్'

విజయ్ శంకర్, విషిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'పాగల్ వర్సెస్ కాదల్'. ఈ చిత్రాన్ని శివత్రి ఫిలింస్ బ్యానర్‌పై పడ్డాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. బ్రహ్మాజీ, షకలక శంకర్, ప్రశాంత్ కూఛిబొట్ల, అనూహ్య సారిపల్లి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ మీట్‌ను హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ, మీడియా మిత్రులకు నమస్కారం. మా పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ప్రెస్ మీట్‌కు వచ్చినందుకు థాంక్స్. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా మీ ముందుకు వస్తోంది. ఈ సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. కార్తీక్ ఇన్నోసెంట్ అబ్బాయి. తన ప్రేయసి ప్రియతో ఇబ్బందులు పడుతుంటాడు. పాగల్ వర్సెస్ కాదల్ సినిమా ప్రేమలో ఉన్న ప్రతి లవర్ రిలేట్ చేసుకునేలా ఉంటుంది. ప్రియ పాత్రలో విషిక అద్భుతంగా నటించింది. ఈ నెల 9న థియేటర్స్‌లోకి వస్తున్న మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ విషిక మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పాగల్ వర్సెస్ కాదల్ సినిమాలో నేను ప్రియ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నాను. బాయ్ ఫ్రెండ్‌ను తన తన అనుమానంతో ఇబ్బందులు పెడుతుంటుంది. నా క్యారెక్టర్ చూసి మేము బాయ్ ఫ్రెండ్స్‌ను ఇంత ఇబ్బంది పెట్టం అని అమ్మాయిలు అనుకుంటారు. నేను నటించిన కమిటీ కుర్రాళ్లు సినిమాతో పాటు పాగల్ వర్సెస్ కాదల్ కూడా ఒకే డేట్‌కు ఈ నెల 9న రిలీజ్ అవుతున్నాయి. నా కెరీర్‌లో మర్చిపోలేని సందర్భం ఇది. మా పాగల్ వర్సెస్ కాదల్ సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా అని అన్నారు. నటీనటులు: విజయ్ శంకర్, విషిక, బ్రహ్మాజి, షకలక శంకర్, ప్రశాంత్ కూఛిబొట్ల, అనూహ్య సారిపల్లి, ఆద్విక్ బండారు తదితరులు.



## 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ షురూ

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ తెలుగు కదాతో అలరించబోతున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. నీరజ కోన, సిద్దు స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకుని పర్ఫెక్ట్ స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న తెలుసు కదా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇది 30 రోజుల పాటు సాగే క్రూషియల్ షెడ్యూల్. ఇందులో టాకీ సీన్స్, మ్యూజిక్ నంబర్స్ షూట్ చేస్తున్నారు. రాశీ ఖన్నా మొదటి రోజు షూటింగ్‌లో సిద్దూతో కలిసి జాయిన్ అయింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు.



సిద్దూ జొన్నలగడ్డ తన పాత్ర కోసం స్టైలిష్ మేకోవర్ కావడం, ఇంటెన్స్ ప్రీ-ప్రొడక్షన్ మూవీ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ను సూచిస్తుంది. నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ సినిమాని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం అందించగా, జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని హ్యాండిల్ చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఎడిటర్. బిజి ప్రొడక్షన్ డిజైనర్లలో ఒకరైన అవినాష్ కొల్లా ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్. శీతల్‌శర్మ కాస్ట్యూమ్స్ డిజైన్ చేస్తున్నారు. నటీనటులు: సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్ష.

## 'మోడరన్ మాస్టర్స్' ఎస్ఎస్ రాజమౌళి

శాంతినివాసం

సీరియల్ నుంచి ఆస్కార్ గెలుపు వరకు దర్శకధీరుడు రాజమౌళి అద్భుత సినీ ప్రయాణం చేస్తున్నారు. ఆయన కెరీర్‌లోని ముఖ్య ఘట్టాలకు అద్దం పట్టేలా ప్రముఖ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ మోడరన్ మాస్టర్స్ డాక్యుమెంటరీ రూపొందించింది. ఈ నెల 2వ తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న మోడరన్ మాస్టర్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. కెరీర్ ప్రారంభంలో ఒక ప్యాషనేట్ యంగ్ డైరెక్టర్‌గా, ఆ తర్వాత లార్జర్ దేన్ లైఫ్ మూవీస్ తెరపైకి తీసుకొచ్చిన బిగ్ డైరెక్టర్‌గా, ఆర్ఆర్ఆర్‌తో ఆస్కార్ గెలిచి అంతర్జాతీయంగా ఫేమ్ తెచ్చుకున్న మోస్ట్ సెలబ్రేటెడ్ ఇండియన్ డైరెక్టర్‌గా రాజమౌళి కెరీర్‌లోని ప్రతి దశను అందంగా చూపించింది మోడరన్ మాస్టర్స్. అప్లాజ్ ఎంటర్‌టైన్ మెంట్, ఫిల్మ్ కంపానియన్ ఈ సిరీస్‌ను నిర్మించాయి. రాఘవ్ కన్నా దర్శకత్వం వహించారు. మోడరన్ మాస్టర్స్‌లో సినిమా మేకింగ్ పట్ల ఎస్ఎస్ రాజమౌళి ప్రత్యేకత, అంకితభావం గురించి ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానా, బాలీవుడ్ డైరెక్టర్ కరణ్ జోహార్, హాలీవుడ్ ఫేమస్ ఫిల్మ్ మేకర్స్ రూసో బ్రదర్స్, జేమ్స్ కామెరూన్ చెబుతూ ప్రశంసలు అందచేశారు.





# ఆమె సేవలను 'బ్రిక్స్' మెచ్చింది !

వారిది విశాఖపట్నం నాన్న రెహమాన్ లారీ డ్రైవర్, అమ్మ మదీనాబీబీ చికెన్ దుకాణం నడుపుతారు. పేద కుటుంబం నిరక్షరాస్యులు అయినా ఆ తల్లిదండ్రులు ఎక్కడా వెనకడుగు వేయలేదు. పిల్లలను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు.. వారి కృషి ఊరికే పోలేదు. కుమార్తెల్లో ఒకరైన ఆయేషా ఆ కుటుంబప్రతిష్ఠను మరో స్థాయికి తీసుకెళ్లారు. బ్రిక్స్ దేశాల యూత్ సమ్మిట్లో పాల్గొని అందరి ప్రశంసలందుకున్నారు. తన ప్రస్థానం గురించి అడిగితే ఆమె ఇలా చెబుతారు..

మేం ముగ్గురమ్మాయిలం. అమ్మ నాన్న చదువుకోలేదు. మాకు సొంతిల్లు కూడా లేదు. కానీ నాన్న మమ్మల్ని చదువుకోవాలని నిరంతరం ప్రోత్సహించేవారు. ప్రభుత్వ స్కూళ్లలోనేచదివినా మాకు ఎలాంటిలోటూ రానిచేనచవారు కాదు. పెద్దక బిటెక్, రెండో అక్క ఎంబిఎ చదివారు. నేను విసయనగరం కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయంలో పిజి చదివా. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి సీటు సాధించా. అంత పెద్ద చదువులు చదివించలేని అమ్మానాన్నలను కష్టపెట్టలేక ఫెలోసిప్‌తో సర్దుకుంటానని వారికి చెప్పి వచ్చా. అన్నట్లుగానే ఇప్పటికీ ఇంటి నుంచి డబ్బులు తీసుకోలేదు. నా ఫెలోసిప్ డబ్బులనే సరిపెట్టుకున్నా.

పిహెచ్‌డి చేస్తున్నప్పుడే విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించాను దానికో నేపథ్యం ఉంది. డిగ్రీ చదువుతున్న సమయంలో ఫీజు రీలయంబర్స్‌మెంట్ నిలిచిపోతే ఎబివిపి కార్యకర్తలు మా తరఫున పోరాడారు. నాకూ అలా అందరి తరఫున నిలబడాలని, నాయకురాలిగా ఎదగాలని అనిపించేది. సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చాక దానికో రూపం వచ్చింది. ఎబివిపి సభ్యత్వం తీసుకుని సంస్థాగత కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనేదాన్ని. హెచ్‌సియూలో ఎబివిపిలో చేరిన ఏకైక ముస్లిం అమ్మాయిని నేనే. చదువుకుంటూనే యూనివర్సిటీ తరఫున పలు సామాజిక సేవా కార్యకలాపాల్లో పాల్గొన్నాను. మానవ హక్కులు, రుతుక్రమం సమయంలో పాటించాల్సిన శుభ్రత గురించి మురికివాడల్లో ప్రచారం చేశాను. మహిళా సాధికారత కోసం మిషన్ సహస్రి కింద పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాను. అటు చదువునూ ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నేను మాత్రమే ఎంపికయ్యాను. యూత్ కమ్యూనిటీ సర్వీసెస్, వాలంటరీ వర్క్‌లపై నన్ను బ్రిక్స్ సదస్సు అభినదించింది. వివిధ విషయాలపై నా ప్రతిపాదనలను కేంద్ర మంత్రి రక్షా ఖాడ్సే కూడా ప్రశంసించారు. ఇంట్లో ముగ్గురూ ఆడపిల్లలే.. ఒక్క కొడుకు లేడని తలోకరకంగా మాట్లాడేవారు వాటిని పట్టించుకోకుండా నాన్న ప్రోత్సహించేవారు. సొంతంగా ఎన్జీవో ఏర్పాటుచేయాలని పిహెచ్‌డిలో చేరినప్పుడే నిశ్చయించుకున్నా.

# ఓటమి ఎరుగని నేత హసీనా..

**షేక్ హసీనా.. ప్రస్తుతం ప్రపంచమంతా వినిపిస్తోన్న పేరు. బంగ్లా జాతిపిత కూతురుగా ప్రపంచంలోనే అత్యధిక కాలం ఏలిన మహిళా దేశానేతగా. బంగ్లాదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఐరన్ లేడీగా.. ఎన్నో కీర్తికిరీటాల్ని సొంతం చేసుకున్న నాయకురాలు. నాన్న నమ్మిన్న సిద్ధాంతాలకు కట్టుబడి.. స్వదేశం కోసం ఆమె అలుపెరుగని పోరాటమే చేశారు!**

అది ఆగస్టు 15, 1975 ఢాకా నగరం అప్పుడే నిద్రలేస్తోంది. ఆకస్మాత్తుగా బుల్లెట్ల శబ్దం. అదెక్కడో కాదు, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ వ్యక్తిగత నివాసంలోనే. ఆర్మీ ఇంటిని చుట్టుముట్టిందని ఆ కుటుంబానికి అర్థమైంది. అంతా ఒక గదిలో దాక్కున్నారు. కాల్పులు నిలిచిపోయాయనుకుని ఆయన బయటకు వచ్చారు. వెంటనే ఆర్మీ అధికారులు ఆయన్ని చుట్టుముట్టి, బుల్లెట్ల వర్షం కురింపిచారు. 18 తూటాలు శరీరాన్ని ఛిద్రం చేశాయి. ముజిబుర్ రక్తపు మడుగులో పడిపోయారు. కుటుంబంలో అందరూ చనిపోయారు. కానీ, ఈ మారణకాండ నుంచి ఆయన ఇద్దరు కూతుళ్లూ తప్పించుకున్నారు. ఎందుకంటే వాళ్లిద్దరూ అప్పుడు జర్మనీలో ఉన్నారు. వారిలో ఒకరే బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా. బంగ్లాదేశ్ రాయబారి, తన కుటుంబ మరణవార్త వినిపించిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి గురయ్యారు. అప్పటి నుంచీ హసీనా జీవితం మారిపోయింది. అలాంటి పరిస్థితుల నుంచి బంగ్లా ప్రధాని అయ్యేవరకూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు హసీనా. ఐదుగురు పిల్లల్లో పెద్దవారు హసీనా. 1947లో తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)లో జన్మించారు. తండ్రి అప్పటికే రాజకీయనాయకుడు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో చురుగ్గా ఉండేవారు. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం అనేకసార్లు ఆయన్ని అరెస్టు చేసింది. అందుకే హసీనా, ఆమె తోబుట్టువులకు అందరి పిల్లల్లా నాన్నతో కూర్చొని సరదాగా కబుర్లు చెప్పే అనుభూతులే లేవు. తండ్రి ముజిబుర్, పాకిస్థానీ డిక్టేటర్ల గురించి చెప్పిన విషయాలూ, ఆయన్ను జైలుపాలు చేయడం..లాంటి పరిస్థితులు చిన్నారి హసీనాను ఆలోచింపజేసేవి. పాకిస్థాన్ మీద వ్యతిరేకతను పెంచాయి. ఢాకా యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లోనే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారు హసీనా. 1967లో న్యూక్లియర్ సైంటిస్ట్ వాజీద్ మియాను



పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. అప్పటికి బంగ్లాదేశ్ ఉద్యమం మరింత బలం పుంజుకుని 1971లో భారత్ సాయంతో బంగ్లా స్వతంత్ర దేశంగా ఏర్పడింది.

.. ద్వేషం పెంచుకోలేదు!.. నాన్న బంగ్లా అధ్యక్షుడు అయ్యారు. అంతా బావుంది కదా అనుకుని జర్మనీలో ఉననన భర్త దగ్గరకు వెళ్లిపోయారు హసీనా. 1975 జులైలో కుటుంబమంతా తనను చూడ్డానికి వచ్చారు. అయితే, అదే వాళ్ల చివరి చూపని అనుకోలేదామె. తరవాత నెలరోజులకే కుటుంబమంతా చనిపోయారన్న వార్త విన్నారు. తండ్రి మృత్యుబడిలోకి జరిగిపోయిన ఆ రాత్రి ఆమెకు ఎప్పటికీ పీడకలే. కానీ ఆమె దాన్నే తలచుకుంటూ కుమిలిపోలేదు. అది జరిగిన కొద్ది రోజులకే హసీనా ఢిల్లీ వచ్చి ప్రధాని ఇందిరాగాంధీని కలిశారు. భారత్‌లో ఆరేళ్ల నివసించారు. ఢాకాలో సైన్యం దేశాన్ని చేతుల్లోకి తీసుకుంది. దాంతో ఆమెకు ఇంటికి వెళ్లడమూ కష్టమైంది. కానీ ఎన్నో సంప్రదింపులతో ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టగలిగారు హసీనా. కుటుంబన్ని పొట్టనబెట్టుకున్న సమాజాన్ని ద్వేషించకుండా.. ఆ దేశానికే సేవ చేసేందుకు.. 1981లో నాన్న స్థాపించిన పార్టీ అవామీ లీగ్‌కు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. వేలమంది ప్రజలు ఎయిర్‌పోర్టు నుంచి ఇంటి వరకూ ఆమెకు స్వాగతం పలికారు. 15 పార్టీలను కూడగట్టి మిలిటరీ రెజీమ్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేశారు. 1983లో ఆర్మీ ఢాకా యూనివర్సిటీలోకి ప్రవేశించి విద్యార్థుల మీద కాల్పులు జరిపింది. దానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తోన్న హసీనాను ఆర్మీ కళ్లకు గంతలు కట్టి మరీ కస్టడీలోకి తీసుకుంది. ఇలాంటి పరిస్థితులు నిత్యం జరిగేవి. ఇలా ఎన్నో నిర్బంధనలు.. 19 సార్లు హత్యాయత్నాలూ.. హసీనాను ఏమీ చేయలేకపోయాయి. 1996లో మొదటిసారి ప్రధాని అయ్యారామె ఆ తరవాత కథ మారింది. 2008 2014,2019, 2024 ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు మొత్తం ఐదు పర్యాయాలు ప్రధానిగా వ్యవహరించి ప్రపంచంలోనే ఎక్కువకాలం పాలించిన మహిళగానూ చరిత్ర సృష్టించారు. అనేక సంస్కరణలలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ సృష్టించారు. అనేక సంస్కరణలతో దేశ ఆర్థిక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ప్రభుత్వ విధానల్లో మిలిటరీ జోక్యం కల్పించుకోకుండా చేశారు. తండ్రి నుంచి నేర్చుకున్న లౌకికవాదాన్ని ప్రోత్సహిస్తూ మైనారిటీల మద్దతునీ దక్కించుకున్నారు. కానీ అప్పట్లో తండ్రి తెచ్చిన రిజర్వేషన్లే.. నేడు ఆమెను గద్దె దిగేలా.. చివరికి దేశాన్నీ వీడేలా చేయడం బాధాకరం.








# ఆకట్టుకునే ముత్యాల చోకర్

శ్రావణంలో పూజలు, పెళ్లిళ్లు, వ్రతాలు..చాలానే ఉంటాయి. ఈ సందర్భాల్లో పట్టు చీరలు కట్టి నిండుగ అనిపించాలని ఎవరు కోరుకోరు చెప్పండి. ఇలాంటప్పుడు మెడలో చోకర్ పెడితే ఆ కళే వేరు. అయితే నిన్న మొన్నటిలా బంగారంతో చేసినవీ, ఆడంబరంగా కనిపించేవి కోరుకోవడం లేదు ఈ తరం అమ్మాయిలు. సింపుల్‌గా ఉండాలి. స్టైలిష్‌గా కనిపించాలి అంటున్నారు. కాలాన్ని బట్టి దుస్తులు, యాక్సెసరీల్లోనే.. నగల్లోనూ ఫ్యాషన్లు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయి. అలాంటి అందం తెచ్చే వాటిల్లో ముత్యాలది ప్రత్యేకపాత్ర. అందుకే వీటితో చేసిన బోకర్లు ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వచ్చాయి. పండగ అయినా వేడుక అయినా.. ఇదొక్కటి మెడలో పెట్టుకుంటే చాలు.. మెరిసిపోవచ్చు. మధ్యలో చిన్న పెండెంట్.. చుట్టూ ముత్యాలు ముఖాన్ని చంద్రబింబంలా మెరిపిస్తాయి. వాటిని ఓ సారి మీరు చూసేయండి.





# జలుబుకు శొంఠి మంచి మందు



వర్షాలు పడుతున్నాయి. ఈ ముసురుకి జలుబు, దగ్గు, జ్వరం.. ఇట్టే వచ్చేస్తుంటాయి. వీటితో పాటు అజీర్తి, వికారం వంటి వాటిని త్వరగా తగ్గించడానికి శొంఠి చక్కటి పరిష్కారం. ఇది మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటో? ఇంతకీ దీన్ని ఎలా వాడాలో చూద్దామా..


ఆగని తుమ్ములు, జ్వరం వచ్చిన భావన.. ఏపనీ చేయనివ్వవు. ఇలాంటప్పుడు శొంఠిపొడికి చిటికెడు బెల్లం ముక్క కలిపి రోజూ తిని చూడండి. జలుబు పరారవుతుంది. లేదంటే చిన్న శొంఠి ముక్క, రెడు లవగంగాలు, కాస్త పసుపు, ఉప్పు నీళ్లల్లో వేసి మురిగించి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతు గరగర తగ్గుతుంది.

- ఈ కాలంలో అన్నం తినేటప్పుడు మొదటి ముద్దలో కాస్త శొంఠి పొడి, ఆవునెయ్యి కలిపి తినండి ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అజీర్తిని పోగొట్టి, ఆకలిని పుట్టిస్తుంది.
- వేడి నీళ్లల్లో శొంఠి పొడిని కలిపి మరగించి, అరచెంచా తేనె కలిపి తాగితే, ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది.
- రోజు రాత్రిపూట వేడి పాలల్లో కాస్త శొంఠి పొడి పావు చెంచా చక్కెర కలిపి తాగండి మూత్రాశయ ఇబ్బందులు తగ్గుముఖం పడతాయి.

గుండె నొప్పి వున్నచోట 200 గ్రాములు దురదగుండాకు ముద్దవేసి నొప్పి వున్నచోట పెట్టే ఇత్తడి చెంబులో వేడిబొగ్గులు వేసి కాపడం పెడితే గుండెనొప్పి కొన్ని సం॥ల వరకు అగుపడదు. మోకాలు నొప్పులకు కూడా ఈ వైద్యం పనిచేయును.

# పరిమళంతో జ్ఞాపకశక్తి మెరుగు..

అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది.




# వెలిగించిన దీపం

ఆధ్యాత్మికం

ఇచ్చా

**మరణం అనేది సాయివంటి మహనీయులు సొత్తు.** వారికి ఇష్టమైతే వెల్లడి చేస్తారు. లేకుంటే లేదు. సాయింటి సత్పురుషులు సూచనలు కూడా అప్పుడప్పుడు ఇచ్చేవారు వారి మరణం గురించి, నాలుగు నెలల తరువాత సమాధి చెందుతాపననగా సాయిబాబా, కాశీం అనే వ్యక్తితో ఔరంగాబాదు వెళ్లి అక్కడ ఉండే షంషుద్దీన్ మియాను రద్పించు అతనికి ఈ రెండు వందల రూపాయలివ్వు అక్కడ మౌలు, కవ్వాలి, న్యాస్ జరిపించు ఇంకా బన్నే మియా దగ్గరకు వెళ్లి వారి మెడలో ఈ పూల మాల వేసి 'సన్ దిన్, నవ్ తారీక్ అల్లా మియానే అప్నాదేనియా లేగయా, మర్జీ అల్లాకి అని చెప్పు' ఈ సంఘటన జూన్ మాసంలో జరిగి ఉంటుంది. కాశీం, ఇమాంభాయ్, భోటేఖాన్, అమీర్‌లు ఔరంగాబాదు చేరారు. షంషుదీనదన్‌ను కలిసి వచ్చిన పని చెప్పారు. షంషుద్దీన్ ఎంతో మందిని ఆహ్వానించి ఘనంగా సంతర్పణ (న్యాస్) చేశాడు. తరవాత సాధువులను గురించి కవ్వాలీ జరిపించాడు. మౌలు కూడా (దేవుని స్తుతిస్తూ పాడే పాటలు) చేయించాడు ఇక బన్నేమియా దగ్గరకు పోయారు వారు అప్పటికి బన్నేమియాకు 102 ఏండ్లు. సాయిబాబా సమకాలికులలో పేరు ప్రఖ్యాతులున్న సూఫీ యోగు



ముగ్గురు। బన్నేమియా, బన్నేమియా అసలు పేరు హజ్రత్ ఆడంషా బియాబాని రిఫాయత్ చిస్తీ. ఆయన చిస్తీ సాంప్రదాయకుడని అంటారు. సాయిబాబాయే ఈయనకు దివ్య దర్శనమును ఇప్పించి, ఔరంగాబాదుకు పంపారని మెహర్ బాబా అంటారు. ఏది ఏమైనా బన్నేమియా వద్దకు కాశీం మొదలైన వారు పోగా, ఆయన తన్మయత్వంతో ఒక చేయి పైకెత్తి, వేరొక చేయి క్రిందకు పెట్టి నిలబడి ఉన్నారు. బన్నేమియా నిజ స్థితికి వస్తారమోనని గుంటవరకు వేచి ఉన్నారు వారు, నిజస్థితికి రాకుంటే సాయిబాబా ఇచ్చిన పూలమాలను ఆయన మెడలో వేశాడు ఇమాంఖాన్. బన్నేమియా మామూలు స్థితికి రాగానే సాయిబాబా చెప్పిన మాటలను చెప్పారు. అప్పుడు బన్నేమియా తదేకంగా కాశం వైపు చూస్తూ ఉండిపోయారు. కన్నుల నుండి నీరు కారసాగింది. ఇక వారు బనేనమియా దగ్గర సెలవు తీసుకుని షిరిడీ చేరారు. బన్నేమియా సాయి బాబాసమాధి చెందిన 3 సంవత్సరములకు సామాధి చెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమేచెందారు. సాయి ముందస్తు సూచనను కొందరు మాత్రమే గ్రహించగలిగారు.

- యం.పి.సాయినాథ్

# అతినిద్ర ఆరోగ్యానికి హాని

చెలి చిట్కా

వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి ఎప్పుడు పడితే అప్పుడు నిద్ర పోతోంది. నిద్ర చోటెరగదు అన్నట్టు ఎక్కడ పడితే అక్కడ నిద్రపోతోంది. ఏడాది క్రితం బిటెక్ పూర్తి చేసింది. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తోంది. మంచి సంబంధం చూసి పెళ్లి చేద్దామనుకుంటున్నాము. అయితే ఆమె నిద్రతీరు చూసి భయం వేస్తుంది పెళ్లయిన తరువాత కూడ ఇలా నిద్రపోతే అత్తమామలు, భర్తతో గొడవ తప్పదన్న ఆందోళన కలుగుతోంది. రాత్రి పది పదకొండు గంటలకు పడుకుని ఉదయం పది తరువాత లేస్తుంది. నిక్కి నీలిగి గంట తరువాత స్నానం చేస్తుంది. టిఫిన్ తిన్న తరువాత మళ్లీ గదిలోకి వెళ్లి పడుకుంటుంది. రెండుకో, మూడుకో లేచి భోజనం చేస్తుంది. అలాగే ప్రయాణ సమయంలో బస్సు కారు, రైలు ఏది ఎక్కినా ఎక్కువ సమయం నిద్రపోతుంది. ఈ మధ్య కాలంలో బరువు బాగా పెరిగింది. అప్పుడప్పుడు వెన్నునొప్పి, మెడనొప్పి అంటూ అమ్మమ్మ వద్ద మసాజ్ చేయించుకుంటుంది. నీరసం, అలసటకు గురవుతున్నది. ఒక్కోసారి తలనొప్పితో బాధపడుతోంది. పని పాటా లేకుండా తిని నిద్రపోవడం మంచిది కాదంటే వినడం లేదు. అతి నిద్రాలోలురు తెలివిలేని మూర్ఖులు అన్నట్టు ఆమె తెలివి తక్కువగా వ్యవహరిస్తోంది. రోజు ఉదయమే లేచి ఇంటి పనులు నేర్చుకోమంటే ససేమిరా అంటోంది. పరుగులు తీయవలసిన 22 ఏళ్ళ వయస్సులో ఆమె ఇలా వ్యవహ రించడం ఏమిటో అర్థం కాలేదు. ఇది కూడ ఏదైనా రుగ్మతా? దీని నుంచి బయట పడే మార్గం ఉందా తెలపగలరు.

- ఒక సోదరి, శ్రీకాళహస్తి

**జవాబు:** కొందరు అనారోగ్య సమస్యల వల్ల అతిగా నిద్ర పోతుంటారు. కళ్ళు తిరగడం, చెవిలో హోరు ఉన్న కొందరు ఎక్కువగా పడుకోవడం జరుగుతుంది. కొంతమందిలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్ అతి నిద్రకు దారి తీస్తుంది. నిరాశ, నిస్పృహ, సోమరితనం, బద్ధకం, అధిక బరువు ఉన్నవారిలో కొందరు ఎక్కువగా నిద్ర పోతుంటారు. అలా కాకుండా పని పాటా లేకుండా నిద్ర అలవాటు చేసుకున్న వారిలో శారీరక,మానసిక రుగ్మతలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. శరీరానికి ఆహారంతో పాటు నిద్ర విశ్రాంతి అవసరం. నిద్ర మన ఆరోగ్యాన్ని ఎన్నో రకాలుగా కాపాడుతుంది. ఇప్పటి ఉరుకులు, పరుగుల జీవితంలో చాలామంది తగినంత నిద్రలేక రుగ్మతల బారిన పడుతున్నారు. అయితే అతిగా నిద్ర నిద్రించడం కూడా ఆరోగ్యానికి హానికరంగా పరిణమిస్తుంది. రోజుకు ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. ఆరు గంటలకంటే తక్కువ నిద్రపోతే సమస్యలు తప్పవు. అలాగే రోజుకు 10 గంటల కన్నా అధికంగా నిద్ర పోయినా ముప్పే అంటున్నారు నిపుణులు. అతి నిద్రవల్ల శరీరం చైతన్యం కోల్పోతుంది. చురుకుదనం తగ్గిపోతుంది. వెన్నునొప్పి, తలనొప్పి కండరాల నొప్పి వస్తుంది అతినిద్రవల్ల 15 శాతం మందిలో డిప్రెషన్ ఉన్నట్టు సర్వేలలో తేలింది. దీనివల్ల నాడీ వ్యవస్థ మెదడు సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక సారి డాక్టరు ద్వారా శారీరక, మానసిక పరీక్షలు చేసి లోపాలు ఉంటే చికిత్స చేయించండి. సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించడం కూడ మంచిది. ఆమె జీవన శైలిలో మార్పులు తీసుకుని వస్తే అతి నిద్ర సమస్య తొలగిపోతుంది.



# పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ రద్దు!

### పిసిబి ఆఫర్‌కు బంగ్లా నో రిప్లై

**ఢిల్లీ:** పాకిస్థాన్-బంగ్లాదేశ్ మధ్య త్వరలో జరగనున్న టెస్టు సిరీస్ క్యానిల్స్ చేయాలని దాదాపు నిర్ణయం ఖరారైంది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఆ జట్టు పర్యటన ప్రశ్నార్థకంగా మారింది. నిరసనకారుతో బంగ్లాదేశ్‌లో ఆందోళనలు మిన్నుంటుతున్నాయి. ఆందోళనకారులు దేశ వ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు. ఇప్పటికీ అక్కడ ఇంకా పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులోకి రాలేదు. ఇదే సమయంలో ఈ



నెల 21వ తేదీ నుండి బంగ్లాదేశ్-పాకిస్థాన్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ నిర్వహించేందుకు గతంలోనే షెడ్యూల్ ఖరారైంది. రావల్పిండి వేదికగా తొలి టెస్టు ఈ నెల 21 నుండి 25 తేదీ వరకూ, 30 నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకూ కరాచీలో రెండో టెస్టు జరగాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లు, ఆందోళనలతో విమానాల రాక పోకలు సైతం నిలిపివేశారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్ పర్యటన జరపడంలో భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని, ఈ సమయంలో దేశం వదలి వెళ్లేంత రిస్క్ చేయడం ప్లేయర్లకు ఏ మాత్రం శ్రేయస్కరం కాదనే దిశగా ఆలోచన జరుగుతోంది. దీనికి తగినట్లుగా ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మొర్తజా ఇంటిని ఆందోళన కారులు ధ్వసం చేసి, నిప్పంటించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ విడిచి వెళ్లడం కరెక్ట్ కాదని బంగ్లా జట్టు భావిస్తోంది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) స్పందిస్తూ బంగ్లాదేశ్ క్రికెటర్లను సురక్షితంగా పాక్‌కు తీసుకెళ్లడంతో పాటు, అదనంగా మరికొన్ని రోజులు ఆతిథ్యం ఇచ్చేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు పాక్ క్రికెట్ బోర్డు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు లేఖ రాసింది. రావల్పిండిలో బాంగ్లాదేశ్ ఆటగాళ్ల కోసం ప్రత్యేక సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తామని ఆఫర్ ఇచ్చింది. అయితే పాక్ క్రికెట్ బోర్డు రాసిన లేఖపై ఇంత వరకూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డునుండి ఎటువంటి స్పందన రాలేదు. బంగ్లా బోర్డు అధ్యక్షుడు కూడా దేశం విడిచి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో, బోర్డు కార్యకలాపాలకు కూడా అంతరాయం ఏర్పడింది. కాగా 2019-2020లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు చివరిసారిగా పాకిస్థాన్‌లో పర్యటించింది



# భారత్‌కు భారీ షాక్

## వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

### పసిడి పతక ఆశలు ఆవిరి

### 100 గ్రాముల బరువు ఎక్కువతో నిర్ణయం

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు భారీ షాక్ తగిలింది. పతకం సాధించే దిశగా చివరి అంచుకు చేరిన భారత్ స్టార్ రెజ్లర్ల వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. ఫైనల్ పోరుకు ముందు బరువు కొలతల్లో తేడా ఉన్నట్లు ఒలింపిక్ సంఘం బుధవారం ఈ మేరకు నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన ఫొగాట్ పతకం సాధిస్తుందని భారీ ఆశలు, అంచనాలతో ఎదురు చూస్తున్న భారత్ అభిమానులకు అవన్నీ ఆవిరయ్యాయి. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేసింది. 50 కేజీల విభాగంలో బుధవారం రాత్రి ఫైనల్‌లో ఫొగాట్ గోదాలోకి దిగాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన ఒలింపిక్ నిర్వహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్స్ కమిటీ, రెజ్లింగ్ కమిటీలు నిర్ణయం తీసుకున్నాయి. 'వినేశ్ ఫొగాట్ 50 కేజీల విభాగం నుండి అనర్హత వేటును ఎదుర్కోవాల్సి వచ్చింది. కేవలం కొన్ని గ్రాముల బరువు పెరగడంతో వేటు పడుపడింది. దయచేసి వినేశ్ ప్రైవసీకి భంగం కలగకుండా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అనర్హత వేటు వార్తను పంచుకోవడం అత్యంత బాధాకరం' అని భారత్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) ప్రకటించింది.

**అనర్హత వేటును సవాల్ చేసిన ఐఓఎ**

భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం, రెజ్లింగ్ కమిటీలు తీసుకున్న అనర్హత వేటు నిర్ణయంపై ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సవాల్ చేసింది. ఒలింపిక్ అసోసియేషన్ నిబంధనల ప్రకారం పోటీ జరిగే రోజున బరువుతో పాటు, వైద్య పరీక్షలను నిర్వహించడం ఆనవాయితి. అయితే మంగళవారం రాత్రి సెమీస్ పోరులో తలపడిన ఫొగాట్ బుధవారం ఉదయానికే 100 గ్రాములు బరువు పెరగడంపైనా ఐఒఎ అనుమానాలు వ్యక్తం చేసింది. ఒక వేళ దీనిపై ఒలింపిక్ కమిటీ పున్వసమీక్షించకపోయినట్లయితే మాత్రం ఫొగాట్‌పై అనర్హత వేటు కొనసాగుతుంది. కాగా ఒలింపిక్ సంఘం నియమ, నిబంధనల ప్రకారం ఫైనల్ సమయంలో రెజ్లర్‌పై వేటు పడటంతో తన ప్రత్యర్థి అయిన మరో ఫైనలిస్ట్‌కు స్వర్ణం దక్కనుంది. అయితే రెండో స్థానంలో ఉన్న వారికి సిల్వర్ మెడల్‌ను మాత్రం ఎవరికీ కేటాయించకుండా అలాగే వదిలేస్తారు. రెండు కాంస్య పతాలను అందచేస్తారు. అందులో ఒకటి సెమీస్‌లో ఓడిన ఇద్దరు రెజర్లు కాంస్యం కోసం తలపడాల్సి ఉంటుంది. మరొకటి రెపిఛేజ్ రౌండ్‌లో ఢీకొట్టుకుని విజేతగా నిలిచిన రెజ్లర్‌కు దక్కనుంది. ఫైనల్‌కు చేరిన తొలి భారత రెజ్లర్‌గా ఘన సాధించిన ఫొగాట్ ఒలింపిక్ సంఘం నిర్ణయంతో పతకం లేకుండానే స్వదేశానికి తిరిగి రావాల్సిన పరిస్థితి ఎదురైంది.

**అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన ఫొగాట్**

ఒలింపిక్స్ సంఘంచే అనర్హత వేటు పడిని ఫొగాట్ అస్వస్థకు గురైంది. అనర్హత వేటు విషయం తెలియగానే అక్కడే కుప్పకూలిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. డీ హైడ్రేషన్ కారణంగా స్పృహ కోల్పోవడంతో ఈ పరిస్థితి కలిగింది.

**నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్: ప్రధాని నరేంద్ర మోడీ ఓదార్పు**

వినేశ్ ఫొగాట్‌పై అనర్మత వేటు వార్తపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ఈ నిర్ణయం తనను ఎంతగానో బాధించిందని విచారం వ్యక్తం చేశారు. 'వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్!. నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురు దెబ్బ ఎంతో బాధించింది. దీనిపై వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ, ఈ బాధ నుండి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం' అని ప్రధానమంత్రి మోడీ భరోసా ఇచ్చారు.

## క్వార్టర్స్‌లో టేబుల్ టెన్నిస్ మహిళా టీమ్ ఓటమి

### ఒలింపిక్స్‌లో పతకం వేట నుండి నిష్క్రమణ

#### మహిళల రెజ్లింగ్, జావెలిన్, పురుషుల హైజంప్‌లో నిరాశ

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్ ఈవెంట్‌లో భారత్ టీమ్ పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల టేబుల్ టెన్నిస్‌లో భారత్ ఆటగాళ్లు ఓటమి పాలై ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టగా, తాజాగా బుధవారం జరిగిన క్వార్టర్స్‌లో మహిళల జట్టు కూడా ఓటమి పాలైంది. దీంతో పతక వేట నుండి నిష్క్రమించక తప్ప లేదు. ఈ మహిళల టేబుల్ టెన్నిస్ క్వార్టర్స్‌లో జర్మనీ 3-1తేడాతో భారత్‌పై విజయం సాధించింది. తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్1-3 (5-11, 11-8, 10-12, 6-11)తో యువాన్, జియోనా జట్టు చేతిలో పరాజయం చెందింది. దీంతో జర్మనీ ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక సింగిల్స్ తొలి మ్యాచ్‌లో మనికా బత్రా 1-3 ( 11-8, 5-11, 7-11, 5-11)తో కౌఫ్మాన్ అన్నెట్ చేతిలోఓటమి చవిచూసింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 3-1 (19-17, 1-11, 11-5, 11-9)తో అద్భుతంగా పోరాడి షాన్ జియోనాపై విజయం కైవసం చేసుకుంది. నాగులో మ్యాచ్‌లో శ్రీజ 0-3 (6-11, 7-11, 7-11)తో నిరాశపర్చడంతో భారత్ ఎట్టకేలకు ఓటమి పాలైంది. కాగా మహిళల రెజ్లింగ్‌లో భారత్ రెజ్లర్ అంతిమ్ ఫంగల్ నిరాశపరిచింది. మహిళల 53 కేజీల ప్రిక్వార్టర్స్‌లో అంతిమ్‌పై 0-10తో తుర్కియేకు చెందిన యెట్గిల్ విజయం సాధించింది. ఇందులో ఓడినా రేపిఛెంజ్ రౌండ్ ద్వారా కాంస్య పతక పోరులో తలపడేందుకు అంతిమ్‌కు అవకాశం ఉంటుంది. అలా జరగాలంటే యెట్గిల్ ఫైనల్ చేరాల్సి ఉంటుంది. ఇక అథ్లెటిక్స్ మహిళల జావెలిన్ త్రో క్వాలిఫికేషనల్‌లో భారత్ అథ్లెట్ అన్ను రాణి నిరాశే మిగిల్చింది. ఓవరాల్‌గా తన గ్రూప్‌లో 15వ స్థానంలో నిలిచింది. కాగా పురుషుల హైజంప్ క్వాలిఫికేషన్‌లో సర్వేశ్‌అనిల్ నిరాశపర్చాడు. హైజంప్‌లో 2.15 మీటర్లతో సరిపెట్టడంతో ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయాడు.



## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 24వేల స్థాయికి తిరిగి చేరింది. దీంతో మూడు రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. ఉదయం సెన్సెక్స్ 79,565.40 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,639.20 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ చివరికి 875 పాయింట్లు పుంజుకొని 79,468 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 305 పాయింట్లు పెరిగి 24,297పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతోమారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. ఇండస్‌ఇండ్‌బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలి ప్రపంచ మార్కెట్ల పతనానికి జపాన్ వడ్డీరేట్ల పెంపు ఒక కారణంగా నిలిచింది. అయితే వడ్డీరేట్లు కొంతకాలం పాటు స్థిరంగా కొనసాగిస్తామని బ్యాంకు ఆఫ్ జపాన్ ఇన్వెస్టర్లకు తాజాగా హామీఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు ఊపిరిపోసింది. దీంతో డాలరుతో పోలిస్తే జపనీస్ యెన్ విలువ కూడా పడిపోయింది. జపాన్ ప్రకటనతో ఆసియా మార్కెట్లు సానుకూలంగా స్పందించాయి. మన మార్కెట్లలోనూ అదే ఉత్సాహం కనిపించింది. అమెరికా మార్కెట్లు లాభాల్లో ముగియగా, అమెరికా స్టాక్ ఫ్యూచర్స్ కూడా లాభాల్లో కొనసాగుతున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతాయన్న సంకేతాలూ ఇటీవలి ప్రపంచకుదుపునకు కారణమయ్యాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతానికి అలాంటి వాతావరణం కనిపించకపోవడమూ ప్రపంచ మార్కెట్లు పాజిటివ్‌గా తీసుకున్నాయి.



## చైనాలో 16 లక్షల టెస్లా కార్ల బైబ్యాక్

**బీజింగ్, ఆగస్టు 7:** ప్రముఖ విద్యుత్తు వాహన తయారీ సంస్థ టెస్లా కీలక నిర్ణయం తీసుకుంది. చైనాలో దాదాపు 16 లక్షల కార్లను రీకాల్ చేయాలని నిర్ణయించింది. చిన్న సాఫ్ట్‌వేర్ లోపమే అందుకు కారణమని తెలిపింది. సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌ను అందించి లోపాన్ని సవరిస్తామని తెలిపింది. కారు ట్రంక్ లాక్ విషయంలో కొన్ని లోపాలున్నట్లు గుర్తించామని టెస్లా ప్రకటించింది. కారు ప్రయాణిస్తున్న సమయంలో ట్రంక్ డోర్ దానికదే తెరుచుకునే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ సమస్యను సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ ద్వారా ఉచితంగానే పరిష్కరిస్తామని తెలిపింది. దిగుమతి చేసుకున్న మోడల్ ఎస్, మోడల్ ఎక్స్ సహా దేశీయంగా తయారు చేసిన మోడల్ 3, మోడల్ వై కార్లలో ఈ సమస్య ఉన్నట్లు తెలిపింది. 2020 అక్టోబర్ 15 నుంచి 2024 జులై 17 వరకు తయారు చేసిన కార్లకు అప్‌గ్రేడ్ అవసరమని వెల్లడించింది. టెస్లాకు చైనా ప్రధాన మార్కెట్. అమ్మకాలతో పాటు తయారీ కూడా అక్కడే ఎక్కువగా జరుగుతోంది. ఈ మధ్య టెస్లాకు అక్కడి దేశీయ సంస్థల నుంచి తీవ్రపోటీ ఎదురవుతోంది. దీంతో కార్ల ధరలను పెద్ద ఎత్తున తగ్గించింది. అయినప్పటికీ, చివరి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం భారీగా తగ్గడం విశేషం.



## ఐటి స్టాక్స్ కొనుగోలు చేస్తున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, ఆగస్టు 7:** భారత్ ఐటిరంగం మెరుగ్గా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారుల చూపు ఈ కేటగిరిపై ఎక్కువగా పడింది. తాజాగా నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ (ఎన్ఎస్‌డిఎల్) వచ్చిన నివేదిక ప్రకారం, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు (ఎఫ్‌పిఐలు) జులై నెలలో 1.40బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి స్టాక్‌లను కొనుగోలు చేశారు. ఇది 2022 తర్వాత అత్యధికం కావడం విశేషం. సెప్టెంబరులో అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల తగ్గింపు ఉండడం, అలాగే ఇటీవల కాలంలో భారత ఐటి కంపెనీల ఆర్థిక ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో ఎఫ్ఐలు ఐటి షేర్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరిచారని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. విదేశీ ఇన్‌ఫ్లోల కారణంగా నిఫ్టీ ఐటి ఇండెక్స్ జులైలో దాదాపు 13శాతం లాభపడింది. ఇది ఆగస్టు 2021 నుంచి దాని అత్యుత్తమ నెలవారీ పనితీరుగా నిలిచింది. ముఖ్యంగా జూన్ త్రైమాసికంలో నిర్వహణ పనితీరులో పుంజుకోవడం, మెరుగైన డీల్ మార్పిడి రేట్లు ఎఫ్‌పిఐ ఆసక్తిని పెంచడానికి దోహదపడ్డాయి. దేశీయ దిగ్గజ కంపెనీలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్), ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ ఐటి కంపెనీలు జూన్ త్రైమాసిక అంచనాలను అధిగమించి సానుకూల అంచనాలను అందించా




యి. ఐటి రంగం కాకుండా ఆటోమొబైల్, మెటల్స్, కేపిటల్ గూడ్స్ రంగాలలో స్థిరమైన ఆదాయాలు ఊపందుకోవడంతో కూడా ఎఫ్‌పిఐలు తమ హోల్డింగ్‌లను పెంచారు. ఎన్ఎస్‌సిఎల్ డేటా ప్రకారం, జులైలో భారతీయ మార్కెట్లలో మొత్తం ఎఫ్‌పిఐ ఇన్‌ఫ్లోలు నాలుగు నెలల గరిష్ట స్థాయిక 323.65 బిలియన్ రూపాయలకు పెరిగాయి.

## సుజ్లాన్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 7:** భారత్ గ్రీన్ ఎనర్జీ దిశగా వేస్తున్న ప్రతి అడుగు సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టిని పెంచుతోంది. దీనికి తోడు కంపెనీ వేగంగా వ్యాపారవృద్ధిలో భాగంగా చేస్తున్న ప్రయత్నాలు సైతం కంపెనీ షేర్లను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నాయి. విదేశీ బ్రోకరేజీ మోర్గాన్ స్టాన్లీ దేశీయ పునరుత్పాదక ఇంధన పరిష్కారాల సంస్థ సుజ్లాన్ షేర్లపై 'ఓవర్ వెయిట్' సిఫార్సును కొనసాగిస్తూ షేరుకు రూ.73.40 టార్గెట్ ధరగా ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్ల ధర ఇంట్రాడేలో 5శాతం పెరిగాయి. సుజ్లాన్ ఎనర్జీ క్రితం ముగింపు ధర కంటే టార్గెట్ ధర దాదాపు 11శాతం ఎక్కువ. అలాగే సంజయ్ ఘోదావత్ గ్రూప్ రెనోమ్ ఎనర్జీ సర్వీసెస్‌లో 76శాతం వాటాను రెండు విడతలుగా కొనుగోలు చేసేందుకు ఎగ్జిక్యూటెడ్ డెఫినిటివ్ ఒప్పందాలపై సంతకం చేయడం కూడా స్టాక్ పెరుగుదలకు దారితీసింది. విండ్‌లో 1,782 మెగావాట్లు, సోలార్‌లో 148 మెగావాట్లు, కస్టమర్ విభాగాల్లో నిర్వహణలో ఉన్న బిఒపిలో 572 మెగావాట్ల ఆస్తులతో రీనోమ్ దేశంలోనే అతిపెద్ద మల్టీ బ్రాండ్ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థగా కొనసాగుతోంది. రెనమ్ ఎనర్జీ డీల్‌లో మొదటి విడతగా రూ.400 కోట్లతో 51శాతం వాటాను కొనుగోలు చేయనున్నట్లు సుజ్లాన్ యాజమాన్యం తెలిపింది. అలాగే రెండవ విడతలో సుజ్లాన్ ఎనర్జీ 18నెలల్లోపు రూ.260 కోట్లతో అదనంగా 25 శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. 2023 నాటికి 500 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సంస్థాపనలను సాధించాలనే భారతదేశ లక్ష్యంతో తాము మార్కెట్లో వివిధ రకాలైన సాంకేతికతలు, విండ్ టర్బైన్‌లు ముందుకు సాగడం చూస్తున్నట్లు కొనుగోలుపై సుజ్లాన్ ఎనర్జీ 18 నెలల్లోపు రూ.260 కోట్లతో అదనంగా 25 శాతం వాటాను కొనుగోలు చేస్తుంది. బుధవారం ఎన్ఎస్ఇలో సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ స్టాక్ ధర రూ.69.58గా ఉంది. ఇదే క్రమంలో మార్కెట్లోని ఇతర బ్రోకరేజ్ సంస్థలు కంపెనీ షేర్లపై అందించిన టార్గెట్ ధరలను గమనిస్తే, సుజ్లాన్ ఎనర్జీపై జెఎం ఫైనాన్షియల్ టార్గెట్ ధరను రూ.71గా ఉంచింది. అలాగే జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ టార్గెట్ ధరను రూ.73గా ఉండగా, ఆనంద్ రాఠీ షేర్లు అండ్ స్టాక్ బ్రోకర్ల టార్గెట్ రూ.68, నువామా ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ రూ.64 వద్ద టార్గెట్ ధరను కలిగి ఉన్నాయి.




## రూపే క్రెడిట్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** రూపే క్రెడిట్ కార్డులకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) బ్యాంకులకు కీలక సూచన చేసింది. ఇతర కార్డు లావాదేవీలపై అందించే రివార్డులు, ఇతర ప్రయోజనాలు మాదిరిగానే రూపే కార్డులకు, వాటితో చేసే యుపిఐ లావాదేవీలకూ అందించాలని పేర్కొంది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు పాటించాలని సూచించింది. దీనివల్ల రూపే కార్డులను ఉపయోగించి సాధారణ, యుపిఐ లావాదేవీలు చేసే వారు మరిన్ని రివార్డులను అందుకొనే అవకాశం ఉంది. క్రెడిట్ కార్డు రివార్డులు అనేవి కార్డు వినియోగం పెంచడంలో కీలకభూమిక పోషిస్తాయి. రూపే క్రెడిట్ కార్డు, రూపే క్రెడిట్ కార్డు యుపిఐ లావాదేవీలపై అందించే ప్రయోజనాలు, ఇతర కార్డు లావాదేవీలపై అందిస్తున్న రివార్డులు, ఇతర ప్రయోజనాలతో పోలిస్తే ఏ మాత్రం తక్కువ కాకుండా చూసుకోవాలని అని ఎన్‌పిసిఐ బ్యాంకులకు సూచించింది. సెప్టెంబర్ 1 నుంచి తమ ఆదేశాలు అమలయ్యేలా చూడాలని పేర్కొంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజు వర్తించే లావాదేవీలను దీన్నుంచి మినహాయించింది. క్రెడిట్ కార్డులను వినియోగించి యుపిఐ లావాదేవీలు చేసే వెసులుబాటును ఆర్‌బిఐ 2022లో కల్పించిన విషయం విదితమే. దీంతో రూపే క్రెడిట్ కార్డుల జారీని బ్యాంకులు మొదలు పెట్టాయి. ఫిజికల్‌గానూ, డిజిటల్‌గానూ ఈ క్రెడిట్ కార్డులను జారీచేస్తున్నాయి. అయితే రూపే క్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇస్తున్న రివార్డులు, ఇతర క్రెడిట్ కార్డుల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఈ అంతరాన్ని తొలగించేందుకు తాజాగా ఎన్‌పిసిఐ ఆదేశాలు ఇచ్చింది. ఉదాహరణకు సాధారణ కార్డులు ఏదేని లావాదేవీపై ఒకశాతం ప్రయోజనాన్ని అందిస్తుంటే, రూపే వెర్షన్ కార్డులకు కూడా అవే ప్రయోజనాలను అందించాల్సి ఉంటుంది. ఫ్యూయల్, ఇఎంఐ లావాదేవీలు, ఇ-వ్యాలెట్ లోడింగ్ వంటి లావాదేవీలకు క్రెడిట్ కార్డు రివార్డులు వర్తించవు.




## టెల్కోలకు ట్రాయ్ అల్టిమేటం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** టెలికం సేవల్లో నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన నిబంధనల అమలు విషయంలో వెనక్కి తగ్గేదిలేదని టెలికం రెగ్యులేటరీ ట్రాయ్ స్పష్టం చేసింది. విస్తృత సంప్రదింపుల అనంతరం వీటిని జారీ చేశామని, పునరాలోచన చేసే అవకాశమే లేదని ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లహోతి పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే యూజర్లకు పరిహారం, వాటిని పాటించడంలో విఫలమైతే కంపెనీలకు విధించే జరిమానా పెంచుతూ ఇటీవల ట్రాయ్ నిబంధనలు తీసుకొచ్చింది. వీటి అమలుకు ఆరు నెలల గడువు నిర్దేశించింది. ఈ నిబంధనలపై టెలికం కంపెనీలు పెదవి విరుస్తున్న వేళ ట్రాయ్ చీఫ్ ఈ విధంగా స్పందించడం విశేషం. నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి దీర్ఘకాలం పాటు సంప్రదింపులు జరిపిన అనంతరమే ఈ నిబంధనలు తీసుకొచ్చామని ట్రాయ్ చైర్మన్ పేర్కొన్నారు. వినియోగదారుడికి నాణ్యతతో కూడిన సేవలు అందాలనే ఉద్దేశంతోనే వీటిని తీసుకొచ్చామన్నారు. వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడానికి టెలికం కంపెనీలు తమ మౌలిక సదుపాయాలను మెరుగుపరుచుకుంటాయని పేర్కొన్నారు. బ్రాండ్‌బ్యాండ్ ఇండియా ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దీనిపై మాట్లాడారు. అలాగే శాటిలైట్ ఆధారిత టెలికం సర్వీసులకు సంబంధించి అనుసరించాల్సిన నియమనిబంధనలపై నెల రోజుల్లో సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ట్రాయ్ చీఫ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిఫార్సులు చేయాలని తమను కోరిన నేపథ్యంలో త్వరలోనే సంప్రదింపులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాలి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.